ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 241 పేజీలు: 10+4 వెల: 6.50

సిఎం సిద్ధరామయ్యపై లోకాయుక్త కేసు నమోదు 5లో

ఎపి మాజీ సిఎం జగన్ తిరుమల పర్యటన రద్దు 7లో



శుక్రవారం అమెరికాలోని లాస్‌వెగాస్‌లో జరుగుతున్న మైన్స్‌ఎక్స్‌పో సదస్సులో పాల్గొన్న డి.సిఎం భట్టి విక్రమార్క

## పునరుత్పాదక విద్యుత్‌కు సహకరించండి

### అమెరికాలో మైన్స్ ఎక్స్‌పో సదస్సులో డి.సిఎం భట్టి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తితో పాటు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో పురోగమిస్తున్న తెలంగాణలో అమెరికా కంపెనీల భాగస్వామ్యాన్ని కోరుతోందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందుకు తమ రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తిచేశారు. అమెరికాలోని లాస్‌వెగాస్‌లో జరుగుతున్న మైన్స్ ఎక్స్‌పో అంతర్జాతీయ సదస్సులో భాగంగా శుక్రవారం ప్రపంచ దిగ్గజ కంపెనీలు, అమెరికన్‌సంస్థల ప్రతినిధుల సమావేశంలో మాటాడుతూ తెలంగాణలో దిగ్గజ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, >>2

# మూసీ ప్రక్షాళనే లక్ష్యం

### పర్యాటక ప్రాంతాలుగా చరిత్రాత్మక భవనాలు

### పురాతన మెట్ల బావుల పునరుద్ధరణకు సిఐఐతో ఒప్పందం

### పాత అసెంబ్లీ భవనం పునరుద్ధరణ

### జూబ్లీహాలును దత్తత తీసుకోవాలని సిఐఐకి సిఎం రేవంత్ రెడ్డి సూచన



శుక్రవారం మూసీ ప్రక్షాళనకు సిఐఐ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుంటున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి జూపల్లి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** మూసీ పరివాహక ప్రాంతాల్లో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబద్‌లోని పలు పురాతన మెట్ల భావుల పునరుద్ధరణ కోసం సిఐఐతో రాష్ట్ర పర్యాటకశాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సిఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసనమండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీహాల్‌కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షంచాల్సిన అవసరముందని సిఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్‌ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సిఐఐకి సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆసుపత్రిని గోషా మహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సిఎం >>2

## మంత్రి పొంగులేటి నివాసంలో ఇడి సోదాలు

### ఆయన కుమారుని ఇంటిలో కూడా..



**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి ఇళ్లతో పాటు కార్యాలయాలలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) అధికారులు శుక్రవారం సుదీర్ఘంగా సోదాలు నిర్వహించారు. ఉదయం నుంచి కొనసాగిన ఈ సోదాలు రాత్రి వరకు సాగాయి. పొంగులేటి బంధువులకు సంబంధించిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయంలోనూ ఇడి అధికారులుదాడులు నిర్వహించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటితో పాటు హిమాయత్‌సాగర్‌లో గల ఫాం హౌస్‌లో ఇడి అధికారులు ఏక కాలంలో తనిఖీలు చేబట్టారు. ఇదే సమయంలో జూబ్లీ హిల్స్‌లోని పొంగులేటి కుమారుడు >>2

## సోమశిల, నిర్మల్‌కు జాతీయ అవార్డులు

### మంత్రి జూపల్లి హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** తెలంగాణలోని రెండు పర్యాటక గ్రామాలకు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కాయి. 2024 సంవత్సరానికి గాను కేంద్ర >>2

## ఎల్లుండి కోర్టుకు రండి

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెం బరు 27:** అమీన్‌పూర్ చెరువుకు సంబంధించిన కేసు విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ వచ్చే సోమవారం ఉదయం 10.30 గంటలకు కోర్టుకు హాజరు కావా లని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందని ఇటీవల ఈ భవనాన్ని హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని చెప్పినా పట్టించు కోకుండా కూల్చివేశారని బాదితుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. కోర్టు >>2





శుక్రవారం హైదరాబాద్‌లోని పొంగులేటి నివాసం వద్ద ఇడి, పోలీసు వాహనాలు

# ఇడి సోదాలు

>> హర్షవర్ధన్ రెడ్డి ఇంట్లో, జూబ్లీహిల్స్‌లో గల రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయం, ఖమ్మంలోని పొంగులేటి బంధువుల ఇళ్లలోనూ ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 15 చోట్ల ఇడి అధికారులు దాడులు చేబట్టారు. ఉదయం వేళ ఢిల్లీ నుంచి వచ్చిన ఇడి అధికారులు హైదరాబాద్ లోని స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని దాడులకు రూపకల్పన చేశారు. ఇడి అధికారుల వెంట సిఆర్‌పిఎఫ్ పోలీసులు భద్రతగా వచ్చారు. సోదాల సందర్భంగా ఇడి అధికారులు పలు పత్రాలను జప్తు చేశారు. ఆరు నెలల క్రితం పొంగులేటి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి జపాన్ నుంచి ఐదు కోట్ల రూపాయలు వెచ్చించి ఖరీదైన వాచీలను కొన్నారని, దీనికి సంబంధించిన చెల్లింపులు క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్, హవాలా రూపంలో జరిగినట్లు ఇడి అధికారులకు సమాచారం అందగా దీని ఆధారంగా దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఇదే సమయంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించిన జిఎస్‌టి చెల్లింపులు, ఐటి రిటర్న్ వివరాలను కూడా ఇడి అధికారులు పరిశీలించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎండితోపాటు డైరెక్టర్ల కార్యాలయాలలోనూ సోదాలు జరిగాయి. సోదాల సందర్భంగా కీలక పత్రాలను ఇడి అధికారులు జప్తు చేశారు. కాగా పొంగులేటి బంధువులకు చెందిన ఫార్మా, రియల్ ఎస్టేట్ కంపెనీల్లోనూ సోదాలు జరిగాయి. ఇడి దాడుల సందర్భంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా వుండేందుకు స్థానిక పోలీసులు బందోబస్తుగా వున్నారు.

**ఇడి దాడులు బిజెపి ప్రేరేపితం: అద్దంకి దయాకర్**

ఇదిలావుండగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు, బంధువుల ఇళ్లు, కార్యాలయాలు, వారి కంపెనీలపై ఇడి నిర్వహించిన దాడులను కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ తీవ్రంగా ఖండించారు. దీనిపై శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈదాడులు కేంద్రంలోని బిజెపి ప్రేరేపితంగా సాగుతున్నవని తెలిపారు. ఇలాంటి దాడుల వల్ల రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు తమ నాయకుల మనోస్థైర్యాన్ని ఎంత మాత్రం దెబ్బతీయలేవని ఆయన తెలిపారు.

**పిడమర్తి రవి ఖండన**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు, బంధువుల ఇళ్లు, కార్యాలయాలు, వారి కంపెనీలపై ఇడి నిర్వహించిన దాడులను ఎస్సీ కార్పొరేష న్ మాజీ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాక్షేత్రంలో పొంగులేటిని ఎదుర్కొనటేక ప్రధాని మోడీ ఇడి చేత ఈ దాడులు చేయిస్తున్నా రని రవి ఆరోపించారు. పేదలపక్షపాతిగావున్న పొంగులేటిని ఈ దాడులు ఏమీచేయలేవని ఆయన తెలిపారు.

# మూసీ ప్రక్షాళనే లక్ష్యం

>> వివరించారు. హైకోర్టు భవనాన్నికూడా రక్షించాల్సిన అవ సరం ఉందని సిఎం అన్నారు. రాజేంద్ర నగర్‌లో హైకోర్టు నూతన భవనం నిర్మాణంకోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించి నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారి త్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు.

**పురాతన బావులు దత్తత తీసుకున్న పారిశ్రామికవేత్తలు**

నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లోని మహాలఖా మెట్లబావి పునరుద్దరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయిలైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్‌జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్ధరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్లడైరీ, ఫలక్‌నూమా మెట్ల బావిని టిజిఆర్టీసి, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠీ ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనున్నది.

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం తెలంగాణ దర్శిని...**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామ న్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకువచ్చినట్లు సిఎం వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ముఖ్య కార్యదర్శి వానీ ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విద్యుత్‌కు సహకరించండి

>>ఫేస్ బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్‌ను తమ స్వస్థలంగా భావిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్నాయన్నారు. తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రం, ఇన్నోవేషన్ హబ్‌గా రూపుదిద్దుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యం గల మానవ వనరులు, మౌలిక సదుపాయలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం కానుందని, అమెరికా కంపెనీలు దీన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడులు పెట్టేందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన ఇంధన, పారిశ్రామిక విధానాలు రూపొందించడం జరిగిందన్నారు. కొత్త ఆవిష్కరణలు, ఆర్థిక ముఖ్యంగా పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని వృద్ధి చేయడానికి, నిలకడగల అభివృద్ధికి దోహదం చేసే సొల్యూషన్స్‌కు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్‌లో నైపుణ్యత గల మానవ వనరులకు కొదువ లేదని, పర్యావరణహిత పునరుత్పాదక విద్యుత్, గ్రీన్ టెక్నాలజీలకు సంబంధించిన పరిశ్రమలకు అవకాశం మెండుగా ఉంటుందని పేర్కొన్నారు. అంతకు ముందు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్ బలరాం తదితర ప్రతినిధులతోకలిసి విక్రమార్క మైనెక్స్‌లో ఏర్పాటు చేసిన ఆస్ట్రేలియాకు చెందిన డోపల్ మేర్ కంపెనీ స్టాల్‌నుసందర్శించారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు, ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులు, వాటి పనితీరును పరిశీలించారు.

# జాతీయ అవార్డులు

>> పర్యాటక శాఖ 8 కేటిగిరీలలో నిర్వహించిన పోటీలలో 'స్పిరిచ్యువల్-వెల్నెస్' కేటగిరీలో నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల, 'క్రాఫ్ట్స్' కేటగిరీలో నిర్మల్‌ను ఎంపిక చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కడ్ ముఖ్య అతిధిగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవం చేశారు. నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ టాయ్స్, ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్. పెంటయ్య, సోమశిల జిల్లా పర్యటక శాఖ అధికారి టి. నర్సింహా ఈ అవార్డులను అందుకున్నారు. సోమశిల, నిర్మల్‌కు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కడంపై పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నిర్మల్ కొయ్య బొమ్మలకు, పేయింటింగ్స్‌కు, తన స్వంత నియోజకవర్గమైన కొల్లాపూర్‌లోని సోమశిలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్‌వాసులకు, సోమశిల గ్రామస్థులకు, కళాకారులకు, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బందికి మంత్రి జూపల్లి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో టూరిస్ట్ డెస్టినేషన్‌గా తెలంగాణ పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో సోనియాగాంధీతో భేటీ అయిన తమిళనాడు సిఎం స్టాలిన్

# అక్టోబరు 3, 4 తేదీల్లో తెలుగు విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024-25 విద్యాసంవత్సరానికిగాను వివిధ కోర్సులలో ప్రవేశాల కోసం అక్టోబరు 3, 4 తేదీలలో ప్రవేశ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు. బి.ఎఫ్.ఎ శిల్పం, చిత్రలేఖనం, ఎం.పి.ఎ నృత్యం, ఎం.పి.ఎ జానపదం ప్రాయోగిక పరీక్షలను, ఎం.ఎ చరిత్ర, సంస్కృతి, పర్యాటకం కోర్సులకు, పీజి డిప్లమా యోగా, డిప్లమా లలిత సంగీతం, ప్రాయోగిక పరీక్షను, సర్టిఫికెట్ కోర్సులు యానిమేషన్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీల ప్రవేశ పరీక్ష అక్టోబరు 3న విశ్వవిద్యాలయ బాచుపల్లి ప్రాంగణంలో; అదేవిధంగా వరంగల్‌లో నిర్వహించే ఎం.ఎ తెలుగు కోర్సుకు విశ్వవిద్యాలయ వరంగల్ ప్రాంగణంలోనూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే అక్టోరు 4న హైదరాబాద్‌లో నిర్వహించే ఎం.ఎ జ్యోతిషం, ఎం.ఎ కమ్యూనికేషన్ జర్నలిజం, ఎం.ఎతెలుగు కోర్సుల ప్రవేశ పరీక్షను విశ్వవిద్యాలయ బాచుపల్లి ప్రాంగ ణంలో నిర్వహించడం జరుగుతుందని వివరిం చారు. బి.ఎఫ్.ఎ ప్రాయోగిక పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు డ్రాయింగ్ బోర్డు, పెన్సిళ్లు ఎవరివి వారే తెచ్చుకోవాలని చెప్పారు. తేదీ 28-9-2024 నుండి తెలుగు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.పిఎస్‌టియు.సెట్.ఆర్గ్ (ఓఆర్‌జి) ద్వారా హాల్‌టికెట్స్ పొంద వచ్చునని రిజిస్ట్రార్ భట్టురమేష్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ టు అయోధ్య కొత్త విమాన సర్వీసులు ప్రారంభం: కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ,సెప్టెంబరు 27:** హైదరాబాద్ టు అయోధ్య మధ్య వారానికి నాలుగు రోజుల విమాన సర్వీస్ నడవనుందని, ఉడాన్ పథకం కింద హైదరాబాద్ నుంచి ఒక్క నెలలో ఏడు సర్వీసులు ప్రారంభమయ్యాయని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి నడపనున్న కొత్త విమాన సర్వీసుల టైంటేబుల్‌ను ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసిన ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 27న హైదరాబాద్-కాన్పూర్ మధ్యన, హైదరాబాద్ నుంచి శ్రీరాముడు కొలువుదీరిన అయోధ్య మధ్యన వారానికి 4 రోజుల సర్వీసును, సెప్టెంబర్ 28న హైదరాబాద్-ప్రయాగరాజ్ మధ్యన, హైదరాబాద్-ఆగ్రా మధ్యన వారానికి 3 రోజుల సర్వీసులు ప్రారంభమయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉడాన్ పథకం కింద పలు ప్రాంతాలను కొత్త విమాన సర్వీసులను ప్రారంభించింది, అందులో హైదరాబాద్ నుంచి ఏడు సర్వీసులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ కొత్త సర్వీసులు, ప్రయాణికులకు తక్కువ ధరలలో ప్రయాణం చేయడానికి, ఎక్కువ పట్టణాలకు విమాన సౌకర్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# సిఎం సహాయ నిధికి రూ.కోటి విరాళం అందజేసిన భారత్ బయోటెక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. శుక్రవారం సిఎం సహాయ నిధికి రూ.కోటీ విరాళం భారత్ బయోటెక్ అందజేసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి భారత్ బయోటెక్ కో-ఫౌండర్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్ర ఎల్లా చెక్‌ను అందేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డిని వరంగల్ శ్రీభద్రకాళీ దేవస్థానం చైర్మన్ శేషు, ఈవో శేషు భారతి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రిని భద్రకాళీదేవీ శరన్నరాత్రి మహోత్సవ ఆహ్వానాన్ని ఆలయ ఇఒ, చైర్మన్ అందజేశారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 27/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 594899
2nd Prize Rs.7000/- 12753
3rd Prize Rs.3500/-
09893 51177 51604 63463 69102
74263 76342 83514 90902 96990
4th Prize Rs.200/-
0076 0737 2939 4711 6131
6573 6599 6880 7273 8771
5th Prize Rs.100/-
0598 0699 2526 4761 5409
6369 7448 8758 9008 9093
6th Prize Rs.50/-
0018 1722 3496 5228 7578 9032
0106 1772 3576 5439 7686 9067
0220 2178 3655 5541 7793 9341
0296 2181 3758 5645 7994 9387
0375 2232 3994 5709 8022 9428
0381 2255 4051 5858 8026 9479
0556 2276 4058 6017 8058 9577
0564 2340 4169 6220 8087 9612
0715 2632 4226 6229 8148 9616
0862 2714 4277 6433 8266 9667
0880 2894 4316 6670 8357 9681
0960 2926 4371 6693 8389 9753
1140 3058 4426 6754 8414 9775
1233 3137 4524 7103 8429 9821
1340 3155 4796 7169 8709 9835
1426 3371 4947 7390 8785
1667 3484 5041 7421 8972

**SINGAM SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 358571
2nd Prize Rs.7000/- 01448
3rd Prize Rs.3500/-
03272 07441 12185 34291 34673
35026 44823 71765 78575 82945
4th Prize Rs.200/-
1212 1324 1485 2433 2920
3495 5177 7097 7874 8978
5th Prize Rs.100/-
1723 2549 3434 5896 5973
6255 6995 8274 8472 9901
6th Prize Rs.50/-
0330 2191 3823 5616 7391 8454
0560 2282 3941 5738 7393 8496
0634 2423 3982 5882 7486 8519
0685 2596 4096 6051 7488 8677
0931 2637 4173 6076 7591 8732
0965 2646 4245 6145 7613 8746
1062 2710 4426 6192 7668 8947
1088 2732 4472 6275 7834 9005
1096 2745 4500 6353 7957 9016
1123 2824 4524 6436 7973 9037
1235 2922 4551 6580 8057 9055
1370 2930 4584 6645 8255 9246
1571 2990 4755 6810 8326 9718
1733 3169 4854 6819 8337 9806
1813 3209 5014 6997 8349 9884
2021 3653 5321 7300 8411
2066 3821 5473 7359 8447

**KUIL SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 037052
2nd Prize Rs.7000/- 63497
3rd Prize Rs.3500/-
25588 27687 35103 48822 53362
60163 76341 77074 80652 88901
4th Prize Rs.200/-
0684 1244 1656 2861 5670
5970 7997 8776 8848 9998
5th Prize Rs.100/-
1084 2505 3243 3712 4048
6515 6651 7061 7151 9147
6th Prize Rs.50/-
0391 2161 3809 5861 7548 8732
0411 2243 3938 5918 7787 8779
0547 2351 4059 6074 7865 8780
0654 2514 4165 6106 7962 8824
0775 2712 4219 6143 7973 8864
0790 2777 4429 6264 7977 9074
0819 2806 4645 6324 8125 9086
1239 2913 4699 6434 8172 9265
1303 2968 4723 6478 8333 9278
1368 3054 5285 6553 8338 9384
1399 3056 5329 6736 8348 9586
1521 3077 5434 6746 8393 9623
1643 3087 5492 6884 8517 9829
1665 3128 5524 6931 8548 9836
1748 3324 5572 7056 8570 9876
1988 3373 5727 7319 8592
2137 3593 5857 7533 8707

**ROSA SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 495129
2nd Prize Rs.7000/- 30609
3rd Prize Rs.3500/-
15386 21173 35379 37971 50192
63953 63962 85174 85472 87026
4th Prize Rs.200/-
3271 3341 3520 3721 4604
4915 6092 6634 9191 9441
5th Prize Rs.100/-
0387 1560 2433 5855 6506
6884 8113 8319 9519 9671
6th Prize Rs.50/-
0182 1970 4040 5378 7126 8252
0202 1981 4187 5465 7136 8298
0276 2100 4277 5712 7227 8398
0313 2307 4313 5903 7273 8446
0672 2550 4319 5964 7290 8650
0684 2637 4452 6122 7384 8795
0985 2750 4489 6171 7389 8867
1400 2813 4500 6205 7450 9006
1433 3304 4625 6280 7524 9079
1477 3421 4635 6356 7549 9229
1516 3430 4667 6553 7580 9320
1524 3479 4702 6668 7647 9340
1559 3480 4713 6829 7783 9475
1716 3495 4738 6860 7938 9796
1804 3600 4886 6939 7955 9911
1806 3951 4895 6989 8005
1850 3979 4907 7052 8013

**DEAR SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 372765
2nd Prize Rs.7000/- 67410
3rd Prize Rs.3500/-
17733 18232 20761 32428 37678
56001 58616 65150 70829 96477
4th Prize Rs.200/-
1272 1469 3367 6648 6996
7045 8524 8981 9220 9489
5th Prize Rs.100/-
1009 2485 3210 4632 5473
7132 7740 8479 8712 9277
6th Prize Rs.50/-
0018 1765 3491 4801 7270 8615
0165 1950 3570 5035 7337 8854
0289 2091 3579 5049 7390 8877
0491 2463 3582 5327 7505 8878
0647 2516 3633 5385 7620 8933
0679 2979 3756 5485 7662 9004
0766 2989 3761 5511 7857 9046
0772 2995 4038 5514 7909 9086
0790 3101 4266 5639 7917 9145
0819 3121 4278 5721 8057 9239
1232 3194 4570 5941 8100 9264
1321 3262 4625 6377 8101 9634
1453 3279 4668 6467 8150 9765
1522 3300 4728 6691 8190 9814
1531 3307 4733 6905 8263 9846
1677 3361 4740 7040 8416
1731 3456 4755 7264 8597

**THANGAM SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 526106
2nd Prize Rs.7000/- 37868
3rd Prize Rs.3500/-
17454 28214 35273 51385 61792
68764 73693 78878 81755 97702
4th Prize Rs.200/-
1182 2135 2201 3695 4534
5611 6094 6571 7966 8802
5th Prize Rs.100/-
0341 2340 4127 4724 4987
5737 6193 7134 7774 9755
6th Prize Rs.50/-
0125 1881 4623 5499 6848 8934
0453 2097 4718 5558 6935 8953
0565 2187 4798 5632 6977 9022
0695 2266 4802 5643 7248 9178
0741 2438 4815 5664 7322 9198
0842 2445 4976 5749 7328 9229
1038 2488 5066 5778 7512 9469
1048 2530 5090 5880 7737 9720
1168 2784 5097 5998 7762 9739
1211 3147 5188 6068 7817 9823
1236 3273 5196 6171 7824 9902
1282 3312 5198 6224 8065 9927
1438 3496 5204 6299 8076 9941
1486 4044 5263 6334 8470 9947
1489 4082 5359 6453 8524 9989
1525 4194 5430 6471 8607
1733 4438 5463 6645 8643

## THE GOVERNMENT OF BODOLAND
Results of 27/09/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 667719
2nd Prize Rs.7000/- 78159
3rd Prize Rs.3500/-
00025 18808 37895 46016 65388
73797 79541 82683 86823 96524
4th Prize Rs.200/-
0781 0807 2957 3423 4519
7022 7804 9073 9346 9454
5th Prize Rs.100/-
0679 0948 2268 2706 3152
7496 7530 7740 7887 7891
6th Prize Rs.50/-
0060 1626 3358 5271 6622 8386
0065 1739 3381 5410 6708 8637
0079 2086 3616 5417 6851 8721
0134 2226 3741 5426 6998 8846
0354 2368 3834 5510 7089 8956
0458 2537 3919 5624 7100 9112
0466 2676 4223 5709 7173 9174
0725 2753 4280 6056 7226 9210
0812 2789 4341 6108 7345 9407
0839 2847 4470 6223 7445 9438
0952 2888 4773 6362 7513 9626
1035 2994 4777 6416 7556 9786
1181 3010 4974 6479 8018 9800
1272 3060 5005 6489 8078 9837
1427 3144 5012 6568 8148 9894
1439 3210 5089 6578 8181
1475 3229 5230 6608 8329

**NALLANERAM SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 547650
2nd Prize Rs.7000/- 31328
3rd Prize Rs.3500/-
03790 11581 18124 21856 41617
50331 53490 57985 63549 75722
4th Prize Rs.200/-
0443 1251 2231 4627 5405
5776 6604 6743 6823 8060
5th Prize Rs.100/-
0129 2232 4362 4698 5311
5327 7034 7701 8470 8986
6th Prize Rs.50/-
0196 2169 3369 5383 7153 8974
0278 2238 3721 5567 7295 8978
0320 2287 3784 5611 7405 9047
0361 2299 3876 5656 7508 9088
0365 2437 3904 5883 7532 9117
0395 2514 3956 6089 7707 9134
0553 2693 3971 6265 7724 9189
0622 2716 3982 6275 7810 9310
0632 2725 4106 6378 7884 9420
0872 2777 4254 6558 8013 9681
1288 2855 4401 6606 8091 9848
1367 2882 4502 6641 8107 9881
1469 2922 4661 6916 8877 9886
1579 2923 4673 7022 8928 9931
1628 3021 5118 7110 8968 9944
1811 3028 5204 7124 8970
1881 3355 5216 7140 8972

**KUMARAN SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 566679
2nd Prize Rs.7000/- 98204
3rd Prize Rs.3500/-
04967 15567 19737 54872 61936
71417 77084 88786 91619 94310
4th Prize Rs.200/-
0348 2188 2664 3036 4314
5151 6421 6464 8053 8685
5th Prize Rs.100/-
0048 1363 2847 3328 3628
3694 4562 7357 7622 8779
6th Prize Rs.50/-
0271 1414 3520 4989 6685 8550
0337 1565 3710 5020 6881 8556
0471 1766 3730 5021 6981 8858
0489 1785 3811 5129 7012 8866
0511 1906 3812 5427 7144 8943
0677 1919 3912 5525 7183 9243
0891 2496 3922 5768 7191 9309
1015 2527 3961 5776 7223 9322
1054 2533 3972 5786 7541 9626
1117 2652 3996 5940 7551 9655
1127 2748 4156 6056 7656 9746
1160 2787 4274 6078 7876 9832
1185 3031 4349 6140 8021 9854
1186 3303 4390 6416 8097 9922
1200 3348 4459 6448 8341 9992
1284 3426 4550 6449 8472
1287 3467 4690 6661 8546

**VISHNU SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 738471
2nd Prize Rs.7000/- 21544
3rd Prize Rs.3500/-
04547 23580 34057 39229 43281
48355 58587 76385 90703 94880
4th Prize Rs.200/-
1222 2970 3086 4707 5525
5747 6410 8612 9329 9834
5th Prize Rs.100/-
1823 2870 3263 3295 4183
5613 6534 7160 8208 8486
6th Prize Rs.50/-
0150 1659 4054 4924 6531 8946
0194 1691 4130 5101 6674 8992
0249 1975 4145 5146 6863 9125
0259 2121 4154 5253 6875 9133
0382 2193 4176 5392 6951 9183
0530 2454 4185 5498 7013 9220
0542 2697 4249 5619 7233 9444
0648 2844 4262 5644 7467 9481
0672 2972 4263 5771 7555 9586
0858 3144 4306 5779 7619 9587
1040 3166 4351 6076 7902 9599
1148 3222 4393 6087 8116 9719
1223 3387 4535 6334 8228 9740
1300 3482 4556 6466 8540 9893
1334 3755 4618 6467 8808 9931
1360 3928 4668 6507 8844
1379 3978 4888 6515 8882

**SWARNALAXMI SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 929838
2nd Prize Rs.7000/- 53232
3rd Prize Rs.3500/-
18445 29322 31280 42879 64275
75281 86303 86825 97373 97966
4th Prize Rs.200/-
0142 1150 1157 1525 3115
3247 4766 5469 8266 8998
5th Prize Rs.100/-
0348 0617 2180 4423 6877
7208 7251 7486 7930 8708
6th Prize Rs.50/-
0113 1835 3152 4446 6304 8435
0186 1999 3153 4578 6307 8502
0292 2132 3282 4582 6327 8656
0534 2141 3408 4674 6470 8699
0798 2243 3450 4839 6581 8833
0904 2286 3486 4931 6619 8841
1122 2327 3548 5328 6743 8853
1256 2364 3613 5430 6752 9092
1291 2409 3651 5452 7060 9220
1403 2437 3657 5524 7420 9443
1480 2556 3660 5700 7776 9449
1565 2710 3889 5897 7813 9490
1619 2770 3909 5917 7886 9519
1632 2859 3939 5999 7910 9702
1749 2888 4287 6114 8000 9969
1774 2921 4372 6193 8192
1785 3082 4381 6294 8343

**LION SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 417189
2nd Prize Rs.7000/- 28826
3rd Prize Rs.3500/-
17993 28126 39465 41707 52966
63376 74447 85533 96512 96863
4th Prize Rs.200/-
0060 1287 2127 3419 3527
4457 5055 5655 5968 8032
5th Prize Rs.100/-
0098 1076 1203 2852 4770
5608 6053 6375 7144 8592
6th Prize Rs.50/-
0102 1593 3924 5079 6529 7877
0139 1617 3938 5111 6719 8059
0310 2157 3997 5213 6885 8165
0379 2377 4080 5417 7107 8240
0386 2486 4114 5498 7188 8298
0451 2638 4149 5543 7206 8437
0595 2920 4196 5667 7222 8516
0754 2925 4271 5741 7422 8537
0788 3031 4313 5800 7499 8738
0856 3045 4318 5808 7505 9023
1103 3049 4568 6042 7509 9073
1208 3141 4791 6070 7518 9162
1399 3361 4797 6076 7562 9295
1453 3458 4951 6110 7582 9304
1475 3460 5023 6147 7625 9827
1482 3517 5028 6177 7628
1569 3799 5060 6241 7806

# సరోగసీ తల్లులకూ ప్రసూతి సెలవులు
## ఒడిశా ప్రభుత్వం తాజా నిర్ణయం

**భువనేశ్వర్,సెప్టెంబరు 27:** కృత్రిమ గర్భధారణద్వారా మాతృత్వాన్ని పొందాలనుకునే తల్లులకోసం ఒడిశాప్రభుత్వం ఓ వెసులుబాటు తీసుకువచ్చింది. అలా సంతానాన్ని పొందిన ఉద్యోగినులకు ఆరునెలల ప్రసూతి సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. ఈపథకం కింద మహిళా ఉద్యోగులకు 180 రోజులు పురుష సిబ్బందికి 15 రోజులు సెలువులు తీసుకునే వెసులుబాటు ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న మహిళలు సరోగసీతో సంతానాన్ని పొందితే వార్షిక 180 రోజుల మాతృత్వ సెలవులు వర్తిస్తాయి. ఒకవేళ సరోగసీ కోసం గర్భాన్ని అద్దెకిచ్చిన మహిళకూడా ప్రభుత్వ ఉద్యోగిని అయితే ఆమెకూ ఈ సెలవులు వర్తిస్తాయి. ఇద్దరు సంతానం వరకే సెలవులు పొందవచ్చు. ఈ సెలవులు పొందాలంటే రిజిస్టరు అయిన వైద్యులు లేక ఆసుపత్రులనుంచి సరోగసీ తల్లి, కమిషనింగ్ తల్లీతండ్రిమధ్య ఉన్న ఒప్పందాన్ని సమర్థించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో తెలిపారు. చట్టబద్ధమైన వివాహం ద్వారా ఐదేళ్లు కలిసి ఉన్న దంపతులే సరోగసీకి అర్హులు. భార్యకు 23-50 ఏళ్లలోపు వయు, భర్తకు 26-55 ఏళ్లవయసు ఉండి సాధారణ పద్ధతుల్లో సంతానం కలగనిపరిస్థితుల్లో మాత్రమే ఆ దంపతులు సరోగసీ విధానంలో బిడ్డను పొందవచ్చు. సరోగసి పద్ధతిలో సంతానం పొందుతున్నవారికి మాతృత్వ, పితృత్వ సెలవుల ప్రయోజనాలను కొన్ని నెలలనరకితం కేంద్రం పొడిగించినేపథ్యంలో ఒడిశాప్రభుత్వం ఈనిర్ణయం ప్రకటించింది.

# క్షుద్రపూజలకు బాలుని బలి

**లక్నో, సెప్టెంబర్ 27:** క్షుద్రపూజల ద్వారా పాఠశాల కీర్తిప్రతిష్ఠలను పెంచుకోవటానికి రెండో తరగతి చదువుతున్న బాలుడిని పాఠశాల యాజమాన్యం బలి ఇచ్చిన ఘోర సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో ఒక ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం బాలునిపై అమానుషంగా ప్రవర్తించిందని, క్షుద్రపూజలు చేసి బాలుని బలి ఇచ్చిందని పోలీసులు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ తండ్రి క్షుద్రపూజలు చేస్తాడని తెలిపారు. పాఠశాల బయట వున్న గొట్టపుబావిసమీపంలో బాలుడిని బలి ఇవ్వాలనుకున్నారని, ఆ ప్రయత్నంలో భాగంగా, బాలుడిని హాస్టల్ నుంచి బయటకు తీసుకొస్తుండగా బాలుడు భయంతో గట్టిగా కేకలు వేస్తుంటే, అక్కడే గొంతు నులిమి చంపేశారని పోలీసులు పేర్కొన్నారు. తన కుమారుడి ఆరోగ్యం బాగాలేదని పాఠశాల నుండి ఫోన్ వచ్చిందని బాలుని తండ్రి పోలీసులకు వివరించాడు. డైరెక్టరు బాలుడిని ఆసుపత్రికి తన కారులోనే తీసుకెళ్లినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు.

సమాచారం అందగానే తానువచ్చానని, కారులో తన కుమారుడి మృతదేహం ఉందని బాలుని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల దర్యాప్తులో క్షుద్రపూజలకు చెందిన వస్తువులు కనిపించటంతో డైరెక్టరును, అతని తండ్రిని, మరో ముగ్గురు ఉపాధ్యాయులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇంతకు ముందు కూడా తొమ్మిదేళ్ల విద్యార్థిని బలి ఇచ్చేందుకు నిందితులు ప్రయత్నించారని తెలిపారు.

# ప్రధానిపోస్టు ఇస్తామన్న ఆఫర్లు చాలాసార్లే వచ్చాయ్!
## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**ముంబయి, సెప్టెంబరు 27:** పార్లమెంటు ఎన్నికలకు ముందు ఆ తర్వాత కూడా తనకు ప్రధాన మంత్రి పదవి ఇస్తామన్న ఆఫర్లు చాలాసార్లు వచ్చాయని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ సంచలన ప్రకటనలుచేసారు. ఒక ఆంగ్లపత్రిక నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ తాను ఈ వివరాలను వెల్లడించిన పక్షంలో మరింతగా వివాదాస్పదం కావడం తనకు ఇష్టంలేదన్నారు. గతంలోకూడా తనకు ఒక విపక్ష పార్టీ నాయకుడు మద్దతిచ్చే బాధ్యత మేం తీసుకుంటా మని, ప్రధానిపోస్టు స్వీకరిస్తే మేం సంపూర్ణమద్ద తిస్తామంటూ ముందుకు వచ్చారన్నారు. ఇలాంటి ఆఫర్లు ఎన్నికలముందు తర్వాత కూడా అనేకసార్లు వచ్చాయని గడ్కరీ స్పష్టంచేసారు. అయితే తాను తన సిద్ధాంతాలతో రాజీపడలేనని ఈ ఆఫర్‌ను అందుకునే అవకాశం లేదని, ప్రధాన మంత్రి కావాలన్నది తన లక్ష్యం కానే కాదని, తన సిద్ధాంతం, తన వ్యక్తిత్వానికి అనుగుణంగా మాత్రమే తాను కొనసాగుతానని గడ్కరీ స్పష్టం చేసారు. గతజూన్‌నెలలోజరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు కూడా మీకు ఈ ఆఫర్ వచ్చింది కదా అన్న ప్రశ్నలకు జవాబులు మీడియా అధిపతులకే విడిచిపెడుతున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

# కోర్టుకు రండి

>> విచారణలో ఉండగా ఆ భవనాన్ని ఎలా కూల్చివేశారని హైకోర్టు ఆరా తీసింది. దీనిపై హైడ్రా కమిషనర్ వివరణ ఇవ్వా లని హైకోర్టు సూచించింది. నేరాగా లేదా ఆన్‌లైన్ విచారణకు కావాలని కోర్టు ఆదేశించింది. హైడ్రా చర్యలపై న్యాయస్థానం తీసుకునే నిర్ణయాలపై ఉత్కంఠ నెలకొంది.

## వారం - వర్జ్యం

తేది : 28-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి మ. 2.50
ఆశ్లేష రా. 3.37
వర్జ్యం : మ. 3.21-5.06
దు.ఉ. 6.05-7.41
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. గృహ యోగం.

**వృషభం :** జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శుభవార్తలు వింటారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** ఆరోగ్య, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు.

**కన్య :** ఏపని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** వైద్య, విద్య రంగాలలో వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** సంఘంలో ప్రత్యేక గుర్తింపుపొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి.

**మకరం:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కుంభం:** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలువుంటాయి. ఉద్యోగ యత్నాలు కలిసివస్తాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభాం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కేరళలో రెండో ఎంపాక్స్ కేసు నిర్ధారణ

**తిరువనంతపురం, సెప్టెంబరు 27:** కేరళలో రెండోమంకీపాక్స్ కేసు వెలుగులోకి వచ్చింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి కేరళకు తిరిగి వచ్చిన 26 ఏళ్ల యువకుడికి ఎంపాక్స్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని కేరళ వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఎర్నా కుళానికి వచ్చిన ఈ యువకుడికి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు. ఆతడినుంచి సేకరించిన నమూనాలను జాతీయ వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. జినోమ్ విశ్లేషణకు కూడా పంపించగా ఎంపాక్స్ కేసు ఉన్నట్లు తేలింది. దీనితో రాష్ట్రంలో రెండో ఎంపాక్స్ కేసుగాను, దేశంలోనే మూడో ఎంపాక్స్ కేసుగా నమోదయింది. మలప్పురం జిల్లాలోని ఎడవన్న ప్రాంతానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తికి కి కూడా ఎంపాక్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఆ తర్వాత వైరస్‌లోని మొదటిదశ స్ట్రెయిన్ ఆతడికి సోకిందని తెలుస్తోంది. ఈవైరస్ ఆఫ్రికా దేశాలనుంచే దిగుమతి అవుతోంది. రెండు కేటగిరీల్లో ఈవైరస్ సోకుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఎంపాక్స్ కేసులు మొత్తం 95 వేలకుపైగా నమోదయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ సైతం ధృవీకరించింది. మొత్తం 122 దేశాలకు ఈ వైరస్ విస్తరించినట్లు డబ్ల్యు హెచ్ఒ వెల్లడించింది. అంతేకాకుండా వ్యాధి నియంత్రణకు అవసరమైన మార్గదర్శకాలను కూడా జారీచేసింది.




దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ నం. E-04-CPOH-RYP-2024 తేది : 26.09.2024** PUB/0953/24

భారత రాష్ట్రపతి తరఫున, దిగువ సంతకం దారులు క్రింది పనికి ప్రతి టెండర్‌కు ఎదుట పేర్కొన్న తేదీ మరియు 18.10.2024 15:00 గం. వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.నం.: 1 టెండర్ నం : E-04-CPOH-RYP-2024, పనిపేరు : CPOH/ రాయనపాడు : MPT [MFI - యూనిమాట్] యంత్రాలు మరియు CSM/WST/ DUOMAT, UNIMAT-4S, CSM - 3X/ HOT-3X కొరకు ప్లాస్సర్ మేక్ యొక్క ట్యాంపింగ్ యూనిట్స్ యొక్క రికండిషనింగ్/ఓవర్ హాలింగ్. పూర్తి చేయు కాలం : 18 నెలలు, టెండర్ విలువ : రూ.46,12,49,862.00. బయానా : రూ.24,56,300.00. ముగింపు తేదీ: 18.10.2024.

కాగోరు టెండర్‌దారులు టెండర్ ముగింపు తేదీ ముందుగా "www.ireps.gov.in" వెబ్‌సైట్ ఏ టెండర్కైనా ఏవైనా మార్పులు/సవరణలు గమనించటానికి వీక్షించవలసినదిగా సూచించడమైనది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/CPOH/ రాయనపాడు.

**టెండర్ నోటీస్ నెం. NED/E-20, 21, 22 & 23/2024-25 తేది: 26.09.2024** PUB/0954/24

ఈ క్రింది ఇ-టెండర్లు www.ireps.gov.in కొరకు ఆఫర్స్ కోరబడుతున్నవి.

క్ర.నం.: 1 టెండర్ నం : NED/E-20/2024-25 పనిపేరు : నాందేడ్ డివిజన్‌లో BLDC ఫ్యాన్స్‌తో వాడిక AC ఫ్యాన్స్ యొక్క రీప్లేస్‌మెంట్. సుమారు ధర : రూ.81,67,092/-. బిడ్ సెక్యూరిటీ : రూ.1,63,400/-. ఆఫర్ యొక్క చెల్లుబాటు : 60 రోజులు, పూర్తి చేయు కాలం : 6 నెలలు. అందుబాటులో వద్ద : www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద ముగింపు యొక్క తేదీ, సమయం : 16.10.2024 యొక్క 15:00గం.

క్ర.నం.: 2 టెండర్ నం : NED/E-21/2024-25 పనిపేరు : నాందేడ్ డివిజన్:- నాందేడ్ డివిజన్‌లో అవసరమైన ప్రదేశాలలో కొత్త వాటి యొక్క అదనం మరియు (A/C, వాటర్ కూలర్, వివిధ సామర్థ్యాలుగల పంప్‌లు) కలిపి పాడైన ఐటమ్‌ల రీప్లేస్‌మెంట్. సుమారు ధర : రూ.88,64,846/-. బిడ్ సెక్యూరిటీ : రూ. 1,77,300/-. ఆఫర్ చెల్లుబాటు: 60 రోజులు, పూర్తి చేయు కాలం : 06 నెలలు. అందుబాటులో వద్ద: www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద ముగింపు తేదీ, సమయం : 16.10.2024, 15:00గం.

క్ర.నం.: 3 టెండర్ నం : NED/E-22/2024-25 పనిపేరు : నాందేడ్ డివిజన్-UG కేబిల్స్‌తో LT ఓవర్ హెడ్ కండక్టర్‌ల స్థాయి పెంపుదల. సుమారు ధర : రూ.1,46,39,747/-. బిడ్ సెక్యూరిటీ : రూ.2,23,200/-. ఆఫర్ చెల్లుబాటు : 60 రోజులు, పూర్తి చేయు కాలం : 06 నెలలు, లభ్యత వద్ద: www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద, ముగింపు తేదీ, సమయం : 18.10.2024, 15.00గం.

క్ర.నం.: 4 టెండర్ నం : NED/E-23/2024-25 పనిపేరు : నాందేడ్ డివిజన్: సిబ్బంది క్వార్టర్స్/కాలనీల వద్ద పంపింగ్ ఏర్పాట్లు అభివృద్ధి మరియు సిబ్బంది క్వార్టర్స్/కాలనీల వద్ద ఔట్ డోర్-లైటింగ్ ఏర్పాట్లు అభివృద్ధి, స్పేర్ కేబిల్స్ వేయడం ద్వారా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు పెంపుదల. సుమారు ధర : రూ. 1,08,57,371/-. బిడ్ సెక్యూరిటీ : రూ.2,04,300/-. ఆఫర్ చెల్లుబాటు : 60 రోజులు, పూర్తి చేయు కాలం : 06 నెలలు. అందుబాటులో వద్ద www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద ముగింపు తేదీ, సమయం : 18.10.2024 యొక్క 15.00గం.

టెండర్ డాక్యుమెంట్, అర్హతా ప్రమాణాల వివరాలు, నిర్దేశిత నిబంధనలు, వగైరాలకు పైన పేర్కొన్న విధంగా మావెబ్‌సైట్‌కు వెళ్ళండి ఆఫర్ దాఖలు ముందే ఆన్‌లైన్ ప్రచురణ సవరణలు ఏవైనా వున్నాయేమో చెక్‌చేసు కోవలసినదిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (విద్యుత్) నాందేడ్

**టెండర్ ప్రకటన** PUB/0955/24

భారత రాష్ట్రపతి తరఫున దక్షిణ మధ్య రైల్వే నాందేడ్, సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/నాందేడ్ డివిజన్ వారు ఈ క్రింది పనులకు ఇ-టెండరింగ్ ద్వారా 21.10.2024 యొక్క 15.00గం. వరకు బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

క్ర.నం.: 1 టెండర్ నం : N-SG-36-2024-25-PAU-19, తేది: 25.09.2024, పనిపేరు : నాందేడ్ డివిజన్‌లో పూర్ణా స్టేషన్ (UP & DN మెయిన్ లైన్ కామన్‌లైన్‌గా) వద్ద పూర్ణా-అకోలాలైన్ & జంక్షన్ ట్రిప్ ఏర్పాటు కన్వర్టింగ్, క్రాస్ ఓవర్ అనుకూలత కొరకు పూర్ణా-ప్రతిపాదన. సుమారు విలువ : (రూ) 2,55,38,341/-. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ : (రూ) 2,77,700/-. పూర్తి చేయు కాలం : 12 నెలలు. టెండర్ ఫారం ధర : (రూ) నిల్.

క్ర.నం.: 2 టెండర్ నం : N-SG-36-2024-25-SNCHR-20, తేది: 25.09.2024, పనిపేరు : నాందేడ్ డివిజన్‌లో రెండు సంవత్సరాల కాలానికి సంచార్ మేక్ VHF సెట్స్ యొక్క (ARC) వార్షిక మరమ్మతు కాంట్రాక్ట్. సుమారు విలువ : (రూ) 3,11,520/-. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ : (రూ) 6,200/-. పూర్తి చేయు కాలం : 24 నెలలు, టెండర్ ఫారం ధర : (రూ) నిల్.

క్ర.నం.: 3 టెండర్ నం : N-SG-36- 2024-25-MOTO-21, తేది: 25.09.2024, పనిపేరు : నాందేడ్ డివిజన్‌లో రెండు సంవత్సరాల కాలానికి మోటారోలా మేక్ యొక్క VHF సెట్స్ వార్షిక మరమ్మతు కాంట్రాక్ట్ (ARC). సుమారు విలువ : (రూ) 3,71,037/-. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ : (రూ) 7,400/-. పూర్తి చేయు కాలం : 24 నెలలు, టెండర్ ఫారం ధర : (రూ) నిల్.

పైన పేర్కొన్న సదరు టెండర్ 21.10.2024 15:00 గం. వద్ద ముగించబడును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/నాందేడ్.

A1226

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

## బెంగళూరు మహిళాటెకీ హత్య వెనుక మిస్టరీ ఛేదించిన పోలీసులు

### నిందితుడు ఆత్మహత్యకు ముందు రాసిన లేఖ జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** బెంగళూరులో సంచలనం రేపిన మహిళా టెకి హత్య కేసులో వున్న మిస్టరీని పోలీసులు చేదించారు. ఈ దారుణానికి పా ల్పడ్డ నిందితుడు ఆత్మహత్యకు పాల్పడగా అంతకు ముందు అతను రాసిన లేఖను పోలీసులు జప్తు చేశారు. ఒడిషాకు చెందిన ముక్తి రంజన్ అనే వ్యక్తి బెంగళూరుకు చెందిన మహాలక్ష్మీని పది రోజుల క్రితం దారుణంగా హత్యచేసి శవాన్ని 59 ముక్కలుగా నరికి ఆ భాగాలను ఫ్రిజ్‌లో వుంచి పారిపోవడం తెలిసిందే. ఈ కేసులో నింది తుడు ఎవరన్నదీ పోలీసులకు వెంటనే తెలియ రాలేదు. అయితే హతురాలి సెల్‌ఫోన్‌లోని నంబర్లను పరిశీలించిన మీదట నిందితుడు ఒడిషాకు చెందిన ముక్తి రంజన్‌గా గుర్తించారు. అనంతరం అతని కోసం గాలించగా అతను తన స్వగ్రామం సమీపంలో అడవిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఒడిషా పోలీసుల ద్వారా బెంగళూరు పోలీసులు తెలుసుకున్నారు. అనంతరం నిందితుడు ఆత్మహత్య చేసుకున్న ప్రాంతానికి వెళ్లి అతని ఒంటిమీద వున్న దుస్తులను పరిశీలించగా అందు లో ఒక లేఖ లభించింది. మహాలక్ష్మి తాను ప్రేమించు కున్నామని, అయితే ఆమె తన గత చరిత్ర గురించి పదే పదే ప్రస్తావించి కించపరిచేదని, ఆఖరుకు తన వ్యక్తిత్వా న్ని అవ మాన పరిచిందని, చివరగా ఆమెను హత్య చేసిన రోజున తనపై దాడికి దిగిందని, అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో చంపాల్సి వచ్చిందని ఆత్మహత్యకు పాల్పడే ముందు నిందితుడు ముక్తి రంజన్ లేఖను రాసి, దానిని తన జేబులో పెట్టుకున్నాడు. ఈ లేఖ ద్వారా మహాలక్ష్మి హత్యలో నిందితుడు ఒకడేనని నిర్ధారణ అయ్యింది. అతడు రాసిన లేఖను బెంగళూరు పోలీసులు జప్తు చేశారు.

# రాజకీయ కక్షతో పొంగులేటి ఇంటిపై ఇడి దాడులు

### బిఆర్ఎస్ సలహా మేరకే..

### రుణమాఫీపై చర్చకు హరీశ్ సిద్ధమా?

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఇడి దాడులు పూర్తిగా రాజకీయకక్ష పూరితంగా చేస్తున్న వేని బిజెపి ప్రతిపక్షపార్టీలను ఇబ్బంది పెట్టడానికి ఇడి సిబిఐ అస్త్రాలను వినియోగిస్తుందని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ సలహామేరకు బిజెపి ప్రభుత్వం ఇడి దాడులు చేయిస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో ప్రజాసంక్షేమం కాంక్షించే ప్రభుత్వాన్ని కూల్చి వేయాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజల్లో వస్తున్న ఆదరణచూసి బిజెపి బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకొని దాడులకు పురిగొల్పినారని అన్నారు. 2014 నుంచి ఇడిజరిపిన దాడులలో 96శాతం ప్రతిపక్షాలమీద జరిగినదాడులే అని ఆయన తెలిపారు. రాజకీయంగా లబ్ధి పొందడానికి ఫేక్, ఫాల్స్ కేసులు పెడుతున్నారని మహేష్ దుయ్యబట్టారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంను బయపెట్టడానికి ఇబి సిబిఐ ని వాడుతున్నారని బొమ్మ మహేష్ ఆరోపించారు. మాకు రాజ్యాంగంపై నమ్మకం ఉంది మేం రాజ్యాంగబద్ధంగా ఎదుర్కొంటామని చెప్పారు. హైడ్రాలో నష్టపోతున్న వారికి మాప్రభుత్వం ఆదుకొంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వ భూములు ఆక్రమిం చిన బడాబాబులు, రియలర్టర్స్ దగ్గర నుంచి భూమిని లాక్కొనడానికే హైడ్రా అని ఆయన అన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన రుణమాఫీ సొమ్ము ఎంత తొమ్మిది నెలలో మాప్రభుత్వం చేసిన రుణమాఫీ ఎంతా అనే అంశంపై హరీష్‌రావు చర్చకు వచ్చే దమ్ముందా అని సవాల్ చేశారు.

# త్వరలో రేషన్, హెల్త్‌కార్డులకు ప్రత్యేక సమావేశాలు

### గాంధీభవన్‌లో సామాన్య జనాలతో ముఖాముఖిలో ఉత్తమ్‌కుమార్

### మంత్రి ఉత్తమ్‌కు 320 అర్జీలు అందించిన సామాన్య ప్రజలు



**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** త్వరలోనే రేషన్ కార్డులకు హెల్త్ కార్డులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. గాంధీభవన్‌లో శుక్రవారం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఆయన భారీగా తరలివచ్చిన సామాన్య జనంతో మాట్లాడుతూ ఏ ప్రాంతంలో సమావేశాలు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తనకు 319 అర్జీలు వచ్చాయని వాటిని సబంధిత శాఖాధిపతులకు, మంత్రులకు ఎమ్మెల్యేలకు ఉన్నతాధికారులకు పంపుతానని అన్నారు. భూమి సమస్యలు 317 జివో బాధితులు, మల్లన్నసాగర్ ముంపు బాధితులు, సహారా కంపెనీబాధితులు, డికెజ్ టెక్నాలోజి బాధితులు, పెన్షన్ రేషన్‌కార్డు వంటి అంశాలపై దరఖాస్తులుఅందించారు. మహిళలకు గర్భిణిలకు తల్లులు వికలాంగులువృద్ధులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి త్వరగా వారితో మాట్లాడి ఇంటికి పంపించారు. గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ అధ్వర్యంలో మంత్రులతో ముఖాముఖి జరిగింది. మహేష్‌కుమార్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు నమ్మకం ఉంది ఆ విశ్వాసంతోనే ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం గాంధీభవన్‌కు వస్తు న్నారని అన్నారు. నిబంధనల ప్రకారంఉన్న విన్నపాలను వేగంగాపరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఇదినిరంతం కొనసాగుతోందని ప్రజలు ఓపికతో ఉండాలని ఆయన సూచించారు. గతంలో పాలకులు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదని ఇప్పుడు ప్రజల వద్దనే పాలకులు ఉంటున్నారని వారి పనులు చేసుకోవాలని కోరారు. డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి ఫిష్మెర్మెన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం భట్టి ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులు అరెస్ట్

### పశ్చిమబెంగాల్‌లో అరెస్టులు.. సొత్తు రికవరీ

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** డిప్యూటీ సీయం భట్టి విక్రమార్క నివాసంలో గతంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి విలువైన సొత్తున చోరీ చేసిన విషయం విదితమే. ఈ విషయమై అప్పట్లో బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విశ్వసనీయ సమాచారం మేరకు బెంగాల్‌కు చెందిన వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని పోలీసుల విచారణలో వివరాలు తెలిశాయి. బంజారాహిల్స్ రోడ్డునంబర్ 14లో నివాసముండే భట్టి విక్రమార్క నివాసంలో చోరీ విషయమై పోలీసులు చేపట్టిన దర్యాప్తులో నిందితులు బెంగాల్‌లో ఉన్నారనే సమాచారం తెలిసింది.దీంతో అక్కడి పోలీసులకు హైదరాబాద్ పోలీసులు సమాచారం అందించారు. హైదరాబాద్ పోలీసులు పంపిన సమాచారం ఆధారంగా బెంగాల్ పోలీసులు ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో నిందితులను అదుపులోకి తీసుకుని ఇక్కడకు సమాచారం అందించారు.నిందితులు బీహార్‌కు చెందిన రోషన్‌కుమార్‌మండల్,ఉదయ్‌కుమార్ ఠాగూర్‌లుగా గుర్తించారు. నిందితుల నుంచి 2.2లక్షల నగదు,వంద గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు.

# విధాన సౌధలోనే లైంగిక దాడికి పాల్పడిన ఎమ్మెల్యే!

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ



**బెంగళూరు, సెప్టెంబరు 27:** కర్ణాటక ఆర్ఆర్‌నగర్ ఎమ్మెల్యే మునిరత్న తనపై అనేకసార్లు లైంగిక దాడి చేసాడని, కొన్నిసార్లయితే కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ భవనంలోనే తనపై అత్యాచారం చేసాడని బాధిత మహిళ ఆరోపించింది.

అసెంబ్లీ భవనం, విధానసౌధలో ప్రభుత్వం ఇచ్చిన కారులోనే లైంగికదాడి చేసాడని, ఈ సంఘటనలు బయటపెడితే తీవ్రస్థాయిలో చర్యలుంటాయని ఎమ్మెల్యే బెదరించేవారని వాపోయింది. 2020 నుంచి 2023 మధ్యకాలంలో పదేపదే తనను బెదరించి అత్యాచారం చేసాడని ఆ సమయంలో మునిరత్న మంత్రిగా కూడా ఉన్నట్లు ఆమె తెలిపింది. 2021 ఆగస్టు నుంచి 2023 మే నెలల మధ్యకాలంలో మంత్రి తనపై చేసిన అకృత్యాలకు అంతేలేదని ఆమె ఫిర్యాదులో వివరించింది. ఇదిలా ఉంటే మునిరత్నకు 14 రోజుల జ్యూడి షియల్ కస్టడీ విధిస్తూ స్పెషల్ కోర్టు ఆదేశించింది.

ఎమ్మెల్యేతోపాటు మరో ఆరుగురిని ఈ కేసులో అరెస్టు చేసారు. 40 యేళ్ల మహిళ తన ఫిర్యాదులో ఒక ప్రైవేటు రిసార్టులో తనపై లైంగికదాడికి పాల్పడ్డారని ఆరోపించింది. కులం పేరుతో దూషించడం, ఇతరత్రా నేరాలపై అంతకుముందే ప్రజాప్రతినిధులకేసుల విచారణ కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ కోసం చేసిన దరఖాస్తును విచారించిన కోర్టు రెండులక్షల బాండ్, ఇద్దరు పూచీకత్తులతో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 60 యేళ్ల మునిరత్నను పర్పన అగ్రహార జైలునుంచి విడుదలయిన వెంటనే మళ్లీ అరెస్టు అయ్యారు. ఎస్సీ ఎస్టీ కేసుకు సంబంధించి ఆయన ఈ జైలులోనే మూడురోజులపాటు గడిపారు. తీరా ఇపుడు మహిళ ఫిర్యాదుతో మళ్లీ ఆయన్ను అరెస్టు చేసారు.

## మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణం

### జస్టిస్ పిసి ఘోష్ ముందు కాళేశ్వరం కార్పొరేషన్ ఎండి హరిరామ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడానికి నిర్వహణ లోపం ప్రధాన కారణమని గజ్వేల్ ఇఎన్‌సి, కాళేశ్వరం కార్పొరేషన్ ఎండి హరీరామ్ అన్నారు. శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ ఎదుట గజ్వేల్ ఇఎన్‌సి కాళేశ్వరం ఎండి హరిరామ్ హాజరైనారు. 2017 సంవత్సరం నాటి ఉన్నతస్థాయి కమిటి మినట్స్‌ను కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్ అనుసరించలేదని హరీరామ్ నిందమోపారు. జస్టిస్ పిసిఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో భాగంగా93 ప్రశ్నలను ఇఎన్‌సి హరిరామ్‌ను అడిగారు. కొన్నింటికి సమాధానం చెప్పారు మరికొన్నింటికి శనివారం కమిషన్‌ముందు డాక్యుమెంట్ ద్వారా సమాధానం చెబుతాని అనుమతి తీసుకున్నారు. ప్రాజెక్టు బిల్లుల చెల్లింపులకు ఏర్పాటు చేసిన కాళేశ్వరం కార్పొరేషన్ ఆర్థిక అంశాలపై కూడా ఘోష్ ప్రశ్నించారు. తెలంగాణ సిఎస్ జోషి,ఇఎన్‌సి మురళీధర్ ఆధ్వ ర్యంలో ఇప్పటి వరకు 29,737 కోట్ల రూపాయలు తిరిగి బ్యాంకులకు చెల్లించామని వివరణ ఇచ్చారు. బ్యాంకుల నుంచితీసుకున్నారుణం 64వేల కోట్లు పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఎంబి బుక్కుల ఆధారంగా చెల్లించామని తెలిపారు. కార్పొరేషన్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు ప్రభుత్వానికి ఇచ్చామని అది శాశసన సభలో పెట్టారా లేదా అనేది మాకు తెలియదని హరీరామ్ జస్టిస్ అడిగన ప్రశ్నకు సమాధానం తెలిపారు. కాళేశ్వరం నష్టానికి ఎవరు బాధ్యులని పదేపదే జస్టిస్ ప్రశ్నించగా గేట్లు సరిగా ఆపరేట్ చేయలేదని చీఫ్ ఇంజనీర్ నిర్వహణ పర్యవేక్షణ చూసుకోలేదని అన్నారు. కాళేశ్వరం కార్పొ రేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటఅప్పారావు, పద్మావతి డైరెక్టర్ ఆఫ్ వర్క్ అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్‌శర్మను అఫిడవిట్ల ద్వారా క్రాస్ ఎగ్జామ్ చేశారు.

## దసరా, దీపావళిలోపు అర్హులైన ప్రతి రైతుకు

# రూ.2 లక్షల రుణమాఫీ

### లేదంటే..సిఎంను నిద్రపోనివ్వను..

### నేను నిద్రపోను: మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** దసరా, దీపావళిలోపు సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని లేదంటే...సిఎం రేవంత్‌రెడ్డిని నిద్రపోనివ్వను.. తాను నిద్రపోనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.2 లక్షల రుణమాఫీతోపాటు రైతు భరోసా అందిండచంతో అన్ని పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసి రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయాలని లేదంటే అసెంబ్లీని స్తభింపచేసి రుణ మాఫీ అయ్యేవరకు పోరాటం చేస్తా.. అవస రమైతే రైతులతో కలిసి సచివాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చ రించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా కష్ట కాలంలో సైతం రైతులకు రైతుబంధు ఇచ్చి అదు కున్నామని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీల అడ్రస్‌లేకుండా పోయిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు, సకాలంలో రైతులకు సరిపడా ఎరువులు అందించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 100 భాగాలు, మూడు బ్యారేజీలు, 19 పంప్‌హౌస్‌లు, 18 రిజర్వాయర్లు, సొరంగాలు, కాలువలు,పైపులైన్లు ఉన్నాయని 150 ఫిల్లర్లలో రెండు ఫిల్లర్లకు నష్టం జరిగితే మొత్తం కూలిపోయిందని అర్థం,పర్థం లేకుండా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరమే కూలిపోతే మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయసాగర్‌లోకి నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటు తున్నాయి తప్ప చేతల్లో చేసింది ఏమిలేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫారూహుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, ఎడ్ల సోమిరెడ్డి, లింగంగౌడ్, కోల రమేష్‌గౌడ్, రైతులు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



రైతు ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ**
(భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ అధీనంలోని చట్టబద్ధమైన సంస్థ)
4వ అంతస్తు, సేవా భవన్, R.K. పురం, న్యూఢిల్లీ-110066
వెబ్‌సైట్: www.beeindia.gov.in, ఫోన్: 011-26766700
LiFE Lifestyle for Environment

**ప్రాజెక్ట్ ఇంజనీర్‌లను అద్దె ప్రాతిపదికన నియామకం**

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియన్సీ (BEE) 08* మంది ప్రాజెక్ట్ ఇంజనీర్‌లను కాంట్రాక్ట్ పద్ధతి అద్దె ప్రాతిపదికన నియమించుకొనే ఉద్దేశంతో ఉంది.

- నెలకు రూ.60,000/- స్థిరవేతనంపై నియామకం చేయబడుతుంది.
- కాంట్రాక్ట్ కాలపరిమితి తొలిగా ఒక సంవత్సరం కాగా ప్రాజెక్ట్ తదుపరి భవిష్యత్ అవసరం మరియు వ్యక్తిగతమైన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (KPIs)పై ఆధారంతో సంతృప్తికరమైన నిర్వహణనుబట్టి గరిష్టంగా 03 సంవత్సరాలు, ఏడాది పొడిగింపుగా విస్తరిస్తుంది.

ఆసక్తిగల దరఖాస్తుదారులు, విద్యార్హత, వయస్సు, అనుభవం, రిజర్వేషన్ వగైరా వివరాలను BEE యొక్క వెబ్‌సైట్ beeindia.gov.in కెరీర్ కాలమ్ క్రింద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఆసక్తిగల దరఖాస్తుదారులు అర్హతా ప్రమాణాలను నెరవేర్చినవారు వారి కరిక్యులమ్ వైటా (CV)ను నిర్దేశిత నమూనాలో సెక్రటరీ కార్యాలయానికి బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియన్సీ (BEE), 4వ అంతస్తు, సేవా భవన్, R.K. పురం, సెక్టార్-1, న్యూఢిల్లీ-110066.

*ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ యొక్క 30 రోజులలో పంపించవచ్చును. ఎంపిక సమయంలో, వాస్తవ ఖాళీ సంఖ్యలు వాస్తవ అవసరాల ప్రకారం మారవచ్చు.

CBC-34106/12/0018/2425 కార్యదర్శి, BEE

ఉపయోగం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ప్లగ్ పాయింట్‌ల నుండి స్విచ్ ఆఫ్ చేయండి

# చైనీయుల సైబర్ క్రైం.. హైదరాబాద్‌వాసికి రూ.5.27 కోట్లు టోకరా

### నలుగురు లోకల్ ఏజెంట్ల అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** చైనీయులు నిర్వహించే బడా సైబర్ నేరాల చిట్టాలో మరో నేరం వెలుగు చూసింది. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ని త్యావసర సరుకుల కొనుగోలు వ్యాపారం పేరిట 5.27 కోట్ల రూపాయలు ఈ నేరగాళ్ల బారినపడి పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారం గా హైదరాబాద్‌కు చెందిన నలుగురు లోకల్ ఏజెంట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి గత మే నెలలో ఫేస్ బుక్‌లో వచ్చిన ప్రకటనను పరిశీలించగా అ ందులో నిత్యావసర సరుకుల కొనుగోలు వ్యాపారంలో తాము సూచించిన కంపెనీల్లో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలు వస్తాయని ఐఐఎఫ్ఎల్ అనే కంపెనీ సీఈ ఓగా చెప్పుకున్న అంకుర్ కేడియా అనే వ్యక్తి చెప్పుకున్నాడు. ఇది నిజమని నమ్మిన వ్యాపారి అతగాడు సూచించిన కంపెనీలకు ఈ ఏడాది జూన్, జూలై నెలల మధ్య లక్షరాల ఐదు కోట్ల 27 లక్షల రూపాయలను బదిలీ చేశాడు. ఈ క్రమంలో సదరు వ్యాపారికి ఒకసారి 40 వేల రూపాయలు లాభం రాగా ఆ తరువాత ఎలాంటి స్ప ందన లేక పోవడంతో తాను మోసపోయానని గ్రహించి దీనిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు భిన్న కోణాల్లో విచారించగా చైనీయులు నిర్వహించిన ఈ సైబర్ నేరంలో హైదరాబాద్‌కు చెందిన నలుగురు లోకల్ ఏజెంట్లుగా వున్నట్లు తేలింది. ఇందులో వనస్థలిపు రం నివాసి రామన్ కృష్ణన్ (53), రవీందర్ రెడ్డి (50)లు కీలకంగా వ్యవహరించారు.

వీరిద్దరు స్నేహితులు కాగా గతంలో పలు వ్యాపారాలు చేసి నష్టపోయారు. దీం తో వీరికి పరిచయమైన సైబర్ నేరగాడితో జతకలిశారు. సైబర్ నేరాలకుగానూ కరెంటు బ్యాంకు ఖాతాలు తనకు ఇస్తే కమీషన్ ఇస్తానని చెప్పగా అతగాడు ఇచ్చిన సలహాతో వీరిద్దరు తమకు తెలిసిన వ్యక్తులు దినసరి కార్మికులుగా పనిచేసే అల్మాస్‌గూడకు చెందిన బండ్లమూడి రవి (43), సామినేని మాధవరావు (40)లకు మాయమా టలు చెప్పి వారిచేత పలు బ్యాంకుల్లో 14 కరెంటు ఖాతాలు తెరిపించారు. ఇలా చేసినందుకు వారికి ప్రతీ ఖాతాకు ఐదు వేల రూపాయలను కమీషన్‌గా ముట్టచెప్పా రు. ఇదే సమయంలో రామన్ కృష్ణన్, రవీందర్ రెడ్డిలు తమకు ముందుగానే పరిచయం అయిన బడా సైబర్ నేరగాడి నుంచి ప్రతీ ఖాతాకు 25 వేల రూపాయల క మీషన్ తీసుకున్నారు. ఇదే సమయంలో బండ్లమూడి రవి, సామినేని మాధవరావుల పేరిట వున్న సిం కార్డులు, చెక్ బుక్కులు కూడా తీసుకున్నారు. ఇక దీని తరువా త హైదరాబాద్ వాసి సైబర్ నేరగాడి వలలో చిక్కుకుని పోగొట్టుకున్న 5.27 కోట్ల రూపాయల నగదు బండ్లమూడి రవి, సామినేని మాధవరావులు సమకూర్చిన బ్యాంకు ఖాతాల నుంచి చైనీయులు నిర్వహించే సైబర్ నేరగాళ్ల ఖాతాలకు బదిలీ అయ్యాయి. కాగా బండ్లమూడి రవి, సామినేని మాధవరావులకు చెందిన రెండు కరెంటు ఖాతాల ద్వారా 51 బడా సైబర్ నేరాల తాలూకు నగదు బదిలీ అయినట్లు తేలింది. ఈ క్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు చైనీయులు నిర్వహించే సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చినందుకుగానూ రామన్ కృష్ణన్, రవీందర్ రెడ్డిలతో పాటు వారికి కమీషన్ తీసుకుని కరెంటు బ్యాంకు ఖాతాలు ఇచ్చిన బం డ్లమూడి రవి, సామినేని మాధవరావులను గురువారం అరెస్టు చేశారు. ఈ కేసులో అసలు నేరగాళ్లు విదేశాల్లో వుండడంతో వారు పట్టుబడలేదు. వారి కోసం గాలిస్తు న్నారు. ఇదే సమయంలో రామన్ కృష్ణన్, రవీందర్ రెడ్డిల నుంచి బ్యాంకు ఖాతాలు, సిం కార్డులు తీసుకున్న బడా నేరగాడి కోసం కూడా గాలిస్తున్నారు. కాగా పట్టుబడ్డ నలుగురు లోకల్ ఏజెంట్ల నుంచి 11 చెక్ బుక్కులు, 23 సిం కార్డులు, 10 ఎటిఎం కార్డులు, ఒక స్వైపింగ్ యంత్రం, మూడు లాప్‌టాప్‌లు మరికొన్ని వస్తువుల ను జప్తు చేశారు. ఎసిపి కెవిఎం ప్రసాద్ నేతృత్వంలోని బృందం ఈ నలుగురు లోకల్ ఏజెంట్లను అరెస్టు చేసింది. ఈ తరహా నేరాల పట్ల అన్ని వర్గాల వారు అప్రమ త్తంగా వుండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ కోరారు.

**భారత ప్రభుత్వం**
**కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ**
**టెలికమ్యూనికేషన్స్ విభాగం**
**సంచార భవన్, 20 అశోకా రోడ్, న్యూఢిల్లీ-110001**

**కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ విభాగం, డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌లో మెంబర్ (సర్వీసెస్) యొక్క ఉద్యోగానికి ప్రకటన**

కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ విభాగంలో డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌లో (1) మెంబర్ (సర్వీసెస్) ఉద్యోగానికి పే మెట్రిక్స్‌లో (రూ.225000/-) పే లెవెల్-17లో వేతనం మరియు ఎలోవన్స్ కలిగి ఉన్న దానికి కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వ లేదా కేంద్ర పాలిత ప్రాంతాలు లేదా చట్టబద్ధ సంస్థలు లేదా ప్రజారంగ సంస్థలు లేదా స్వతంత్ర సంస్థలు లేదా గుర్తింపుగల పరిశోధనా సంస్థల అధికారుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ విభాగం, డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్, మెంబర్ (సర్వీసెస్) గ్రూప్-'A' ఉద్యోగ నియామక నిబంధనలు 2024కు అనుగుణంగా నియామకం చేయబడును. అర్హతా నిబంధనలు, అవసరమైన విద్యార్హతలు, అనుభవం, దరఖాస్తు నమూనా వివరాలను వేకన్సీ మెను క్రింద www.dot.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

2 నిర్దేశిత నమూనాలో దరఖాస్తులు విజిలెన్స్ క్లియరెన్స్, ఇంటిగ్రిటీ సర్టిఫికెట్, గత 10 సంవత్సరాలలో గరిష్ట/కనిష్ట పెనాల్టీ విధింపులు వివరించే స్టేట్‌మెంట్‌తోసహా మరియు గత ఐదు (5) సంవత్సరాలకు పూర్తి ACR/APAR డాక్యుమెంట్ల సెట్‌తో సంబంధిత కేడర్ కంట్రోలింగ్ అథారిటీల ద్వారా సెక్రటరీ, (టెలికాం) టెలికమ్యూనికేషన్స్ విభాగం, రూమ్ నం.417, 4వ అంతస్తు, సంచార భవన్, 20 అశోకా రోడ్, న్యూఢిల్లీ-110001, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 45 రోజులలోపుగా అందేటట్లుగా పంపవలెను. అదనంగా దరఖాస్తు యొక్క కాపీని సదరు ముగింపు తేదీకి ముందుగా అందేటట్లుగా ఇ-మెయిల్ sumish.82@gov.in ద్వారా కూడా పంపవలెను.

సం/- (సుమిష్)
భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ
టెలికమ్యూనికేషన్స్ విభాగం
రూమ్ నం.417, 4వ అంతస్తు, సంచార భవన్, అశోకా రోడ్, న్యూఢిల్లీ-110001

CBC 06201/11/0008/2425 టెలి.నం.: 23036210, ఇ-మెయిల్: sumish.82@gov.in

వార్త

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది,
వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.

-ఫ్రాంక్లిన్

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

దేశమంటే సంస్కృతీ, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే గొప్పగా చెప్పుకుంటాం. దానికి సమాజంలో పూజ్యనీయులైన మహిళల మాన, ప్రాణరక్షణ విషయంలో చెప్పుకోదగినగౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా సంక్షేమం అభ్యున్నతి, భద్రత గురించి ఎన్నెన్నో ఉపన్యాసాలు ఇస్తున్నా ఆచరణకు వచ్చేసరికి మాటల్లోనే మిగిలిపోతున్నాయి. చట్టసభల్లో మహిళాబిల్లుకు ఇప్పటికీ మోక్షం రాలేదు. రానురాను మహిళల రక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తానుచేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో మహిళలపై నేరాలు అంతగాపెరుగుతున్నాయి. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. బయటకుచెప్పుకోలేక,అటు పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక,తమలోతాము కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. మెడికల్ విద్యార్థినిపై అత్యంత పాశవికంగా అత్యాచారంచేసి, చంపి దాన్ని ఆత్మహత్యగా బయట ప్రపంచానికి చెప్పేందుకు బెంగాల్ పోలీసులు చేసిన ప్రయత్నాలు దేశ అత్యున్నత న్యాయస్థానంతోసహా దేశం మొత్తం తప్పుపట్టింది. సిబిఐ దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతుండగానే మహారాష్ట్ర లో నర్సరీలో అడుగుపెట్టిన అభంశుభం ఎరుగని పసి వాళ్లను కామంతో కళ్లుమూసుకుపోయిన ఆ పాఠశాలే స్వీపరే లైంగిక దాడికి పాల్పడ్డాడు. మూడు,నాలుగేళ్ల వయస్సు ఉన్న ఇద్దరు బాలికలు మూత్రవిసర్జనకు వెళ్లిన సమయంలో టాయిలెట్ శుభ్రం చేసే వంకతో వారివద్దకు వెళ్లి ఆ కిరాతకుడు ఈ దారుణానికి ఒడిగట్టాడు. ఆ చిన్నారులు తల్లిదండ్రులకు చెప్పడంతో విషయం వెలుగు లోకి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేరు. విషయం తెలిసి వందల సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రు లు, స్థానికులు ఆందోళనకు దిగి పాఠశాలను ధ్వంసం చేయడంతో పాటు రైలుపట్టాలపై బైఠాయించడంతో కేసు నమోదుచేసి నిందితుడిని అదుపులోకితీసుకున్నారు.మొన్న జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో నిందితుడు మృతిచెందాడు. ఇక మొన్న బెంగళూర్‌లో ఒక యువతిని కిరాతకుడు యాభైతొమ్మిది ముక్కలుగా నరికిచంపి ఆమె శరీర భాగాలను ఫ్రిజ్‌లోపెట్టి పరారైన దారుణ సంఘటన యావత్ దేశాన్ని కుదిపివేసింది. పోలీసులు నిందితుడి కొరకు గాలింపులు చేస్తున్న సమయంలో ఆత్మహత్య చేసుకొన్నాడు. దీంతో ఆ కథ ముగిసింది.తాను చేయని తప్పుకు ఆ యువతి భలైంది. ఇలా ఎందరో మహిళల జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోతున్నాయి. వాస్తవంగా నిర్భయ కేసు తర్వాత ఈనేరాలు తగ్గుతాయని భావించినా ఏ మాత్రం తగ్గడం లేదుకదా మరింతగా పెరిగిపోతున్నాయి. మహిళలపైఇలాంటి నేరాలు జరిగినప్పుడల్లా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు హడావుడి చేయడం, చట్టాలు తీసుకు రావడం, నేరస్తులు ఎక్కడున్నా చట్టాల నుంచి తప్పించుకోలేరని,కఠినంగా శిక్షిస్తామని ఈ సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైనచర్యలు చేపడుతున్నట్లు చెప్పడం రివాజుగా మారిపోయింది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈనేరాలు అంతకంతకు పెరుగుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఈ నేరాల్లో శిక్షల శాతం మూడోవంతు కూడా లేకపోవ డం నేరస్తుల్లో భయభక్తులు లేకుండాపోతున్నాయి. దాదాపు మూడోవంతు కేసుల్లో నిందితులు నిర్దోషులుగా బయటకు వస్తున్నారు. చాలా కేసుల్లో దర్యాప్తు అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం, కోర్టుల్లో జరుగుతున్న జాప్యంవల్ల న్యాయస్థానాల ముందు రుజువుకు నోచుకోలేకపోతున్నాయి. ఇక ఇవన్నీ ఒకఎత్తైతే తల్లిదం డ్రుల కంటే ఉన్నతమైన పవిత్రమైన స్థానంలో ఉన్న కొందరు గురువులే ఈ అఘాయిత్యాలకు పాల్పడడం అత్యంత దురదృష్టకరం, ఉపాధ్యాయ వృత్తికే వారు కళంకం తెస్తున్నారు. పిల్లల వ్యక్తిత్వాలకు, సామర్థ్యాలను సానబెట్టి వారి భవిష్యత్‌కు బంగారు బాటలువేసేందుకు శాయాశక్తుల కృషిచేస్తూ, మరవలేని సేవలు చేస్తూ ఎందరో ఉపాధ్యాయులు గుర్తుంపు తెచ్చుకుంటుంటే తులసీ వనంలో గంజాయి మొక్కల్లా కొందరు ఈ ఆకృత్యాలకు పాల్పడడం అత్యంత బాధాకరం. మొన్న ఆమధ్య అనకాపల్లిలో ఒక ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం చేయడానికి ఆ కళాశాలలో పని చేస్తున్న ఒక అసోసియేట్ ప్రొఫెసర్ అసభ్యకర ప్రవర్తనే కారణ మైంది. ఆయన వేధింపులు భరించలేక, బయటకు చెప్పు కోలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఇక కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలో ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడు ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతోఅసభ్యంగా ప్రవర్తించాడని పోలీసులు కేసు నమోదు చేశారు. మధ్యప్రదేశ్‌లో ఓ విద్యార్థినిపై అత్యాచారం చేసినందుకు ఒక ఉపాధ్యాయుడిని అరెస్టు చేశారు. కర్ణాటకలో కలగుర్గి జిల్లాలో ఒక ఉపాధ్యాయుడిని ఇలాంటి నేరంపై జైలుకు పంపారు. పిల్లలకు తల్లిదండ్రులు మొదటి గురువులైతే తర్వాతవారికి మించిన స్థానాన్ని ఉపాధ్యాయులకు దక్కుతుంది. చదువుసంధ్యలు నేర్పడ మేకాదు ఏదిమంచో ఏది చెడోచెప్పాల్సిన గురువులే ఇలాంటి దాష్టికాలకు పాల్పడు తుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమనిచెప్పుకోవాలి? ఇప్పటి కైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలుచేసి చేతులుదులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతమేరకైనా పగ్గాలు వేయగలుగుతాం. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసి నా భారతా వనిలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమోతెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.



జాకబ్ బ్రాడీ

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికీ, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

# ప్రజావాక్కు



### ప్రాణాలకు భద్రత కల్పించండి

నేడు తినే ఆహారంలో కల్తీ, హోటల్స్‌లో కల్తీ ఆహారం, నాణ్యత లేని వస్తువులతో చేసిన వంటలు, అవి తినే ప్రజలు అనారోగ్యంపాలవుతున్నారు. నగరంలో అనేక హోటల్స్‌లో పాచిన కుళ్లిన ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలి. అలాగే ఆస్పత్రులలో కూడా ప్రజల ప్రాణాలకు రక్షణ కరవైంది.ఇటీవలి కాలంలో పిల్లల ఆస్పత్రిలో అగ్నిప్రమాదం జరిగింది. అమాయక పసిపిల్లలు ప్రాణాలుకోల్పోయారు.అమెరికా లాంటిదేశాలలో ఇలాంటి సంఘటనలు జరిగితే అక్కడ చాలా తీవ్రమైన కఠినమైన చర్యలు చేపడతారు. మనదేశంలోని నగరాలలో అనేక ఆస్పత్రులు కనీస సదుపాయాలు, ఫైర్ సేఫ్టీ లేకుండా ఇష్టానుసారంగా నడిపిస్తున్నారు. వాటిని ముందే అధికారులు గుర్తించాలి. వెంటనే చర్యలు చేపట్టాలి.

-సి. నారాయణస్వామి సికింద్రాబాద్

### సంక్షేమ హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమవిద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమహాస్టళ్లను ఏర్పాటు చేసింది.పాలకుల నిర్లక్ష్యం,అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయంగుప్పిట్లోవిద్యార్థులు కాలంవెళ్లదీస్తున్నారు. హాస్టల్లో అపరిశుభ్ర వాతావరణం, నాసిరకం సామగ్రితో విద్యార్థులు తరచూ ఫుడ్‌పాయిజన్‌కు గురవుతున్నారు.ఇప్పటికైనా భావి పౌరులను తీర్చిదిద్దే సంక్షేమ హాస్టళ్లను చక్కదిద్దాలి.

-ఎ.గొనపయ్య, విశాఖపట్నం

### మోసపోతున్న యువత

విదేశాల్లో ఉద్యోగం, రూ.లక్షల్లో సంపాదన అని చెప్పి నిరుద్యోగ యువతను నమ్మించి విదేశీముఠాలకు విక్రయిస్తున్న సంఘటనలు తరచూగా జరుగుతున్నాయి. అంతేకాకుండా చాలా మంది గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల పేరుతో విజిటింగ్ వీసాలపై పంపి మోసం చేస్తున్న ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. అందుకే విదేశాల్లో ఉద్యోగం అంటే ఒకటికి రెండుసార్లు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పద్ధతిగా మాట్లాడం అలవర్చుకోవాలి

ఇతరుల గురించి తేలిగ్గా మాట్లాడటమే అహంకారానికి పరాకాష్ఠ. ఎదుటి వారిని గౌరవించకపోయిన పర్వాలేదు.కాని అపహాస్యం మాత్రం చేయకూడదు. ఎక్కడ అహంకారం ఉంటుందో అక్కడ స్వార్థం తప్పకుండా ఉంటుంది. సమాజంలో మనుషుల మధ్య ఆత్మీయత, అనురాగం, ఆప్యాయత, అనుబంధాలు నిండుగా ఉండాలంటే పరస్పర పలకరింపులు చాలా ముఖ్యం.ఎంత గొప్పవాడైనా ఎంత పెద్దపదవిలో ఉన్నా అహంకారం లేకుండా ఉంటేనే సమాజంలో గుర్తింపు వస్తుంది. అహంకారం వల్ల నష్టాలేకాని, లాభాలు ఉండవని గ్రహించాలి. ఏదిఏమైనా ఒకపద్ధతిగా మాట్లాడటం అలవర్చు కుంటే సమాజంలో మంచి పేరు సంపాదించుకోవచ్చు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గత అయిదు సంవత్సరాలుగా చెరువులు, కుంటలుప్రభుత్వ పెద్దలసహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. మరికొన్ని చోట్ల ఇళ్ల స్థలాలకు కూడా కేటాయింపులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. చెరువులు ఆక్రమణలకు గురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటి వనరులు లేకుండా పోయే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర నీటి కొరత ఎదుర్కోవలసిన దుస్థితి దాపురిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెరువు భూముల సమగ్ర సర్వే చేయించి ఆక్రమణలను తొలగించాలి.అంతేకాకుండా చెరువులకు వర్షపునీరు పారే వాగులు, వంకలను కూడా ఆక్రమణల నుంచి కాపాడాలి.

-జి. రామకృష్ణ, ఏలూరుజిల్లా

### బోగీలను పెంచాలి

నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. దూరప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు.

-బి. రాములు, విజయవాడ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పాలకులు వ్యాపారులైతే ప్రజలు బికారులే

నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. ఈ అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎంతోప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తుసంస్థ పాలకపెద్దలకు పనిముట్టుగా ఉపయోగపడుతున్న ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రజల ఇక్కట్లు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాల్లేవు.

దామెర్ల సాయిబాబ

నిజం గెలిచే మాట వాస్తవమే కావచ్చు. కానీ గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటు. అలాగే కళ్ల ముందు కనిపించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శనీయంగా అనుసరణీ యంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి, ఆశ్రిత పక్షపాతానికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారు కాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరునేతలకున్నా బయటకు కనిపించకుండా చట్టనిబంధనలు అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమనెప్పుడూ వేయికళ్లు నిశితంగాపరిశీలిస్తున్నాయని భయం జంకు ఆనాటి నేతలకు ఉండేవి. ఇపుడా పరిస్థితిలేదు. రాజకీయాలకు ఒక అర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం ఆ వ్యాపారం అని కాదు ఎక్కడ లాభాలుంటే అక్కడ వాలిపోతున్నారు. ఇది రాను రాను పెరిగిపోతుండటం ఆందోళన కలిగించడమే కాదు. ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులవుతారంటారు. ఖచ్చితంగా పాలకులు వ్యాపారంలోకి అడుగిడరాదని ఆనాడే చంద్రగుప్తునికి చాణక్యుడు ఉపదేశించాడు. వ్యాపారస్తులు గీతదాటి ధరలు పెంచో కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ ప్రయత్నాలుచేస్తున్న పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే భాగస్వాములయితే ప్రజల సంగతేమిటనేది ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారాలు చేసేవారు కాదు. తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారంలోకి దిగినట్లు కనిపించరు. వారే కాదు వారి ఆస్థానంలో ఉన్న మంత్రులుకాని సైన్యాధ్యక్షులు కానీ మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించే వారుకాదు. రాజులు పోయారు. రాజ్యాలుపోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులైపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయ విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతి నిధులు రెండుమూడుసార్లు కీలకమైన మంత్రిపదవి ముఖ్య మంత్రిత్వం నిర్వహించినా కేంద్రస్థాయిలో పదవులు నిర్వ హించినా చివరకు తమకంటూ ఏదీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటగట్టుకునిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉన్నారు. జాతీయ స్థాయిలో సర్దార్‌వల్లభాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నందా వంటి మహానుభావులెందరో ఉన్నారు. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ముందుగా చెప్పాల్సింది. టంగుటూరు ప్రకాశం పంతులు దామోదరం సంజీవయ్య లాంటివారు ముందువరుసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతి జిడ్డు అంటకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే దామోదరం సంజీవయ్య కూడా నిరాడంబరతకు నిజాయితీ కి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత కొందరు సీనియర్ నేతలు కర్నూలు జిల్లాలోని కుగ్రామంలో ఉన్న సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో పొయ్యిదగ్గర ఉన్న ఆయన తల్లికి ఆమెకుమారుడు సంజీవయ్య ముఖ్య మంత్రి అయ్యారని సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే "మావాడికి జీతమేమయినా పెరుగుతుందా? ఈ కట్టెల పొయ్యిబాధ తప్పి బొగ్గుపొయ్యి కొనుక్కునే అవకాశం టుందా" అని మాట్లాడటంతో కాంగ్రెస్‌పెద్దలు విస్తుపో యారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి

**ఒక్క మాట**

స్థాయి కాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, గౌతు లచ్చన్న, తెన్నేటి విశ్వనాదం,గొట్టె భూపతి,గుమ్మడి నర్సయ్య లాంటి వారిని ఎందరినో ఉదహరించవచ్చు. కానీ రాను రాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారులను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలు దోపిడీకి గురి కాకుండా కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే వ్యాపారంలోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందోనని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజా ప్రతి నిధులకు కొన్ని నియమనిబంధనలు చట్టంలోరూపొందించారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులోకానీ ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీచేయకముందే వాటన్నింటినీ వదులుకోవాలనే నిబంధనలు విధించారు. ఆ నిబంధనలు నేటికీ కొనసాగుతున్నాయి. కానీ ఇపుడు జరుగుతున్నదేమిటి? నిబంధనల్లోని లొసుగు లను ఆసరాచేసుకుని వ్యాపారాలుచేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే ముందుగా అక్కడ వాలిపో యేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలకపదవుల్లో ఉన్న అధికారులు కూడా ఈ వ్యాపారాల్లో భ్యాములవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా మిత్రులపేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇదీ అదీ అని కాదు. లాభాలను అధికంగా ఉన్న వాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించండి, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి పేరుమోసిన మోటారు వాహనాల డీలర్‌షిప్‌లు రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని చివరకు విద్యా, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వాములవుతున్నారు. ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎవరిదో ప్రజలకు కూడా తెలుసు. ఆనాయకులు కూడా పరోక్షంగా చెప్పుకుంటూనే ఉంటారు. లాభసాటిగా ఉండే ఈ బడా వ్యాపారులైనా పరోక్షంగా ఈ పెద్దలపాత్ర కనిపించక పోదు. వాటితో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేరు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏ కాంట్రాక్టులు చేస్తున్నారో. ఎవరికి మద్యం వ్యాపారం గ్యాస్ ఏజెన్సీలు ఎవరివి? కార్ల డీలర్‌షిప్‌లు ఎవరికి ఉన్నాయి? విద్యా సంస్థలు ఎవరివి? ఎవరిపేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుతున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. అంతెందుకు తెలంగాణాలో చెరువులను,కుంటలను చెరబట్టి అక్రమ నిర్మాణాలు చేసిన రాజకీయపెద్దలెందరో ఉన్నారు. అలాంటి వారి ఆక్రమణలు తొలగించడం అంత సులభం కాదు.అందుకే హైడ్రా రెండు అడుగులు ముందుకు వేస్తే ఒక అడుగు వెనకకు వేస్తున్నది. అంతేకాదు నిరుపేదలకిచ్చే పథకాలకు పొక్క పెట్టి కోట్లు కొట్టేశే రాజకీయ నాయకులు కూడా ఇటీవల పెరిగిపోతున్నారు.ఈ ధోరణి ఇలాగే పెరిగిపోతూ అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే పోటీలో నిలవగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన బడా వ్యాపారులు సైతం వీరితో పోటీ పడలేకపోతున్నారు. వారి అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టకరపరిస్థితులు దాపురించాయి. అధికారంలో ఉన్నవారికి దక్షిణ తాంబూలాలు సమర్పించుకుని వారి "దయ"ను సంపాదించుకుంటే ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఆపార్టీ పరాజయం పాలయితే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులు చుక్కలు చూడాల్సి వస్తుంది. ఈ సంస్కృతి దేశం అంతా విస్తరిస్తున్నది. కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకుని అమెరికా ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనలమేరకు డబ్బులు చెల్లించి ఆదేశ పౌరసత్వం వల్ల కొనసాగిస్తున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారంచేసుకుంటూ స్థిరపడిపోవాలన్న వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా దాదాపు 6.76 లక్షలమంది భారతీయులు మన దేశ పౌరసత్వాన్ని వదులుకుని విదేశాలకు వెళ్లినట్లు ఆమధ్య పార్లమెంటులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. 2017 ప్రాంతంలో అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ఇది కొంతవరకూ తగ్గినా ఇటీవల మళ్లీపెరిగిపోయింది. రెండుదేశాల్లో ఏకకాలంగా పౌరసత్వ హక్కులే ఉండేది మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. నిజాయితీపరులైన అధికారులపరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. ఈ అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎంతోప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తుసంస్థ పాలకపెద్దలకు పనిముట్టుగా ఉపయోగపడుతున్న ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రజల ఇక్కట్లు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాల్లేవు. ●

# యువతకు స్థానికతే ఊతకర్ర

ఒబ్బిని సన్యాసిరావు

ఆయా సందర్భాలని బట్టి రాజకీయులు పరస్పరం మితిమీరి దూషించుకోవడం జరిగినప్పుడు, ఆయా పక్షాలు ఎదుటి పక్షం మీద ఒంటికాలు మీద లేస్తుంటారు భాషని అదుపులో ఉంచుకోమని. ఇక్కడ చెప్పబడిన భాష, వారి వారి ప్రాంత యాసలు, మాండలికాలతో కూడిన వాళ్ల మాతృభాషే. తమ తమ మనసుల్లోని భావాలకి, కోప తాపాలకీ, ఆగ్రహాలకి, అనురాగాలకి, పుట్టు దెప్పులకి అనుగుణంగా ఉపయోగించబడే భాష. అయితే అన్ని విధాలా జీవన సందర్భాలకి అనువుగా, సులువుగా ఉపయోగించబడే మాతృభాషకి అధికారంగా ఇవ్వాల్సిన ప్రాధాన్యతని ఇవ్వడం మాత్రం జరగడం లేదు. ఉద్యోగాలు, విదేశీ చదువులు అన్న సాకు, నెపాలతో ఇంగ్లీష్ కొంగు పట్టుకొని వేలాడుతున్నారు. జాతి అస్తిత్వం, మనుగడ సంస్కృతి మొదలగు జీవన రక్షణలని తాకట్టుపెడుతూ. ఈ మధ్య ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్న ఓ ఎంబిఏ విద్యార్థికి ప్రాంగణ నియామకం జరిగి, స్థిరాస్తిరంగం ఉద్యోగంలో చేరినప్పుడు క్షేత్రస్థాయిలో తెలుగు భాష రాకపోవడంతో నానా ఇబ్బంది పడి ఆ ఉద్యోగాన్ని వదులుకోవడం జరిగింది. ఈ కోవకి చెందిన ఆవేదనతో చాలా మంది విద్యార్థులు సతమతమవుతున్నారు. మచ్చుకి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఈ మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా లేకప్రాంతీయ న్యాయవ్యవస్థ అన్నఅంశంపై న్యూఢిల్లీలో జరిగిన ఓ జాతీయ సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు 73వేల తీర్పులు ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేయబడ్డాయని చెప్పారు. ప్రాంతీయ భాషల్లో న్యాయ విద్య గురించి నొక్కి వక్కాణించారు. అలాగే న్యాయస్థానాల్లోని నియామకాలు ఆయా రాష్ట్రాల పరిధిలో, ఆయా స్థానికతల ఆధారంగా జరగాలన్నారు. అలా జరిగినప్పుడు సరైన,సక్రమమైన న్యాయం అందుతుంది అన్నారు. ఇదంతా ఓ వైపు స్థానికత, స్థానిక భాషలకి ఇవ్వబడుతున్న ప్రాధాన్యతలుగా గుర్తించవచ్చు. అలాగే ఒడిశా రాష్ట్రంలో ఇటీవలే ఓ ఉదంతం జరిగింది. కటక్‌లో ఉన్న ఒక కాలేజీ పేరు మార్చాలని కేంద్ర మంత్రి పూనుకున్నప్పుడు ఆ కాలేజీ పూర్వ విద్యార్థులందరూ ఏక కంఠంతో నిరసించారు పేరు మార్చడానికి వీలు లేదని. ఎందుకంటే సదరు కాలేజీ ఎవరి పేరు మీద ఉందో, ఆ వ్యక్తి తన సేవలతో, ఒడిశా భాషకి ఎనలేని గుర్తింపు, గౌరవం కల్పించి పరిరక్షణకి పాటుపడ్డారని. భాషా రాజకీయాలు కూడా వేడెక్కుతున్నాయి. ఒక భాష మీద ఇంకొక భాష పెత్తనం చెలాయించాలని చూస్తున్నాం. భాష అన్నది కేవలం సమాచార వాహిక మాత్రమే కాదు ఓ జాతి అస్తిత్వం అన్నది మర్చిపోతూ. వివిధ ప్రాంతీయ భాషల పురోగతికి చేస్తున్న ఖర్చుల్లో కూడా వివక్షలు చోటు చేసుకుంటున్నాయి. మాతృభాషల విషయంలో ఐక్యరాజ్యసమితి హెచ్చరికలు (మానసిక పరిణితి, నైతికత, విజ్ఞానవ్యాప్తి మొదలగు అంశాల్లో) పెడచెవిన పెడుతున్నారు.అలాగే సుస్థిర అభివృద్ధిలక్ష్యాన్ని కూడా లెక్క చేయడంలేదు. ప్రపంచీకరణ పురుడు పోసుకున్నది మొదలు అంతా అస్తవ్యస్తమే, అన్నీ అసమానతలే. సరళ జీవితం దారులు కానరావు. భూతాపంతో భూగోళం గందరగోళంగా తయారై మనిషి వినాశనంవైపు మనిషి అడుగులు పడుతున్నాయి. పెద్దన్న రాజ్యంలో త్వరలో జరిగే ఎన్నికలలో అంశాని గమనిస్తే అవస్థ అవగతమవుతుంది. వలసలు, గర్భవిచ్ఛిత్తి, యుద్ధాలు లాంటి అంశాలు తెరపైకి వచ్చాయి. మనిషి మనుగడకే ముప్పు లాంటి అంశాలు ఇవి. వాతావరణ మార్పులు కారణంగా కురిసిన తెలుగు రాష్ట్రాల్లోని అస్తవ్యస్త వర్షాలకి ముంచుకొచ్చిన విపత్తు మన కళ్లముందే ఉంది. తెలంగాణలోని ఏటూరు నాగారం అటవీ ప్రాంతంలోని ఇంచుమించు 300 హెక్టార్లలోని చెట్లు మూకమ్మడిగా కూలిపోయాయి. ఆ సందర్భంలో సర్వే చేపట్టిన సర్వే ఆఫ్ ఇండియా పూర్వ అధికారి వెలిబుచ్చిన సలహా గ్రహించదగ్గది. ఆయన ఏమన్నారంటే వన నష్టం వలన పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతుందని, అందుకు దేశవాళి చెట్లని పెంచమని. ఈ అంశం చాలా ముఖ్యమైనది, గమనించదగ్గది. స్థానికత, ప్రాంతీయత, ప్రకృతిలో కూడా భాగమవుతూ మనిషి పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతాయని. బహుభాషల్లో ప్రావీణ్యం కాద నలేం. కానీ ఏక ధృవ సామ్రాజ్యంగా ఆంగ్ల భాషనే ఆరాధిం చడం అన్నది సరికాదు. ఆంగ్లం అక్షయపాత్ర అసలే కాదు. దీనికి సంబంధించి సరిపడా రుజువులున్నాయి. ప్రతీ భాషా దానికి తగ్గ ప్రతిభా ప్రపత్తులతో వర్ధిల్లుతుందని. సమకాలీన ప్రపంచంలో నైతికత లుప్తమై సర్వ అనర్థాలతో కునారిల్లుతున్నది. దీనికి విరుగుడు స్థానికత. వేల సంవత్సరాల నుంచి పోగుబడిన సాంస్కృతిక సంపద, నైతిక సంపద విజ్ఞాన సంపదలకి నెలవైన ఆయా తల్లి భాషలని పరిరక్షించుకోవ డమే. తల్లి పేగు మమకారం పంచాల్సిందే. స్థానిక భాషలకి, స్థానిక జనుల జీవితాలకి అత్యంత ప్రాధాన్యం ఇచ్చినప్పుడు జగమంతా వర్ధిల్లగలదు. శాంతి నెలకొనగలదు. శాంతి లేక సౌఖ్యం లేదన్నారు కదా! ●

# కొత్త పుంతలు తొక్కుతోన్న సమాచార రంగం

ముద్దం నరసింహా స్వామి

ప్రపంచంలో ఎక్కడ ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో ఈ భూమ్మీద ఉన్న 800 కోట్ల జనాభాలో 90శాతం మందికి తెలిసిపోతుంది. ఈ డిజిటల్ యుగంలో జనజీవితాలతో పెనవేసుకుపోయిన పాత్రికేయ రంగం పెనుమార్పులకు లోనవుతోంది. మారుతున్న కలానికి తగ్గట్టే సమాచార రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. ఎదుగుతున్న తరాల ఆసక్తులకు అనుగుణంగా తనను తాను తీర్చిదిద్దుకుంటోంది. ఈ నేపథ్యంలోనే డిజిటల్ మీడియా ఆవిర్భవించి జన జీవితాల్లో ఒకటిగా నిలిచింది. ఈ కొత్తమీడియా తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రజలకు చురుకుగా, వేగంగా సమాచారాన్ని చేరవేస్తోంది. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ మీడియా ప్రభావం అనూహ్యంగా పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా అభివృద్ధి చెందడంతో సమాచార ప్రసారం వేగవంతం, విస్తృతం అవుతోంది. ఆన్‌లైన్ మీడియా ద్వారా సమాచారాన్ని ఎక్కడి నుండైనా సులభంగా పొందవచ్చు. వార్తలు, విశ్లేషణల, ప్రత్యేక కథనాలు స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, లేదా టాబ్లెట్‌లో కొన్ని నిమిషాల్లోనే అందుబాటులోకి వస్తాయి. ఈ సౌలభ్యం సమాజానికి సమయాన్ని ఆదా చేస్తుంది. అనేక అంశాలపై అవగాహన పెంచుతుంది. ఆన్‌లైన్ మీడియా వేగవంతంగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తుంది. ప్రత్యక్ష ప్రసారాలు,తాజావార్తల అప్‌డేట్‌లు, బ్రేకింగ్ న్యూస్ కేవలం కొన్ని క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు చేరవచ్చు. ఈవేగం సమాజానికి ముఖ్యమైన వార్తలను త్వరగా తెలుసుకోవడంలో సహాయపడుతుంది. ఆన్‌లైన్ మీడియా వేదికలు అనేక రకాలైన సమాచారం అందిస్తాయి. రాజకీయాలు,ఆర్థికవ్యవస్థ, సాంకేతిక విజ్ఞానం, క్రీడలు, సినిమా, ఆరోగ్యం వంటి విభాగాలపై విస్తృత సమాచారం పొందవచ్చు. వినియోగదారులు తమకు కావాల్సిన సమాచారం కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌లు లేదా యాప్‌లను అనుసరించవచ్చు. సమాజంలోని సమస్యలు, ఆందోళనలు, ఇతర ముఖ్యమైన అంశాలపై ఆన్‌లైన్ మీడియా ముఖ్యపాత్ర పోషిస్తుంది. సామాజిక అన్యాయం, ఆరోగ్య సమస్యలు, విద్య, పర్యావరణ అంశాలపై చర్చలకు ఇది వేదికగా ఉంటుంది. ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచేందుకు ఇది ఒక అద్భుతమైన వేదికను అందిస్తుంది. ఆన్‌లైన్ మీడియా పత్రికలు, ముద్రిత పత్రికల అవసరాన్ని తగ్గిస్తుంది. తద్వారా కాగితాలను ఆదా చేస్తుంది. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలుగుతుంది. వృక్ష సంపదను కాపాడవచ్చు.



ముద్రణ, పంపిణీ వంటి ప్రక్రియల తగ్గింపుతో ఖర్చులు తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. ఆన్‌లైన్ మీడియా వినియోగదారుల రుచులు, అభిరుచులకు అనుగుణంగా కంటెంట్ అందిస్తుంది. ప్రతి వ్యక్తి తనకు కావాల్సిన సమాచారం, కంటెంట్‌ను సులభంగా అనుసరించవచ్చు. ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారమ్‌లు వినియోగదారుల అభిరుచులను గుర్తించి, వారికి ప్రత్యేకమైన వార్తలు, కథనాలు అందించడం వల్ల అనుభవం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఆన్‌లైన్ మీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఉన్న ప్రజలకు సమాచారాన్ని చేరవేయవచ్చు. భౌగోళిక పరిమితులు లేకుండా ప్రతి ఒక్కరు వార్తలను, విశ్లేషణలను సులభంగా చూడవచ్చు. ఈ కారణంగా అంతర్జాతీయ సంఘటనలు కూడా క్షణాల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రసారం అవుతాయి. ఆన్‌లైన్ మీడియా వేదికలు, వ్యాపారాలు, మార్కెటింగ్ అవకాశాలను విస్తృతం చేస్తాయి. న్యూస్ వెబ్‌సైట్‌లు, యూప్‌లు, డిజిటల్ ఫ్లాట్‌ఫారమ్‌లు సమాజంలో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. వ్యాపారాలు తమ ఉత్పత్తులను ప్రజలకు చేరవేయడానేఇకి ఆన్‌లైన్ మీడియా వేదికలను సద్వినియోగం చేసుకుంటున్నాయి. ప్రజాస్వామ్యంలో ఆన్‌లైన్ మీడియా వేదికగా సార్వజనిక చర్చలు సజీవంగా జరుగుతున్నాయి. సామాజిక, రాజకీయ అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఈ వేదికలు ముఖ్యమైనవి. ఈ చర్చలు సమాజంలో మార్పులకు కారణమవుతాయి. ఇక్కడ కావాల్సింది ఆన్‌లైన్ మీడియా సంస్థలు స్వీయ నియంత్రణ పాటించడం ముఖ్యం. ఆన్‌లైన్ మాధ్యమాలు నేటి సమాజానికి ఓ అద్భుతమైన వేదికలు. సమాచారాన్ని వేగవంతంగా, సమర్థవంతంగా అందించడంలోదీని పాత్ర చాలా కీలకం. ప్రజలకు స్వేచ్ఛావేదికగా, ఆలోచనలను ప్రోత్సహిస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ఆన్‌లైన్ మీడియా మన జీవితాల్లో అసాధారణమైన ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఎప్పటికప్పుడు వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్, న్యూస్ లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఎప్పటికప్పుడు న్యూస్ వీడియోలు, టెక్ట్స్ న్యూస్, ఫోటోన్యూస్, లైవ్ కవరేజీ చేస్తున్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా తరువాత కొత్త మాధ్యమంగా ఆవిర్భవించి ఆన్‌లైన్ ద్వారా ప్రతిక్షణం ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తున్న డిజిటల్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలి. ●

ముడా కుంభకోణం

# కర్ణాటక సిఎం సిద్దరామయ్యపై లోకాయుక్త కేసు నమోదు



**మైసూరు, సెప్టెంబరు 27:** కర్ణాటక లోకాయుకనత పోలీసులు శుక్రవారం ముఖ్యమంత్రి సిద్దరామయ్య మరికొందరిపై కేసులునమోదు చేసారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని భూముల కేటాయింపు కేసుకు సంబంధించి అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కోర్టు ఉత్తర్వులమేరకు కేసులునమోదుచేసారు. బెంగళూరులోని ప్రత్యేకకోర్టు లోకాయుక్త పోలీఉలు వెంటనే సిద్ధరామయ్యను విచారించాలని ఆదేశించింది. అంతేకాకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఆదేశించింది. ప్రత్యేక కోర్టు న్యాయమూరినత సంతోష్ గజానన్ భట్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతులు ఇవ్వడాన్ని హైకోర్టు కూడా సమర్థించిన వెనువెంటనే ఈపరిణామాలుచోటుచేసుకోవడంతో ఇపుడు కర్ణాటక కాంగ్రెస్‌లో సంక్షోభం నెలకొంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన భార్య బిఎం పార్వతి పేరిట 14 ప్లాట్లను కేటాయించడంలో అనేకఅ వకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రత్యేక కోర్టు లోకాయుక్త పోలీసులను విచారించి నివేదిక ఇవ్వాలని కోరింది. ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ ఈ ఫిర్యాదు చేసారు. సిఆర్‌పిసి 156(3) పరిధిలో దర్యాప్తుచేయాలని శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తూ విచారణచేసి నివేదికను డిసెంబరు 24వ తేదీలోపు ఇవ్వాలని ఆదేశించింది. ఎస్పీ, కర్ణాటక లోకాయుక్త మైసూరు ఎస్పీకి ఈమేరకు కేసునమోదుచేయాలని ఆదేశాలిచ్చింది. సిఆర్‌పిసిలోని 173 సెక్షన్‌కింద కూడా కేసు నమోదుచేసి మూడునెలల్లోపు నివేదిక అంద చేయాలని ఆదేశాలు జారీచేసింది. నేరపూరిత కుట్రకు గాను 120బి, ప్రజాప్రతినిధి చట్టాలను గౌరవించకుండా ఒక వ్యక్తికి నష్టం కలిగించడం కింద సెక్షన్ 166, ప్రభుత్వ ఆస్తుల దుర్వి నియోగం సెక్షన్ 403, నమ్మకాన్ని వమ్ముచేసి నేరపూరిత చర్యలకు పాల్పడటం 406, మోసం చేసి స్థిరాస్థులను కేటాయించడం సెక్షన్ 420, దుర్వినియోగానికిశిక్షించాలని 426, ఫోర్జరీ చేసినందుకు సెక్షన్ 465, మోసంచేసే కుట్రతో ఫోర్జరీ చేసినందుకు సెక్షన్ 468, తప్పుడు విధానాలు సృష్టించడం సెక్షన్ 340, దాడులకు పురిగొల్పడం సెక్షన్ 351, ఇంకా ఐపిసిలోని ఇతర సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. అవినీతినిరోధక చట్టంపరిధిలోనిసెక్షన్ తొమ్మిది, సెక్షన్ 13 కింద కూడా కేసులునమోదు చేయాలని, బినామీ లావాదేవీల చట్టంకింద సెక్షన్ 3, 53, 54 ప్రకారం కర్ణాటక భూ ఆక్రమణల నిషేధచట్టం 2011 ప్రకారం సెక్షన్ 3,4 కింద కూడా కేసులునమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. సిద్ధరామయ్య సతీమణి పార్వతి, బావమరిది మల్లిఖార్జునస్వామి, దేవరాజు, ఇతరులు ఎఫ్ఐఆర్‌లోనిందితులుగా నమోదుచేసారు. దేవరాజు నుంచి మల్లిఖార్జునస్వామి ఈ భూమిని కొనుగోలు చేసి పార్వతికి బహుమతిగా ఇచ్చారు.

# భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందే

## మద్దతు తెలిపిన బ్రిటన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. భద్రతా మండలిలో మరిన్ని దేశాలు ప్రాతినిథ్యం వహించాలని ఈ సందర్భంగా యుకె ప్రధాని కైర్ స్టార్మర్ పేర్కొన్నారు. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీలు శాశ్వత సభ్యదేశాలుగా భద్రతా మండలిలో స్థానం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిథ్యం కల్పించాలి. అలాగే ఎన్నికైన సభ్యులకు ఎక్కువ సీట్లు కేటాయించాలి. భద్రతా మండలిలో తగినన్ని సభ్యదేశాలు లేనంతవరకు ప్రతిపక్ష ప్రయోజనాలకు అనుగుణంగా ముందుకు సాగడం కష్టం. కాబట్టి భద్రతామండలిని మరింత పటిష్టం చేయాలి. అందులో భాగంగా శాశ్వత సభ్యత్వ దేశాల సంఖ్యను పెంచాలి అని స్టార్మర్ పేర్కొన్నారు. ఇక, భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి




అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌లు మద్దతు పలికారు. ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా భద్రతామండలి ఏర్పడి ఏడున్నర దశాబ్దాలు దాటింది. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ శాశ్వత సభ్యదేశాలుగా ఉండగా మిగతావి తాత్కాలిక సభ్యదేశాలుగా రొటేషన్ పద్ధతిపై మారుతున్నాయి. ఇక, భారత్ ఎప్పటి నుంచో శాశ్వత సభ్యత్వానికి పట్టుపడుతోంది. భద్రతా మండలిలోని అయిదింట నాలుగుదేశాలు భారత్‌కు అనుకూలంగా ఉన్నా ఒక్క చైనా మాత్రం మోకాలడ్డుతోంది.



# కార్మిక శక్తిలో మహిళలే ఎక్కువ..

## కేంద్ర కార్మిక మంత్రి మన్సుక్ మాండవీయ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** భారత్‌లో మహిళా కార్మికశక్తి ఏడేళ్లలోనే రెట్టింపు అవుతుందని కేంద్రకార్మికశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ అంచనావేసారు. ఉద్యోగాలు, ఉపాధిరంగంలో మహిళల పాత్ర మరింత క్రియాశీలకం అవుతుందని ఈసందర్భంగా ఆయన చెప్పారు. ఇప్పటికే రెట్టింపు సంఖ్యలో కార్మికలోకంలో మహిళలు భాగస్వాములయ్యారని మరింతగా రెట్టింపు కాగలదని ఆయన అంచనావేసారు. కొన్ని రంగాల్లో కేవలం పురుషులు మాత్రమే పనిచేయాలనే నిబంధన ఉన్న రంగాల్లోకూడా మహిళలు రాణిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ పాలసీలు కార్మికరంగంలో మహిళాశక్తిని గణనీయంగా పెంచేందుకు దోహదంచేస్తున్నాయని ఆయన చెప్పారు. దేశ కార్మికశక్తిలో ఇదొక మౌనవిప్లవం లాంటిదని ఆయన అన్నారు. భారత కార్మికరంగం గతంలో ఎవ్వరూ అంచనావేయలేని విదంగా రూపాంతరం చెందిందని మహిళలు అన్ని రంగాల్లోను రాణిస్తున్నారని చెప్పారు. మహిళలకు అతిపెద్ద కీలక బాధ్యతలు కూడా స్వీకరించే శక్తిసామర్థ్యాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే భారత కార్మిక రంగంలో మహిళలు సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. భారతీయ మహిళలు ఇపుడిపుడే బయటకు వచ్చి కీలక బాధ్యతలు సవాల్‌గా స్వీకరిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కీలక విధానాలే ఇందుకు కారణమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి కొతనత కార్యాచరణల్లోకూడా మహిళలు కీలకంగా ముందుకు వస్తున్నారన్నారు. బిజెపి నాయకురాలు స్మృతి ఇరాని కూడా మహిళల పనిగంటలు, పనివిధానాలపై మాట్లాడారు. వృత్తినైపుణ్యం, శాస్త్రీయ ధృక్పథం, సాంకేతిక సామర్థ్యాలతో రాణిస్తున్నారన్నారు. కొన్ని రంగాల్లో మహిళలు వారానికి 55 గంటలపాటు కూడా పనిచేస్తున్నారన్నారు. పురుషులకంటే మహిళలే ఎక్కువ పనిగంటలు చేస్తున్న రంగాలు కూడా ఉన్నాయని స్మృతి ఇరాని అన్నారు.

# ఢిల్లీలో స్థాయీ సంఘ ఎన్నికల్లో బిజెపి విజయం

## 18వ స్థాయీ సంఘానికి బిజెపి సభ్యుడు సుందర్‌సింగ్ తన్వర్ ఎన్నిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ స్థాయీ సంఘానికిగాను బిజెపి నాయకుడు కౌన్సిలర్ సుందర్‌సింగ్ తన్వర్ నామినేట్ అయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఎన్నికల్లో తన పార్టీ కౌన్సిలర్లు మాత్రమే హాజరయానయరు. తన్వర్‌కు 115 ఓట్లు వచ్చాయి. బిజెపి కౌన్సిలర్లు మొత్తం ఆయనకే ఓటు వేసారు. తన్వార్ విజయంపై ప్రత్యర్థి పార్టీ ఆప్ న్యాయస్థానంలో సవాల్‌చేయాలని భావిస్తున్నా స్థాయీ సంఘాలకే మున్సిపల్ సంఘాల్లో పూర్తిస్థాయిలో అధికారాలుంటాయి. బిజెపి ఇప్పటికే మొత్తం 18 మంది సభ్యుల్లో పది స్థానాలు కైవసంచేసుకుని ఛైర్మన్ స్థానాన్ని నిర్ణయించే స్థానానికి ఎదిగింది. ఆమ్ ఆద్మీపార్టీకి మొత్తం 125 మంది కౌన్సిలర్లు ఉన్నారు. పార్టీకి ఉన్న ప్రధాన బలం ఏంటంటే బిజెపి ఓటర్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేసిన ఎక్కడా లొంగకుండా సంఖ్యాబలంగా తమ పటును కొనసాగించుకోవడం వల్ల ఆప్‌కే ఛైర్మన్ అవకాశాలు ఎక్కువని తెలుస్తోంది. స్థాయీసంఘం నియంత్రణ, పర్యవేక్షణ మొత్తం తమ పరిధిలోకే



తెచ్చుకునే లక్ష్యంతో పార్టీ ముందడుగువేస్తోంది. కాగా ఈ ఓటింగ్‌కు తొమ్మిది మంది కాంగ్రెస్ ఓటర్లు హాజరుకాలేదు. ఆమ్ ఆద్మీపార్టీ గత రాత్రి ఓటింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాత్రి పొద్దుపోయాక నిర్వహించిన ఈప్రత్యేక సమావేశానికి ఆప్ హాజరుకాలేదు. శుక్రవారం ఉదయం మాజీ డిప్యూటి సిఎం మనిష్ సిసోడియా కూడా ఓటింగ్‌ను వ్యతిరేకించారు. అక్రమంగా ఒంటిగంటకు నిర్వహించారని చెప్పారు. అయితే కేవలం మేయర్‌కు మాత్రమే కౌన్సిల్ సమావేశం నిర్వహించే హక్కు ఉందని రాజ్యాంగపరంగా సంక్రమించిన వాటిని కూడా ఇక్కడ లెఫ్టినెంట్ గవర్నర్ హరిస్తున్నారని ఆరోపించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉంటున్నామని, లిఖితపూర్వక చట్టం ఉందని, 72 గంటలముందే నోటీసుతో సమావేశం నిర్వహించాలని ప్రతి కౌన్సిలర్‌కు సమయం ఇవ్వాలని సూచిస్తోందని కేజ్రీవాల్ అన్నారు. మేయర్ ఓబరాయ్ మాట్లాడుతూ ఢిల్లీ మున్సిపల్‌కమిషనర్‌కు లేఖరాసామని ఈరోజు నిర్వహించిన సమావేశం రాజ్యాంగబద్ధం కాదని, అక్రమమని పేర్కొన్నారు. అయితే సక్సేనా మాత్రం ఉన్న చట్టాలన్నింటినీ అతిక్రమించారని ఎంసిడి కమిషనర్ అశ్వినికుమార్‌ను నివేదిక ఇవ్వాలని ఆదేశించారని శుక్రవారం ఉదయం పది గంటలకు లేఖరాసి మేయర్ హాజరుకాని పక్షంలో డిప్యూటిమేయర్ ఎన్నికలను పర్యవేక్షిస్తారని నిర్ణయించారని ఓబరాయ్ లేఖలో వెల్లడించారు. బిజెపికి చెందిన కమల్‌జీత్ షెర్వాత్ వైదొలిగిన తర్వాత ఆస్థానం ఖాళీ కావడంతో స్థాయీ సంఘ పదవికి ఎన్నిక నిర్వహించారు. పశ్చిమఢిల్లీనుంచి ఆమె గత ఏప్రిల్‌లో లోక్‌సభకు ఎన్నికయ్యారు.

# పేద విద్యార్థి కోసం విరాళాలిచ్చిన గ్రామస్తులు

## సమయం మించిపోవడంతో చేజారిన ఐఐటి సీటు

## సుప్రీంకోర్టు తీర్పు కోసం ఎదురుచూపు




**లక్నో, సెప్టెంబర్ 27:** నిరుపేద దళిత కుటుంబంలో పుట్టినా చదువులో సరస్వతీపుత్రుడైన అతుల్‌కుమార్ (18) ఐఐటి సీటు కోసం ఉత్తరప్రదేశ్‌లోని టిటోడా అనే కుగ్రామం మొత్తం ఏకమైంది. అతుల్ ఫీజు చెల్లింపునకు మొదట విరాళాలు పోగుచేసిన ఈ గ్రామం సాంకేతిక కారణాలతో ఆగిన అతడి ఐఐటి ప్రవేశం కేసులో సెప్టెంబర్ 30న సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు కోసం ఆతృతగా ఎదురుచూస్తోంది. అత్యధిక పోటీ ఉండే జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఉత్తీర్ణుడైన అతుల్ ధన్‌బాద్ ఐఐటిలో ఇంజనీరింగ్ చేయాలన్న తన కల నెరవేరబోతుందని సంబర పడ్డాడు. సీటు ఖరారు కోసం ముందస్తుగా రూ.17,500 మొత్తాన్ని కట్టాల్సి వచ్చింది. వస్త్రపరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న తండ్రి రాజేంద్ర నిస్సహాయతను చూసి, టిటోడా గ్రామస్థులు విరాళాలు వేసుకుని ఆ మొత్తం సమకూర్చారు. ఈ లోపు ఫీజు గడువు ముంచుకు వచ్చింది. జూన్ 24 లోపు ఫీజు కట్టాల్సి ఉండగా, చివరిరోజుల్లో సాంకేతిక కారణాలతో ధన్‌బాద్ ఐఐటి ఆన్‌లైన్ పోర్టల్ పనిచేయక అతుల్ ఆ మొత్తాన్ని సకాలంలో కట్టలేకపోయాడు. సీటు వచ్చినట్లే వచ్చి చేజారింది. దీనిపై గ్రామస్తుల అండతో గత మూడు నెలలుగా కింది కోర్టుల్లో న్యాయ పోరాటం చేసిన అతుల్‌కుమార్ చివరి ఆశగా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన దేశ అత్యున్నత న్యాయస్థానం సాధ్యమైనంత వరకు అతుల్‌కు సాయం చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నెల 30న తదుపరి విచారణ ఉంది.

# అయోధ్యలో బయటి ఏజెన్సీల ప్రసాదాలపై నిషేధం

## రామాలయ ప్రధాన అర్చకులు సత్యేంద్రదాస్

**లక్నో, సెప్టెంబరు 27:** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ తయారీలో కల్తీ వివాదం రాజుకున్న నేపథ్యంలో అయోధ్య, ప్రయాగరాజ్, మథుర ప్రాంతాలనుంచి కూడా తీవ్రస్థాయి విమర్శలు చెలరేగుతున్నాయి. ప్రసాదం తయారీ, పంపిణీల్లోకూడా సంస్కరణలు రావాలని వారు సూచించారు. అయోధ్య ప్రధాన అర్చకులు సత్యేంద్రదాస్ మాట్లాడుతూ బయటి ఏజెన్సీలు తయారుచేసేన రపసాదాలను పూర్తిగా నిషేధించాలని కోరారు. దేవాలయాల్లో తయారీలో వినియోగించే స్వచ్ఛమైన నెయ్యి నాణ్యతపైనా ఆయన అనుమానాలు వ్యక్తం చేసారు. ప్రసాదాలన్నీ కూడా మొత్తం ఆలయ అర్చకుల పర్యవేక్షణలోనే తయారు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొవ్వు, జంతుమాంసం నుంచి తయారుచేసిన నెయ్యిని వినియోగించారని టిటిడి దేవదేవుని ప్రసాదాన్ని అపవిత్రం చేసారన్న విమర్శలు ఇపుడు అంతర్జాతీయంగా విమర్శలకు తావిచ్చింది. ఇప్పటికే హిందూ



సంఘాలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కల్తీ వెనుక అంతర్జాతీయ కుట్ర ఉందని అయోధ్య ప్రధాన అర్చకులు అను మానించారు. ప్రసాదాల్లో ఇటువంటి అనుచిత పదార్థాలను కల్తీచేసి పవిత్ర హిందూ దేవాల యాలను అపవిత్రం చేయాలన్న కుట్ర కనిపిస్తోందన్నారు. మధులోని ధర్మరక్ష సంఘ ప్రాచీన కాలంనుంచి వసునతన్న ప్రసాదం తయారీ విధానాన్ని మార్చి వాణిజ్య పరంగా తయారుచేసే మిఠాయిలను మార్చివేసింది. పండ్లు, పూలు ఇతర ప్రకృతి వనరులతో తయారుచేసిన ప్రసాదాలను మాత్రమే వినియోగించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ్ జాతీయ అధ్యక్షుడు సౌరభ్ గౌర్ మాట్లాడుతూ సాంప్రదాయంగా వస్తున్న ప్రాచీన కాలం తయారీ విధానాలనే అనుసరించాలని హిందూ ధార్మిక సంఘాలన్నీ వెల్లడించాయని, స్వచ్ఛమైనసాత్విక ప్రసాదాన్ని మాత్రమే పంపిణీచేయాలని కోరారు. ప్రయాగరాజ్‌లోని సంగం సిటీలో అనేక దేవాలయాలు అలోప్ శాంకరీ దేవి, మడే హనుమాన్, మంకామేశ్వర్ దేవాలయాల్లో ఇప్పటికే భక్తులు తెచ్చే మిఠాయిలు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులను నిషేధించినట్లు వివరించారు. లలితా దేవి మందిరంలోని ముఖ్య అర్చకుడు మూరత్‌మిశ్రా మాట్లాడుతూ భక్తులు కేవలం నారికేళం, పండ్లు, డ్రైఫ్రూట్లు మాత్రమే తీసుకురావాలని విజప్తి చేసారు. విచారణలో స్వచ్ఛత ఉన్నట్లు నిర్ధారణ జరిగేంత వరకూ అలాంటి వాటిని అనుమతించకూడదని అన్నారు. లక్నోలోని మంకా మేశ్వర్ దేవాలయంలో కూడా భక్తులు తెచ్చే బయటిప్రాంత మిఠాయిలను అనుమతిం చడం లేదు. గృహ తయారీ పండ్లతో కూడిన ప్రసాదం మాత్రమే అనుమతిస్తోంది. బడే హనుమాన్ దేవాల యంలో అయితే లడ్డు ప్రసాదం తామే తయారు చేస్తామని వెల్లడించింది.

# మూడు ఎటిఎంలలో చోరీ..

## కంటైనర్, కారు, రూ.60 లక్షల నగదు రికవరీ

**చెన్నై, సెప్టెంబరు 27:** తమిళనాడులోని నమక్కల్ పోలీసులు స్వాధీనం చేసుకున్న కంటైనర్‌ను తనిఖీచేసి విస్తుపోయారు. ఆ కంటైనర్‌లో మూడు ఎటిఎంలు దోపిడీచేసిన సొమ్మును రవాణాచేస్తున్నట్లు తేలింది. సుమారు 12 కిలోమీటర్లమేర ఆ కంటైనర్‌ను వెంటాడి పట్టుకున్నారు. నిందితుల్లో ఒకరు అక్కడికక్కడే కాల్పుల్లో చనిపోగా మరొక నిందితుడికి కాలిలో బుల్లెట్ గాయం అయింది. మొత్తం ఏడుగురుసభ్యుల ముఠా తమిళనాడులోని మూడు ఎటిఎంలలో దొంగిలించిన సొమ్మును రవాణాచేస్తున్నట్లు తేలింది. వీరంతా హర్యానాకు చెందిన గ్యాంగ్‌గా తమిళనాడుపోలీసులు వెల్లడించారు. కంటైనర్ ట్రక్‌లో ఏడుగురు సభ్యులున్నట్లు పోలీసులు గుర్తించారు. వెనుక లతలుపును తెరిచి పోలీసులపై దాడికి దిగినట్లు తేలింది. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒకరు చనిపోగా మరొకరికి తొడలో బుల్లెట్ గాయం తగిలింది. మిగిలిన అందరినీ కూడ ఆపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడినట్లు ఐజిపి సెంథిల్‌కుమార్ తెలిపారు. హర్యానానుంచి వచ్చిన ఏడుగురు సభ్యుల గ్యాంగ్ మూడు ఎటిఎంలను దోపిడీచేసారని వీరంతా కూడా త్రిసూర్‌లోని ఎస్‌బిఐ ఏటిఎంలనే టార్గెట్‌గా లూటీచేసారని, మొత్తం 60 లక్షలు కాజేసినట్లు తేలిందని చెప్పారు. ప్రస్తుతం సొమ్మును లెక్కిస్తున్నారని మొత్తం స్వాధీనంచేసుకున్న సొమ్ము ఎంత ఉందో వివరాలు వెంటనే తెలియజేస్తామన్నారు. తమిళనాడు పోలీసులు చెక్‌చేసేందుకు




యత్నించగా ఈ కంటైనర్ హైవేపై ఆపకుండా దూకుడుగా వెళ్లిందని, ఈక్రమంలో రెండు టూవీలర్లను కూడా ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ గ్యాంగ్‌మొత్తం హర్యానానుంచి వచ్చిందని వీరిని కట్టడిచేసేందుకు ముందు గాలిలోకి కాల్పులు జరిపామని, ఆ తర్వాత కూడా వినకపోవడం పైగా పోలీసులపైనే ఎదురుదాడికి దిగడంతో ఆత్మరక్షణార్థం కాల్పులుజరిపినట్లు పోలీసులు ఐజిపికి వివరించారు. ట్రక్‌లో ఉన్న నంబరుప్లేటు లేని కారును కూడా స్వాధీనంచేసుకున్నారు. ట్రక్కులో ఆయుధాలు, తుపాకులు వంటివి కూడా ఉన్నాయని అన్నింటినీ రికవరీచేసినట్లు ఐజి తెలిపారు,. ఈకారుసాయంతోనే రెక్కి నిర్వహించారు. ఎటిఎంలను బద్దలుకొట్టి తెరిచి కారును తిరిగి కంటైనర్‌లో ఉంచేవారు. అయితే దీనివల్ల సిసిటివికి ఈ కారు చిత్రాలు ఎప్పటికీ లభించని విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. గ్యాస్ కట్టర్లు, ఇతర కట్టర్ల సాయంతో ఎటిఎంలను బద్దలుకొట్టి నగదును దోపిడీ చేయడం వీరికి అలవాటని అన్నారు.



# ఇజ్రాయెల్‌తో సంబంధాలు తెంచుకోమంటున్న ఇరాన్

**టెహ్రాన్, సెప్టెంబర్ 27:** అనేక దేశాలు తమపై ఒత్తిడి చేస్తున్నా, హమాస్‌ని నిర్మూలించేంతవరకు దాడులు ఆగవని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఇరాన్ మద్దతుతో నడుస్తున్న ఉగ్రవాద వర్గాలు గాజా, లెబనాన్‌ల్లో విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఆగని దాడుల ఫలితంగా హెజ్బొల్లా గ్రూప్ ముఖ్యమైన నాయకులను నష్టపోతోంది. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య రాజీకి అమెరికా, ఫ్రాన్స్‌లు చేసిన ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరయింది. ఇజ్రాయెల్‌తో దౌత్యపరంగా ఎటువంటి సంబంధాలు పెట్టుకోవద్దని, వారి దౌత్యవేత్తలను కూడా అనుమతించవద్దని ఇరాన్ ముస్లిం దేశాలకు తెలిపింది. నెతన్యాహు ప్రభుత్వంపై ఆంక్షలు తప్పనిసరి అని ఇరాన్ రక్షణశాఖా మంత్రి బ్రిగేడియర్ జనరల్ అజీజ్ నాసిర్జాదేహ్ స్పష్టం చేశారు. యెమెన్‌కు చెందిన హూతీ చీఫ్ అబ్దుల్ మాలిక్ ఇజ్రాయెల్‌తో ఎటువంటి లొంగుబాటు ఉండకూడదని హెచ్చరించారు. అమెరికా, ఫ్రాన్స్, ఇతర దేశాల 21–రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను గురువారం నెతన్యాహు కొట్టివేశారు. లెబనాన్‌పై తీవ్రంగా దాడిచే యాలని సైన్యాన్ని ఆదేశించారు. "ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానం సరైనదని, మా లక్ష్యాలను సాధించేంతవరకు దాడులు జరపటం ఆపమని చెల్లాచెదురైన ఇజ్రాయెల్ పౌరుల పునరావాసమే మా లక్ష్యం" అని నెతన్యాహు విశదీకరించారు.

# జపాన్ కొత్త ప్రధానిగా మాజీ రక్షణమంత్రి

## వచ్చేవారం ప్రమాణం చేయనున్న షిగెరు ఇషిబా

**టోక్యో, సెప్టెంబరు 27:** జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిద వారసుడిగా మాజీ రక్షణమంత్రి షిగెరు ఇషిబా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి) అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. దీంతో వచ్చే వారం ఇషిబా దేశ 102వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎల్‌డిపి పార్టీ అధ్యక్షుడిగా 2021లో కిషిద ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన మూడేళ్ల పదవీకాలం ఈ నెలతో ముగుస్తుంది. దీంతో పార్టీకి అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. అవినీతి ఆరోపణల దృష్ట్యా కిషిద ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినాయకత్వ పోస్టుకు తొమ్మిది మంది బరిలోకి దిగారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎల్‌డిపి పార్లమెంట్ సభ్యులతోపాటు దాదాపు 10 లక్షల మంది సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. తర్వాత ఓట్ల లెక్కింపు నిర్వహించి ఇషిబా విజయం సాధించినట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రధానమంత్రి కిషిద, ఆయన మంత్రివర్గం వచ్చే నెల 1వ తేదీన రాజీనామా చేయ నుంది. తర్వాత షిగెరు ఇషిబా నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తదుపరి ప్రధానమంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. వచ్చే యేడాది జపాన్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుత ప్రధాని కిషిద.. పార్టీ కార్యక్రమాలకు టికెట్లు విక్రయించి రాజకీయ నిధులను సేకరించి కుంభకోణానికి పాల్పడ్డారని, ఇందులో 80కుపైగా ఎల్‌డిపి సభ్యులు భాగస్వామ్యం ఉందంటూ గతంలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలతో పార్టీలో, ప్రజల్లో ఆయన గ్రాఫ్ పడిపోతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కిషిద తన కేబినెట్‌లో పలువురు మంత్రులను, పార్టీ కార్యనిర్వాహక సభ్యులను పదవుల్లోంచి తొలగించారు. ఆపై రాజకీయ నిధుల నియంత్రణ చట్టాన్ని కఠినతరం చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. అయినా కిషిదకు ప్రజాదరణ క్షీణించడంతో ఈ యేడా ప్రారంభంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైంది. దీంతో వచ్చే సాధారణ



ఎన్నికల్లో కొత్త వారిని ఎన్నికల బరిలో దింపే అవసరం ఎంతో ఉందని ఎల్‌డిపి సభ్యులు ఆయనను కోరినట్లు సమాచారం.

**ఇషిబా నేపథ్యం..** 67 యేళ్ల ఇషిబా కెరీర్ మొదట్లో బ్యాంకింగ్ రంగంలో పనిచేశారు. తన 29 యేళ్ల వయసులో 1986లో తొలిసారిగా పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ప్రభుత్వ విధానాలను బహాటంగానే వ్యతిరేకిస్తూ వార్తల్లో ఉండేవారు. ఈ క్రమంలో కిషద ప్రభుత్వంలో ఆయనను పక్కనబెట్టారు. గత ఎల్‌డిపి ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా సేవలందించారు. పార్టీ అధ్యక్ష పదవికి ఆయన పోటీ పడటం ఇది ఐదోసారి.

# సంక్షోభం ఏదైనా యుద్ధం సమాధానం కాదు..

## వ్యాపారరీత్యా రష్యాకు ఆయుధాలు సరఫరా

## ఇరాన్ వైస్‌ప్రెసిడెంట్ జావేద్ జరీఫ్

**టెహ్రాన్, సెప్టెంబరు 27:** రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య చాలాకాలంగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధంలో వేలాదిమంది మరణించారు. ఈ నేపథ్యంలో రష్యాకు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేస్తుందనే విషయం విదితమే. ఈ క్రమంలో ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ మళ్లీ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అయితే ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదంటూనే రష్యాతో వ్యాపార సంబంధం కొనసాగిస్తున్నామని జరీఫ్ పేర్కొనడం గమనార్హం. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిన అగ్రరాజ్యం అమెరికా మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరిచిపోదు. మేము వ్యాపార, వాణిజ్య సంబంధాలను పెంచుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యా పారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా? అని జరీఫ్ ప్రశ్నించారు. ఇకపై ప్రతిఒక్కరూ తమతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి సమగ్ర ప్రణాళికల నుంచి అమెరికా వైదొల గడంతో



ఏర్పడిన సంక్షోభాన్ని ముగించాలనే దానిపై తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని జరీఫ్ ప్రకటించారు. 2015నాటి ఇరాన్, అమెరికాకు మధ్య జరిగిన అణుఒప్పందాన్ని తోసిరాజని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2018లో ఇరాన్‌పై కఠిన ఆంక్షలు విధించారు. దానివల్ల ఇరాన్ చమురు ఎగుమతులు, బ్యాంకులు, నౌకారవాణా సంస్థలకు నష్టంవాటిల్లింది.

# మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వచ్చే నెల భారత్ రాక

## ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోడీతో చర్చలు

**మాలె, సెప్టెంబరు 27:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయుజ్జు వచ్చే నెల రెండో వారంలో అధికారికంగా భారత్‌లో పర్యటించనున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఉభయ దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన ప్రధాని నరేంద్రమోడీతో చర్చించనున్నట్లుగా ఆ వర్గాలు తెలిపాయి. ఇటీవల రెండు దేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల అనంతరం ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి. ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇతర దేశాధినేతలతోపాటు



ముయిజ్జు హాజరయ్యారు. అక్టోబరు 7–9 తేదీల్లో ఆయన భారత పర్యటనకు రానున్నారని, 8న ప్రధాని మోడీ, ఇతర అధికారులతో చర్చలు జరపనున్నారని సమాచారం.

# వాయుకాలుష్య నియంత్రణ విఫలంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ఢిల్లీలో వాయుకాలుష్య నివారణలో విఫలమైందని సుప్రీంకోర్టు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. పంటల ద్వారా వచ్చే వ్యర్థాలను కాల్చే విషయంలో ఏ కమిటీని ఏర్పాటు చేయలేదని, ఇదివరకు కమిషన్ చెప్పినవి కేవలం గాల్లో మాటలేనని సుప్రీంకోర్టు చురకలు వేసింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నది. సిఏక్యూఎం చట్టం అమలు కావటం లేదు. ఇందుకు కమిటీల ఏర్పాటు ఏది? మీరు తీసుకున్న చర్యలు ఏవి? గతకాలపు మాటలు గాల్లో మాటలు అని సుప్రీంకోర్టు మండిపడింది. ఈ వైఖరి మీకు తగదని పేర్కొన్నది. దీనికి సమాధానంగా వాయుకాలుష్య నియంత్రణకు మూడు ఉపకమిటీలను వేశామని, మూడు నెలలకోసారి కమిటీ సమావేశాలు ఉంటున్నాయని సుప్రీంకోర్టుకు సిఏక్యూఎం ఛైర్ పర్సన్ వివరించారు. అప్పుడప్పుడు జరిగే సమావేశాల వలన ఏం ప్రయోజనం ఉందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇన్ని చర్యలు తీసుకొన్నా కూడా సామర్థ్యలోపానికి కారణం ఏమిటని నిలదీసింది.



# తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి



## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి సిఎంతో పాటు సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్, మైనంపల్లి రోహిత్, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి నివాళులు అర్పించారు.

**కొండా కలను సాకారం చేద్దాం: మహేశ్‌కుమార్‌గౌడ్**

తెలంగాణలోని అణగారిన వర్గాలను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు రూపొందించి ఆచరించి కొండా లక్ష్మణ్ బాపూజీ కలలను సాకారం చేద్దామని టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మహేష్ నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు కొండ బాపూజి తెలంగాణ ప్రజల హక్కుల కోసం దేశంలోని ఇతర అణగారిన ప్రజల హక్కుల కోసం నిత్యం పోరాటంలో ఉండేవాడని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి జ్యోతి ప్రజ్వలన చేసిన బాపూజీ అణగారిణ ప్రజలకు ఆశాదీవంగా వెలుగొందారని కీర్తించారు. బాపూజి అడుగుజాడల్లో నడిచి సమసమాజం నిర్మించాలని ఆయన సూచించారు. అణగారిణ ప్రజలకు ఆయన ఎంతగానో సేవ చేశారని అన్నారు.

## 30 నుంచి ఐసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్

### అక్టోబర్ 4న సీట్ల కేటాయింపు, 5 నుంచి 7 వరకు కాలేజీల్లో చేరాలి

### సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనిన ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించిన ఐసెట్-2024 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను ఈ నెల 30 నుంచి నిర్వహించనున్నారు. ఈ నెల 30న విద్యార్థులు కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సాంకేతిక విద్య శాఖ కమిషనర్, ఐసెట్ అడ్మిషన్ల కన్వీనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. అక్టోబర్ 1, 2 తేదిల్లో విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చుకోవడానికి అవకాశం కల్పించారు. అక్టోబర్ 4న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 4, 5 తేదిల్లో ఆయా కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్‌రిపోర్టింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. సెల్ఫ్ రిపోర్ట్ చేసిన వారు ఆయా కాలేజీల్లో అక్టోబర్ 5 నుంచి 7 వరకు చేరాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం స్పాట్ అడ్మిసన్లకి సంబంధించిన మార్గదర్శకాలను అక్టోబర్ 6న జారీ చేయనున్నట్టు సాంకేతిక విద్య కమిషనర్ ప్రకటించారు.

## ఎడ్‌సెట్ తుదివిడతలో 6,928 మందికి సీట్ల కేటాయింపు

### 30లోపు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా శుక్రవారం తుది విడత సీట్ల కేటాయింపు చేశారు. 9,616 కన్వీనర్ సీట్లకి గానూ .. 6928 సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు నేటి నుంచి ఈ నెల 30 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. తుది విడతలో 11,087 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 6928 మందికి తుది విడతలో సీట్ల కేటాయింపు చేశారు. ఎడ్‌సెట్-2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 31న జారీ చేసి కౌన్సెలింగ్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. మొదటి విడతలో ఆగస్టు 31న సీట్ల కేటాయింపు చేయగా.. ఈ నెల 5 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించారు. మిగిలిన సీట్ల కోసం రెండో విడత, తుది విడత సీట్ల కేటాయింపును శుక్రవారం చేపట్టారు. 6928 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో కన్వీనర్ కోటాలో 14,211 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 16,841 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 9817 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వారిలో 4,841 మంది కాలేజీల్లో చేరినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తెలిపారు. తుది విడతలో 9616 కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉంటే.. వాటి కోసం 11,087 మంది వెబ్ ఆ ప్షన్లు ఇవ్వగా.. వారిలో 6928 మందికి సీట్ల కేటాయింపు చేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల టీచర్లకు ఓటు హక్కు కల్పించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.

సీఈవోని కలిసిన వారిలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి ఉషారాణి, పెన్షనర్స్ అసోసియేషన్ నేత సర్వోత్తం రెడ్డి ఉన్నారు. త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలతోపాటు ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకి ఓటు హక్కు కల్పించాలని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి సీఈవోకి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. సహేతుక కారణాలను కూడా వివరించినట్టు తెలిపారు. ఇదే అంశంపై త్వరలోనే భారత ఎన్నికల అధికారులకి కూడా లేఖ రాయనున్నట్టు ఎమ్మెల్సీ తెలిపారు.

హైస్కూల్స్‌లో పనిచేసే ఉపాధ్యాయులకి ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించి.. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకి కల్పించకపోవడం అన్యాయమన్నారు. వచ్చే ఏడాది మార్చిలో నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీతోపాటు.. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

## ఉచిత చేపపిల్లల పంపిణీకి కోత

### 40 కోట్లకే మత్స్య శాఖ పరిమితం

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణలో ఉచిత చేప పిల్లల పంపిణీకి మత్స్య శాఖ మోకాలడ్డుతోంది. తొలుత నిర్ణయించిన ప్రకారం కాకుండా మళ్లీ పంపిణీ లక్ష్యంలో కోత పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా నీటి వనరుల్లో మొత్తం 85 కోట్ల చేప పిల్లలను వదలాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రంలో ఈ నెల నుండి ఉచిత చేప పిల్లల పంపిణీకి చేపట్టేందుకు చర్యలు చేపట్టిందిఇ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల నీటి వనరుల్లో 86 కోట్ల చేప పిల్లలు, మరో 10 కోట్ల రొయ్య పిల్లలను వదలాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు గాను దాదాపు 114 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సైతం రూపొందించింది. అయితే ఇప్పుడు 50 శాతం మాత్రమే చేప పిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించడంతో మత్స్యకారుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎసిబి వలలో పంచాయతీ కార్యదర్శి షకీల్



పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి షకీల్

**కొండాపూర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏసీబీ అధికారి ఎర్ర వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఓనర్‌షిప్ సర్టిఫికెట్ కోసం అన్సార్ వద్ద గ్రామ పంచాయితీ కార్యదర్శి షకీల్ రూ.7 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. అధికారులు పంచాయితీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేపట్టారు. కార్యాలయంలోకి ఎవరూ రాకుండా బందోబస్తు ఏర్పాటు చేసి విచారిస్తున్నారు. ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## జన్మతః పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కొండాలక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** కొండాలక్ష్మణ్ బాపూజీ జన్మతః పోరాట యోధుడని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతులశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రభుత్వపరంగా నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క తదితరులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించి ప్రసంగించారు. బాపూజీ చిన్నతనంలోనే సామాన్య ప్రజల కోసం, బడుగు బలహీనవర్గాల కోసం, ఉన్నతవర్గాలమీద యుద్ధం ప్రకటించి ఆనాడు తాను సిద్ధాంతాలకు బ్రిటిష్ ప్రభుత్వానికి కావచ్చు, సమకాలీన పెట్టుబడి రంగాలకు కావచ్చు.... ఆయన ఎప్పటికీ కూడా ఎవరి ఎదుట తలవంచలేదు.... పోరాటాలను కొనసాగిస్తూనే తాను నమ్ముకున్న ఆశయాల కోసం చివరిదాకా ధైర్యంగా నిలబడి తెలంగాణ ప్రజలకు రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానుభావుడు.. తెలంగాణ బాపూజీ అని కొనియాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మూడుతరాల ఉద్యమనేత, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతీఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయ పట్టుదల, నీతినిజాయితీకి మారుపేరని, నమ్ముకున్న సిద్ధాంతాల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహాపురుషుడని కొనియాడారు. మలిదశ ఉద్యమంలో హుస్సేన్ సాగర్ సమీపాన ఉన్న జలదృశ్యాన్ని తన ఉద్యమ వేదికగా మార్చారని, గడ్డకట్టే చలిలో ఢిల్లీలో నిరాహారదీక్ష చేసి ఉద్యమకారుల్లో చైతన్యాన్ని నింపారని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత పదేండ్లలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరుగలేదని, ప్రభుత్వ భూములను తాకట్టుపెట్టి వేలకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూబ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుపెట్టి గౌరవించుకున్నామని మంత్రి జూపల్లి గుర్తుచేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ పుట్టుక మరణానికి మధ్య ఏ లక్ష్యం, ఆశయం కోసం కోసం పనిచేశామో అదే ముఖ్యమని, జనం కోసం పుట్టి, జనంకోసం మరణిస్తే జననాయకుడ వుతారని, ఆ కోవకు చెందినవాడే కొండాలక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. అణగారిన వర్గాల గొంతుక కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన తెలంగాణ బాపూజీ అని కొనియాడుతూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, టీజిఎండిసి ఛైర్మన్ అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ జి.నిరం జన్, బిసి సంక్షేమశాఖ కమిషనర్ బాల మాయా దేవి, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, అఖిల భారత పద్మశాలి అధ్యక్షుడు కె.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలపై కబ్జాలను కూల్చాల్సిందే

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

### హైడ్రా పనులపై రాజకీయం వద్దని ప్రతిపక్షాలకు హితవు



మాజీ ఎమ్మెల్యే బక్కనితో ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** సమాజంలో మనుషుల మధ్య ఓర్వలేని తనం ఉంటే ఒంటినిండా రోగాలే వస్తాయని, ఎవరైనా అందుకే సదుద్దేశంతో చేసే పనులను రాజకీయంగా కాకుండా భవిష్యత్ తరాలకు లాభపడే విధంగా సమర్థించాలని, విమర్శలు అనవసరమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సంచలన వ్యాఖ్యలు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్యలు హాజరైన కార్యక్రమంలో రాజకీయాలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలను పక్కనబెట్టి మంచి పనులు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని అభినందించాల్సింది పోయి విమర్శించడం సరికాదని సూచించారు. పాలమూరు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువు, కుంటలను నీటి రంగాలను కాపాడే గొప్ప ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. చెరువు కుంటల్లో ఎవరు ఇండ్లు కట్టుకున్నా అది తప్పేనని, మరి అలాంటి పరిస్థితుల్లో రేపు భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సాగునీటి రంగాలను కాపాడే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దీనిని కొంతమంది రాజకీయంగా ఎందుకు తప్పుపడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. తాను చిన్ననాటి నుండే చెరువు, కుంటలు కబ్జాలు కాకుండా పాటు కాలువల ఆక్రమణలు జరగకుండా ఎంతో కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను పార్టీలపరంగా రాజకీయంగా వేరే అయినప్పటికీ ఇతరులు చేసే మంచి పనిని సమర్థిస్తానని అన్నారు. భవిష్యత్ తరాల కోసం సాగునీటి రంగాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి చర్యలను బక్కని నర్సింహులు సమర్థించారు. మంచి పనులు చేస్తున్నప్పుడు ఓర్వలేని గుణం మంచిది కాదని, అది ఆరోగ్యానికి అంత మంచిది కాదని సూచించారు. గత పది ఏళ్లలో మూసీ నది (ముచుకుంద నది) పరిశుభ్రం చేస్తామని చెప్పిన గత పాలకులు పట్టించుకోలేదని అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేశారు. హైడ్రా పనులు మంచి ఫలితాలను రాబడుతుందని, దీనిపై రాజకీయ ఆరోపణలు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని బక్కని తేల్చి చెప్పారు.

## ప్రజావాణిలో ప్రవాసి ప్రత్యేక కౌంటర్ ప్రారంభం



**హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 27, ప్రభాత వార్త:** తెలంగాణ వ్యాప్తంగా గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రజావాణి కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చారని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జ్యోతిరావుపూలే ప్రజా భవన్‌లో ప్రజావాణి భవన్‌లో ప్రజావాసి ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీయం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో చెప్పినట్లు నాలుగు అంశాలపై నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో మొదటిది తెలంగాణా ప్రభుత్వం పక్షాన ప్రజాభవన్‌లో ప్రవాసి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రం నుండి పెద్దఎత్తున గల్ఫ్ దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్ళారని వారి సమస్యల పరిష్కారానికి తక్షణమేచర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. గల్ఫ్ ప్రమాదంలో చనిపోయిన వారికి 5 లక్షలు ఇవ్వడానికి ఇవనపటికే జీవో జారీ చేయడం జరిగిందన్నారు. వారి పిల్లల చదువలకు ఇబ్బందులు లేకుండా గురుకులాల్లో సీట్లు కల్పించడం జరుగుతుందన్నారు. కార్మికుల కోసంఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్ళేవారికి అక్కడి చట్టాలు తెలియడంలేదన్నారు. కొందరు ప్రజలను మోసం చేస్తూ ఇబ్బందులు పడేలా చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ప్రజావాణిలో అందిన అర్జీలు 365.. అందులో తక్షణ పరిష్కారం 63**

శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలు వెల్లువెత్తాయి. వివిధ అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ప్రజాభవన్‌కు చేరుకుని అర్జీలను అందజేశారు. అర్జీదారులనుంచి ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇన్‌చార్జ్‌డాక్టర్ జి. చిన్నారెడ్డి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. మరికొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం అధికారులకు స్వయంగా ఫోన్‌లు చేసి పరిష్కరించారు. శుక్రవారం ప్రజావాణిలో మొత్తం 365 అర్జీలు రాగా 63 సమస్యలు తక్షణం పరిష్కారమయ్యాయి. మిగతా అర్జీలు సీయం ప్రజావాణి పోర్టల్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపారు. 365 అర్జీలలో రెవెన్యూశాఖకు చెందిన 105 అర్జీలు, విద్యుత్ శాఖ 58, ఎస్సీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ 42, పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ 29, మైనారిటీ శాఖకు చెందిన 26, ప్రవాసీ ప్రజావాణికి 22, ఇతర శాఖలకు చెందిన 83 అర్జీలు ప్రజావాణిలో అందాయి.

## బతుకమ్మకుంటలో నిమజ్జనానికి ఏర్పాటు చేయండి

### బేబీపాండ్లు కట్టి మహిళలకు సౌకర్యం కల్పించండి

### కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి హనుమంతరావు





శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** బతుకమ్మకుంటలో బతుకమ్మల నిమర్జనం చేసేందుకు ఏర్పాటు చేయానలి జిహెచ్‌ఎంసి ఆమ్రపాలిని కలసి వినతిపత్రం అందించామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపి హనుమంతరావు తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ వసతులు లేని చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి బేబిపాండ్స్ ఏర్పాటు చేయాలనికోరారు. కెసిఆర్ ప్రభుత్వం బతుకమ్మ, బతుకమ్మ అని అన్నారు కానీ చెరువులను కాపాడే ప్రయత్నం చేయలేదని విమర్శించారు.

వచ్చే ఏడాది నుంచి చెరువులలో బతుకమ్మలు ఏర్పాటు చేసేలా చూడాలని ఆమ్రపాలికి తెలిపారు. తరతరాలుగా అంబర్‌పేట చెరువులో మహిళలు బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. రానురాను చెరువున అమ్ముకొనే ప్రయత్నంచేశారు. హైడ్రా చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను కూల్చేస్తుందని ఆయన అన్నారు. అంబర్‌పేట, రామాంతాపూర్ దిల్‌సుఖ్ నగర్ బతుకమ్మలు సమీపంలోని చెరువులలో నిరమర్జనంచేసేది అని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆమ్రపాలి సానుకూలంగా ఏర్పాటు చేస్తానని తెలిపారని ఆయన అన్నారు.



## ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యం

### గరవ్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యమవుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. స్వచ్ఛత భాగీదారి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖైరతాబాద్‌లోని ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. ముందుగా ఇందిరా నగర్ కాలనీలో పర్యటించి కాలనీ స్థితిగతులను, పారిశుద్ధ్య నిర్వాహణను పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మన ఇళ్లు, మన బస్తీ, మన గ్రామం, మన రాష్ట్రం, మన దేశం పరిశుభ్రంగా స్వచ్ఛతతో సురక్షితంగా ఉండాలని అన్నారు. మనహక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని, స్వచ్ఛ సురక్షిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్‌ను వినియోగించరాదని, పూర్తిగా నిషేదించినప్పుడే భవిష్యత్ బాగుంటుందన్నారు. మనపని మనం చేసినప్పుడే ప్రభుత్వం మద్దతు లభిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ స్వచ్ఛతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్వయం సేవా పరిశుభ్రత స్వచ్ఛత దేశసేవలో ఒక భాగమన్నారు. సమాజాభివృద్ధికి స్వచ్ఛత కార్యక్రమం అవసరమని, శుభ్రం చేయాల్సిన, శుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత అందరిదని పేర్కొన్నారు. ఇందిరానగర్ కాలనీ సుందరంగా తీర్చిదిద్దితే కాలనీ ప్రజలు సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ..రాజ్‌భవన్‌కు సెక్రటేరియట్‌కు చాలా దగ్గరగా ఉన్న ఈకాలనీని స్వచ్ఛతలో అభివృద్ధి సాధించేలా గవర్నర్ ఇందిరానగర్ దత్తత తీసుకున్నారని తెలిపారు. కాలనీ స్వచ్ఛతతోపాటు కాలనీలోని ప్రతి ఇంటిని అభివృద్ధి చేయాడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గవర్నర్ కార్యాలయం నుంచి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఇందిరానగర్ కాలనీలోని ఇంటింటికి వచ్చి ఏసమస్యలు ఉన్నాయన్నది తెలుసుకుని ,కుటుంబ స్థితిగతులపై వివరాలు సేకరించి ఏవిధంగా అభివృద్ధి చేయవచ్చో ఆదిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుమందు గవర్నర్ అందరితీ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, జోనల్ కమిషనర్ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## డిజిపి కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం డిజిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాంతిభద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ సా వ్వతంత్ర ఉద్యమంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చేసిన పోరాటాన్ని, స్వాతంత్రం అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను మహేష్‌భగవత్ కొనియాడారు. ఇదే సమయంలో 1969 తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం కూడా అద్వితీయమని ఆయన అన్నారు. తెలంగాణ బాగుకోసం, ఇక్కడి ప్రజల హక్కుల కోసం బాపూజీ తుదిశ్వాస విడిచేవరకు తన వంతు కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజి రమణకుమార్‌సహా డిజిపి కార్యాలయంలోని ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ గృహనిర్మాణం పట్టణ స్టాండింగ్ కమిటీ సభ్యుడుగా ఎంపి చామల

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** పార్లమెంట్ గృహనిర్మాణం,పట్టణ వ్యవహారాల స్థాయిసంఘం సభ్యులుగా ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని నియమించారు. రాజ్యసభ నుంచి 10మంది లోక్‌సభ నుంచి 21 మంది ఎంపిలతో కూడిన కమిటిని వేశారని చామల కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ కమిటికి ఆంధ్రప్రదేశ్ ఒంగోలు ఎంపి శ్రీనివాస్‌రెడి చైర్మన్‌గా ఉంటారని వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల కేంద్ర మంత్రిత్వ శాఖ పనితీరు పరిశీలన వ్యవహారాలకు ప్రతినిధిగా చామల కిరణ్‌కుమార్ ఉంటారు.



ధర్నాచౌక్‌ను పరిశీలిస్తున్న బిజెపి నేతలు

## 30న రైతు రుణమాఫీ అమలు సాధన దీక్ష

### బిజెపి శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఎన్.వి.సుభాష్

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఈ నెల 30న బిజెపి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద రైతు రుణమాఫీ అమలు సాధన దీక్ష చేపడుతున్నట్లు బిజెపి శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఎన్.వి.సుభాష్‌లు తెలిపారు. శుక్రవారం వారు పార్టీ నేతలతో కలసి దీక్షా స్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందంటే, మంత్రులు మరికొంతమందికి చేస్తామని చెబుతున్నారన్నారు. వడ్లకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించారని, రైతు భరోసా ఊసే లేదని, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. రైతుల పక్షాన భాజపా చేసే పోరాటానికి రైతులు భారీగా తరలి వచ్చి మద్దతు తెలపాలని కోరారు.



## కొడంగల్‌లో 28వేల మంది విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం

### వయాట్రీస్ రూ.6.4 విరాళం, హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కోసం వయాట్రీస్,హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్‌ల మధ్య ఎంవోయు(ఒప్పందం) కుదిరింది. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఫౌండేషన్ సీఈవో, కౌంతేయ దాస, కంపెనీ అడ్మినిస్ట్రేటీవ్ హెడ్ మిషెల్ డొమినికా ఎంవోయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొడంగల్ నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 28వేల మంది విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం అందుబాటులోకి రానుంది. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా వయాట్రీస్ సంస్థ రూ.6.4 కోట్ల విరాళాన్ని సిఎం రేవంత్‌రెడ్డికి అందించింది.



## తెలుగు రాష్ట్రాలకు నీతాఅంబానీ తరపున రూ.40 కోట్ల విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** రెండు తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రి సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం ప్రకటించింది. రెండు రాష్ట్రాలకు కలిపి రూ.40కోట్ల విరాళం ప్రకటించింది. శుక్రవారం ఉదయం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ రూ.20కోట్లు విరాళం రిలయన్స్ ఫౌండేషన్ అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నీతా అంబానీ తరఫున రిలయన్స్ ఫౌండేసన్ ప్రతినిధులు చెక్‌ను అందజేశారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి కూడా రూ.20కోట్ల విరాళం రిలయ్‌న్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వెళ్లి అందజేశారు. అక్కడ ఏపీ సిఎం నారా చంద్రబాబునాయుడును కలిసి చెక్‌ను అందజేశారు.

## మాంగళ్యషాపింగ్ మాల్‌లో సందడిచేసిన సినీనటి సంయుక్త మీనన్



**హైదరాబాద్, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో మాంగళ్య షాపింగ్ మాల్21వ స్టోర్స్‌ను సినీనటి సంయుక్త మీనన్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించించారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మీనన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్లతో నిత్యనూతన వెరైటీలతో అతిపెద్ద షాపింగ్‌మాల్ నార్సింగి వినియోగదారులకు చేరువలో అతిపెద్ద షాపింగ్‌మాల్ ప్రారంభమైందని అన్నారు. నార్సింగిలో ఈ స్టోర్స్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. పట్టు,ఫ్యాన్సీ, కంచి,ధర్మవరం, ఉప్పాడపట్టు,చీరలతోపాటు అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి అన్నారు. కిడ్స్,ఎత్నిక్‌వేర్‌మెన్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యక్రమాలకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాగళ్య షాపింగ్ మాల్ అని ఆమె వివరించారు. సంయుక్తమీనన్ కిడ్స్,ఎత్నిక్‌వేర్ లేడిస్ జెంట్స్‌కిడ్స అంతా కలియతిరిగి సందడిచేశారు.దసరా షాపింగ్ ఈప్రాంత వాసులు మాంగళ్యలో చేయాలని కోరారు.షాపింగ్ మాల్ డైరెక్టర్లు పిఎన్‌మూర్తి, కాసం నమశ్శివాయ,కాసం మల్లికార్జున్,కాసం కేదారినాథ్, కాసంశివప్రసాద్, పులూరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగురాష్ట్రాలలో 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతుందని ఇప్పటి వరకు 12 స్టోర్లు ప్రారంభించామని తెలిపారు.ఆదివారం మణికొండలో తరువాత కర్నాటకలో మాస్టోర్లు విస్తరిస్తామని తెలిపారు. మా వస్త్రాలను ఆదరిస్తూ మా సంస్థ అభివృద్ధికి దోహదపడుతున్న తెలుగు ప్రజలకు కృతజ్ఞతలని అన్నారు. సొంత మగ్గాలపై మా వస్త్రాలు నేయడం వల్ల వినియోగదారుడికి సరసమైన ధరకు మేలైన వస్త్రాలు అందిస్తున్నామని వారు తెలిపారు.కాసం ఫణి, కాసం సాయికృష్ణ, కాసంధీరజ్ డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్‌కుమార్, కార్తీక్,విశాల్, వరుణ్ పాల్గొన్నారు. అందాల తార సంయుక్త మీనన్ రాకతో యువతి యువకులు పెద్దఎత్తున షాపింగ్‌మాల్‌కు తరలివచ్చారు. అక్కడ పండుగవాతవర్ణం నెలకొంది అభిమానుల కేరింతల మధ్య ఆమె షాపింగ్‌మాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

# సీతారామ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### భూసేకరణలో అలసత్వం వద్దు: నీటిపారుదల మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న టెండర్ల ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియలో అలసత్వం వద్దని, రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. జలసౌధలో



శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆ జిల్లాకు చెందిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన టెక్నికల్ అనుమతుల విషయాలలో అధికారులు కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వాల నుంచి అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులలోనూ వేగం పెంచాలన్నారు. నిర్ణీత గడువు లోపే నిర్మాణాలు పూర్తి కావాలని నొక్కి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు చెందిన పంప్‌హౌజ్‌లు ఆగస్టు 15న ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టన్నెల్,కాలువల నిర్మాణాలు పనుల పురోగతిపై మంత్రులు సమీక్ష చేసి అధికారుల నుంచి లేటెస్ట్ స్టేటస్ వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్‌కుమార్,నాగేందర్‌రావులతో పాటు సీతారామ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి,ఖమ్మం జిల్లా సీఈ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# 15 యేళ్లు దాటితే తుక్కు కిందికే

### కాలుష్య నియంత్రణకు రవాణా శాఖ కొత్త నిబంధన

### రాష్ట్రంలో 20 లక్షలకు పైగా గడువు తీరిన వాహనాలు

**త్వరలో కొత్త రిజిస్టర్డ్ వెహికిల్ స్క్రాప్ పాలసీ**

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణలో గడువు తీరిన వాహనాలకు సంబంధించి కొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. తెలంగాణలో ప్రతీ ఏటా గణనీయంగా పెరుగుతున్న వాహన కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ఈమేరకు రవాణా శాఖ అధికారులు ఇటీవల పలు రాష్ట్రాలలో పర్యటించి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక మేరకు త్వరలో ఈ కొత్త పాలసీ అమలులోకి రానుంది. ఇందులో భాగంగా పదిహేనేళ్ల దాటిన టూ వీలర్లు, ఆటోలు, కార్లను ఇకపై రోడ్లపైకి అనుమతించరాదనీ, వాటిని తుక్కు కింద మార్చాల్సి ఒదేనని నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలో రిజిస్టర్డ్ వెహికిల్ స్క్రాప్ ఫెసిలిటీ పేరుతో కొత్త పాలసీని త్వరలో అమలులోకి తీసుకురానుంది. ఇప్పటికే ఈ పాలసీని అమలు చేస్తున్న మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు. గతంలో కాలం చెల్లిన వాహనాలను తుక్కుగా మార్చేందుకు టెండర్లు ఆహ్వానించగా, టాటా, మహీంద్రా, మరో కంపెనీ ముందుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ కంపెనీలు హైదరాబాద్‌తో పాటు మరో రెండు చోట్ల పాత వెహికిల్స్‌ను స్క్రాప్‌గా మార్చే యూనిట్ల పనులు ప్రారంభించాయి. రాష్ట్రంలో టూ, త్రీ, ఫోర్ వీలర్ల సంఖ్య మొత్తంగా దాదాపు కోటికి పైగానే ఉన్నాయి. కరోనాకు ముందుతో పోలిస్తే ఆ తరువాత రాష్ట్రంలో వ్యక్తిగత వాహనాలు వినియోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వీటిలో సుమారు 20 లక్షలకు పైగానే 15 ఏండ్లు పైబడిన వెహికిల్స్ ఉన్నట్లుగా రవాణా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 10 లక్షలకు పైగా కాలం చెల్లిన వాహనాలు ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం రవాణా శాఖ అధికారికంగా లెక్కలు తీసే పనిలో ఉంది. ఇదిలా ఉండగా, వెహికిల్ స్క్రాప్ పాలసీ ద్వారా కాలుష్య నియంత్రణతో పాటు నేరాలను కూడా భారీగా తగ్గించవచ్చని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కొందరు వాహనదారులు తమ పాత వాహనాలను ఇతరులకు విక్రయించి కొత్తవి కొనుగోలు చేస్తుంటారు.

కానీ, పాత హెహికిల్‌ను కొన్న వారికి రిజిస్ట్రేషన్ చేయరు. దీనివల్ల పాత వాహనాలు మూడు నాలుగు చేతులు మారినప్పటికీ అవి ప్రస్తుతం నడుపుతున్న వారి పేరిట కాకుండా వేరే వాళ్ల పేర్ల మీద ఉంటున్నాయి. ఇలాంటి వాహనాలపై వచ్చి దొంగలు చైన్ స్నాచింగ్‌లు, ఇతర నేరాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి సమయాల్లో ఆ వాహనాల నంబర్ల ఆధారంగా క్రిమినల్స్‌ను పట్టుకోవడం పోలీసు శాఖకు కష్టంగా మారుతోంది. ఆ వాహనాల నంబర్ల ఆధారంగా యజమానుల వద్దకు వెళ్లి పోలీసులు ఆరా తీస్తే తాము ఆ బండ్లను ఎప్పుడో అమ్మేశామనీ, ప్రస్తుతం ఎవరి వద్ద ఉందో కూడా తెలియదని చెబుతున్నారు. కొత్త రిజిస్టర్డ్ స్క్రాప్ పాలసీ అమలులోకి వస్తే 15 ఏండ్లు దాటిన పాత వాహనాలను స్క్రాప్‌కు వేయడం తప్ప ఇతరులకు అమ్మే అవకాశం ఉండదు. ఆ వాహనం తప్పనిసరిగా రవాణా శాఖ అధికారుల రికార్డుల్లో ఉంటుంది. అన్నీ అనుకూలిస్తే ఈ ఏడాది చివరిలోపే కొత్త పాలసీ అమలులోకి రావొచ్చని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, పాత వాహనాలను స్క్రాప్ కింద మార్చడం వల్ల ఆ వాహనాల యజమానులకు కొంత మేలు జరిగేలా కూడా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. పాత వాహనాలను స్క్రాప్‌గా మార్చినప్పుడు వచ్చే ఇనుప తుక్కుకు ఎన్ని కిలోలు వస్తే అంతే మొత్తానికి మార్కెట్ రేటు ప్రకారం ధరను చెల్లించనున్నారు. అలాగే, వెహికిల్ ఓనర్‌కు కూడా సర్టిఫికెట్ అందజేస్తారు. ఆ వాహనదారుడు కొత్త వాహనాన్ని కొనుగోలు చేసే సమయంలో ఈ సర్టిఫికెట్ చూపిస్తే 10 శాతం డిస్కౌంట్ ఇచ్చేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఈ విధంగా కొత్త వాహనాల కొనుగోలుతో ప్రభుత్వానికి కూడా భారీ స్థాయిలో ఆదాయం సమకూరుతుందని రవాణా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జపాన్ కాన్సుల్ జనరల్ టకాహాషి మునియో

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ టకాహాషి మునియో శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రముఖలను కలిశారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నేటి యువతకు ఆదర్శనీయం

### అసెంబ్లీలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళి అర్పించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 27:** స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమ స్పూర్తి ప్రధాత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నేటి యువతకు ఆదర్శనీయం అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయతో పాటు ఎమ్మెల్సీ ఎల్.రమణ,అసెంబ్లీ కార్యదర్శి డా.వి.నరసింహాచార్యులు కూడా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అసెంబ్లీ,మండలి కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తిరుమల పర్యటన రద్దు



### డిక్లరేషన్ వివాదం తలెత్తడంతో నిర్ణయం మార్చుకున్న ఎపి మాజీ సిఎం

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ఎవరైనా హిందూయేతరులు వస్తే ఖచ్చితంగా స్వామివారిపై, హిందు మతంపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి. ఇప్పుడు ఇదే డిక్లరేషన్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తిరుమలకు శుక్రవారం రావలసి ఉన్నా దీనిపై పెద్ద రాద్ధాంతం జరగడంతో ఆయన ఏకంగా తన పర్యటనను రద్దు చేసుకున్నారు. మాజీ ముఖ్య మంత్రిగా ఈ తతంగం ఏమిటని, లడ్డూత యారీలో కల్తీనెయ్యి జంతువుల కొవ్వునూనెతో వాడారనే ఆరోపణల నేపథ్యంలో స్వామివారి దర్శనం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు ఆయన శనివారం ఉదయం స్వామివారి దర్శనం చేసుకోవాల్సి ఉంది. కానీ ఎన్‌డిఏ కూటమి నేతలు డిక్లరేషన్‌పై పట్టుబడటం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై టిటిడికి ఆదేశాలతో జగన్ తిరుమల పర్యటన రద్దు చేసు కున్నారు. జగన్ కారణంగా డిక్లరేషన్ మరో సారి చర్చనీయాంశంగా మారింది.

హిందువులే కాదు, ఏ మతానికి చెందిన వారైనా తిరుమలకు రావ చ్చు. ఏడుకొండలస్వామిని దర్శనం చేసు కోవ చ్చు. అయితే హిందూయేతరులు ఆలయం లోనికి ప్రవేశించే ముందు ఈ డిక్లరేషన్ ఇవ్వాలి. దీనిపై టిటిడి నియమావళి పుస్తకంలో 18వ అధ్యాయం పూర్తిగా ఇదే అంశంపై ఉంది. హిం దూయే తరులు తమ పేరు, చిరునామా రాయాలి. ఆల యంలో దేవుని పేరు రాయాలి. ఈ త తంగంపై జగన్‌ఒకింత అసహనం వ్యక్తం చేయడం, పైగా ఆయన రాకకుముందే తిరుమల, తిరుపతి జిల్లాలో వైసిపి శ్రేణులను పోలీసులు గృహనిర్బంధం చేయడం తెలిసిందే. దీంతో పార్టీ శ్రేణులను ఇబ్బందిపెట్టారనే అం శంతో జగన్ తిరుమలకు రావాల్సింది రద్దుచేసు కున్నారు. వైసిపి అధినేత .మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తిరుమల పర్యటన ఉన్నందున డిక్లరేషన్‌లో సంతకం చేయాల్సిన అవసరం లేదని మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఎందుకు సంతకం చేయాలని కూటమి నేతలను ప్రశ్నించారు.ఈ అంశంపై టిటిడి అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదని ఆయన అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. డిక్లరేషన్‌పై జగన్ ఎందుకు సంతకం పెట్టాలని భూమన ప్రశ్నించార. సంతకం చేయకుండానే ఆలయంలోనికి వెళ్ళి స్వామివారిని దర్శనం చేసుకుంటామని, ఎవరు అడ్డుకుంటారో చూస్తామని అన్నారు. మరోవైపు చివరి క్షణంలో జగన్ తిరుమలకు రావాల్సింది రద్దు చేసుకున్నారు.



సుప్రీం చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్

## ప్రతి కుటుంబానికి స్ఫూర్తినిచ్చే 12త్ ఫెయిల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఐపిఎస్ అధికారి మనోజ్‌కుమార్‌వర్మ జీవిత కథ ఆధారంగా రూపొందించిన సూపర్‌డూపర్‌హిట్ మూవీ 12ఫెయిల్‌ను సుప్రీంకోర్టు సిబ్బందికోసం ప్రత్యేకంగా ప్రదర్శించారు. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఇతర సుప్రీంకోర్టు న్యాయమూర్తులకోసం స్క్రీనింగ్‌చేసిన ఈ సినిమాను సుమారు 600 మందివరకూ వీక్షించారు. న్యాయమూర్తులు, అధికారులతోపాటు వారి కుటుంబసభ్యులు కూడా చూసారు. సినిమా పూర్తయిన తర్వాత చిత్ర నిర్మాత విధువినోద్ చోప్రా, నటులు విక్రాంత్ మాస్సే, మేధా శంకర్‌లతో చంద్రచూడ్‌మాట్లాడారు. ఈ సినిమాను వీక్షించేందుకు వచ్చిన ఐపిఎస్ అధికారిమనోజ్‌కుమార్‌వర్మ, ఆయన భార్య ఐఆర్ఎస్ అధికారి శ్రద్ధాజోషితోకూడా ముచ్చటించారు. 12 ఫెయిల్ సినిమా తన కుటుంబం మొత్తానికి స్ఫూర్తినిచ్చిందని సిజెఐ డివై చంద్రచూడ్ అభినందించారు. మా సుప్రీంకోర్టు సిబ్బంది కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుడిని వారి పిల్లలనుప్రోత్సహించడానికి దేశాన్ని సరికొత్త శిఖరాలవైపు నడిపించేందుకు ఈసినిమా ప్రేరణ ఇస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు చంద్రచూడ్ అన్నారు.

## జగన్‌ను ఎవరు వెళ్లొద్దన్నారు?

### పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు..

**భక్తుల మనోభావాలు దెబ్బతీయకూడదు: ఎపి సిఎం చంద్రబాబు**

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** మత మనోభావాలను రెచ్చగొట్టి లబ్దిపొందాలనే నీచ రాజకీయాలకు దిగిన వారి వ్యవహార సరళిని ప్రజలు గమనిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు.వైకాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను తిరుమల



వెళ్ళ వద్దని ఎవరు చెప్పలేదని స్పష్టం చేసారు. తిరుమల శ్రీహరి దర్శనం ముసుగులో ర్యాలీలు, జనసమీకరణలు చేయొద్దని మాత్రమే తాము చెప్పామన్నారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో చంద్రబాబు ఉద్వేగంతో మాట్లాడుతూ జగన్ తాను తిరుమల వెళ్తానంటే నోటీసులు ఇచ్చారని,కార్యక్రమాన్ని నిలుపుదల చేసారని ఆరోపిస్తున్నారన్నారు.అదంతా పచ్చి అబద్ధమ న్నారు.జగన్‌కు ఏమైనా నోటీసులు పోలీసులు ఇచ్చారా ? అని ప్రశ్నించారు.జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే మీడియాకు చూపించాలని డిమాండ్ చేసారు.అబద్దాలు ప్రచారం చేస్తూ, ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని ఆగ్ర హం వ్యక్తం చేసారు.ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో చోటు చేసుకున్న అవాంచనీయ పరిణామాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు. దీంతో భక్తులు ఆందోళనలో ఉన్నారన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకూడదనే ఉద్దేశంతో తిరుపతిలో సెక్షన్ 30ని అమలు చేస్తున్నారన్నారు. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు,ఆచారాలు ఉంటాయి. తిరుమలకు వెళ్ళాంటే ఎవరైనా ఆచారాలు, నియమాలు పాటించాల్సి ఒదేనన్నారు.ఆచారాలు పాటించకపోతతే భక్తులు మనోభావాలు దెబ్బతిం టాయన్నారు. భక్తులు పవిత్రంగా భావించే క్షేత్రాన్ని రక్షిం చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఇతర మతాలను గౌరవించాలన్నారు. సొంత మతాన్ని ఆచరించాలన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీని ప్రపంచ వ్యాప్తంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి, వారికి తిరిగి భరోసా ఇవ్వాల న్నారు. ఆలయ సంప్రోక్షణ అందుకే జరగాల న్నారు.తిరుపతి ప్రసాదం కల్తీ అంశంపై సిట్ ఏర్పాటయింది.వాస్తవాలు వెలుగు లోకి వస్తా యన్నారు. దేవుడితో ఆటలాడాలకున్న వారికి గట్టిగానే ఆయన శిక్షిస్తారని వ్యాఖ్యానించారు.

# హైటెక్ సిటీలో హెచ్‌సిఎల్ త్వరలో కొత్త క్యాంపస్

### అదనంగా 5వేల ఇంజినీర్లకు ఉద్యోగాల కల్పన

### స్కిల్ యూనివర్సిటీలో హెచ్‌సిఎల్ భాగస్వామ్యం

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన టెక్నాలజీస్ చైర్‌పర్సన్ రోష్నినాడర్ మల్హోత్రా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 27:** హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో హెచ్‌సిఎల్ త్వరలో కొత్త క్యాంపస్ ప్రారంభిస్తోంది. ఇందులో అదనంగా 5వేల మంది ఇంజనీర్లకు ఉద్యోగాలను కల్పించనుంది. శుక్రవారం సచివాలయంలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్ రోష్నినాడర్ మల్హోత్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న విద్య,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణతో పాటు,విద్యా వనరులను విస్తరించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో హెచ్‌సిఎల్ భాగస్వామ్యం ఉండాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది యువకులకు ప్రయోజనం చేకూర్చే నైపుణ్యాభివృద్ధికి హెచ్‌సిఎల్‌తో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే ఉపాధి అవకాశాల కల్పనకు హెచ్‌సిఎల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. హెచ్‌సిఎల్‌కు రాష్ట్ర ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని అన్నారు. హెచ్‌సిఎల్ వ్యూహాత్మక భాగస్వామ్యం యువతకు ఉద్యోగాలను కల్పించటంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో యువతకు నైపుణ్యాలను నేర్పించి సాధికారత కల్పించేందుకు చేపట్టే కార్యాక్రమాల్లో తమ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని రోష్నినాడార్ అన్నారు. ఉపాధి అవకాశాలతో పాటు సాంకేతిక సామర్థ్యాలను హెసిఎల్ జియువిఐ పెంపొందిస్తుందని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వంతో తమ కంపెనీ భాగస్వామ్యం పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి అభ్యాసకులకు సాధికారత కల్పిస్తుందని అన్నారు. ఔత్సాహిక సాంకేతిక నిపుణులను తయారు చేస్తుందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీతో పాటు హెచ్‌సిఎల్ విద్యా కార్యక్రమాలను తెలంగాణలో ఉన్న ఇతర విశ్వవిద్యాలయాలకు విస్తరించే ప్రణాళికలు, దీంతో ఎక్కువ మంది లబ్ది పొందుతారనే ఆలోచనలను కూడా ఈ సమావేశంలో పంచుకున్నారు. హెచ్‌సిఎల్ రెండేండ్ల కిందట తమ నైపుణ్య విభాగం జియువిఐని ప్రారంభించింది. దీంతో దేశీయ భాషల్లో సాంకేతిక కోర్సులను అందిస్తోంది. ప్రధానంగా సాంకేతిక విద్యలో భాషా అవరోధాలు తొలిగించేందుకు కృషి చేస్తోంది.

## హైడ్రా భయంతో ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

**హైదరాబాద్ సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** హైడ్రా భయంతో ఒక మహిళ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం నగరంలో చోటుచేసుకుంది. కూకట్‌పల్లి రామా లయం సమీపంలో యాదవబస్తీకి చెందిన గుర్రంపల్లి బుచ్చమ్మ(56) ఇంటిలోని కిటికీకి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా ఉన్నతాధికారులు స్థానికంగా ఉన్న నల్లచెరువు పరిధిలో పలు ఇండ్లను, షెడ్లను అక్రమంగా నిర్మించారంటూ కూల్చివేసిన సంగతి తెలిసిందే. అయితే వాటికి ఎదురుగానే ఉన్న తన రెండు ఇండ్లను కూల్చివేస్తారనే భయంతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.



బుచ్చమ్మ (ఫైల్)

# 'శ్రీశ్రీశ్రీ రాజావారు' టీజర్ రిలీజ్



మ్యాడ్, ఆయ్ చిత్రాలతో వరుస బ్లాక్ బస్టర్స్ అందుకున్న యంగ్ ప్రామిసింగ్ హీరో నార్నే నితిన్, శతమానం భవతి సినిమాతో టాలీవుడ్‌కు నేషనల్ అవార్డ్ అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ సతీష్ వేగేశ్న. శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై గుర్తుందా శీతాకాలం వంటి సక్సెస్ ఫుల్ సినిమా చేసిన ప్యాషనేట్ ప్రొడ్యూసర్ చింతపల్లి రామారావు బ్లాక్ బస్టర్ కాంబోలో వస్తున్న క్రేజీ మూవీ శ్రీశ్రీశ్రీ రాజావారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో సంపద హీరోయిన్‌గా నటిస్తోంది. దసరా పండుగకు శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వంశీ పైడిపల్లి మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ రాజావారు టీజర్ చూశాను చాలా బాగుంది. ప్రేమను ఎలక్షన్స్‌తో పోలుస్తూ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. దర్శకుడు సతీష్ వేగేశ్న గతంలో శతమానం భవతి సినిమాతో నేషనల్ అవార్డ్ గెలుచుకున్నారు. ఈ సినిమా టీజర్ చూస్తే ఆయన ఫ్లేవర్‌లోనే మూవీ ఉంటుందని తెలుస్తోంది. మంచి లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది. నార్నే నితిన్ నాకు ఎన్టీఆర్ మ్యారేజ్ టైమ్ నుంచి తెలుసు. మ్యాడ్, ఆయ్ సినిమాలతో ప్రామిసింగ్ హీరోగా ఎదుగుతున్నాడు. ఆయనకు శ్రీశ్రీశ్రీ రాజావారు మరో బ్లాక్ బస్టర్ హిట్ ఇస్తుందని నమ్ముతున్నాను. నార్నే నితిన్‌ను మాసీగా ప్రజెంట్ చేశారు సతీష్ వేగేశ్న. రామారావు ఎప్పటి నుంచో ఈ మూవీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఆయనకు ఈసినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా టీజర్‌ను నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఆయన మా టీమ్‌కు తన బెస్ట్ విశేష్ అందించినందుకు థ్యాంక్స్ చెబుతున్నాం. మ్యాడ్, ఆయ్ సినిమాల తర్వాత యంగ్ టాలెంటెడ్ హీరో నార్నే నితిన్‌కు మా శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా హ్యాట్రిక్ హిట్ కాబోతోంది. శతమానం భవతి సినిమాతోనేషనల్ అవార్డ్ గెలుచుకున్న దర్శకులు సతీష్ వేగేశ్న మరోసారి మంచి లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రూపొందించారు. శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమాను హై బడ్జెట్‌తో క్వాలిటీలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. దసరాకు మా మూవీని థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం.

# 'చిట్టి పొట్టి' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా చిట్టి పొట్టి. ఈ చిత్రాన్ని భాస్కర గ్రూప్ ఆఫ్ మీడియాపై భాస్కర్ యాదవ్ దాసరి నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. సిస్టర్ సెంటిమెంట్‌తో ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన చిట్టి పొట్టి సినిమా అక్టోబర్ 3న గ్రాండ్ థియేటరికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా వచ్చిన డా.కేర్ గ్రూప్ ఛైర్మన్ ఏఎం రెడ్డి మాట్లాడుతూ, చిట్టిపొట్టి సినిమాను ప్రతి అంశంలో జాగ్రత్తలు తీసుకుని క్వాలిటీగా మూవీని రూపొందించారు భాస్కర్. మంచి కంటెంట్‌తో పాటు పాటలు, నటీనటుల సెలెక్షన్ అన్నీ బాగున్నాయి. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్ముతున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నాం అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ వెంకట్ మాట్లాడుతూ, చిట్టి పొట్టి సినిమా పాటలకు మంచి స్పందన వస్తోంది. మా డైరెక్టర్ భాస్కర్ ఎంతో అభిరుచితో పాటలు చేయించుకున్నారు. మూవీ లిరిక్స్ కుదిరాయి. మా మూవీ అల్బమ్ ఎంత హిట్ అయ్యిందో సినిమా కూడా అంతే సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ కస్వి మాట్లాడుతూ, మా చిట్టి పొట్టి సినిమా ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. అక్టోబర్ 3న మా సినిమా థియేటర్స్‌లోకి వస్తోంది. బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్‌తో మంచి ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సినిమా ఉంటుంది. హీరోయిన్ పవిత్ర మాట్లాడుతూ, చిట్టి పొట్టి సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ ప్రొడ్యూసర్ భాస్కర్‌కి థ్యాంక్స్. కస్వి, రామ్‌తో కలిసి నటించడం మంచి ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది. మేమంతా ఫ్యామిలీలా మారిపోయాం. చిట్టి పొట్టి సినిమాను మీరంతా తప్పకుండా థియేటర్‌లో చూస్తారని ఆశిస్తున్నా అన్నారు. దర్శక నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి మాట్లాడుతూ, మా చిట్టి పొట్టి సినిమా పాటలకు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కూడా బాగుందనే ప్రశంసలు దక్కుతున్నాయి. అన్నా చెల్లెలు మధ్య అనుబంధం నేపథ్యంలో మంచి ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందించాను. ప్రతి ఒక్క కుటుంబంలో అన్నా చెల్లి ఉంటారు. వాళ్లందరికీ కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుంది. మూడు తరాలలో ఒక ఆడపిల్ల ముందు చెల్లెలిగా, తర్వాత మేనత్తగా, ఆఖరికి బామ్మగా మారే జర్నీలో ఆమె భావోద్వేగాలు, ప్రేమ, కష్టాలను ఈ సినిమాలో చూపించబోతున్నాం. అలాగే ఇప్పుడున్న సోషల్ మీడియా ఒక ఆడపిల్లపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది. ఆ సందర్భంలో అన్న తన చెల్లిని ఎలా ప్రొటెక్ట్ చసుకుంటాడు అనేది మీ అందరికీ నచ్చుతుంది. మా చిన్న సినిమాను మీడియా బాగా సపోర్ట్ చేస్తోంది. అక్టోబర్ 3న చిట్టి పొట్టి సినిమాను థియేటర్స్‌లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరో రామ్ మిట్టకంటి మాట్లాడుతూ, ఫ్యామిలీ అంతా కలిసి ఉంటే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో దర్శకుడు రాజమౌళి ఫ్యామిలీ నిరూపించింది. చిట్టిపొట్టి సినిమాలో నటించిన తర్వాత నాకు ఒక సోదరి ఉంటే బాగుండును అనిపించింది. ఒక మంచి ప్రయత్నం చేశాం. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది. నా సోదరిగా పవిత్ర బాగా నటించింది అన్నారు.



# 'రోటి కపడా రొమాన్స్' వాయిదా

హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 4న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. అయితే అనివార్య కారణాల వల్ల ఈ చిత్రం విడుదల వాయిదా పడింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ఉంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. కొన్ని అనివార్య కారణాల వల్ల చిత్ర విడుదలను వాయిదా వేశాం. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తాం అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశంతో ఇలాంటి ఓ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్‌అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్‌లేదు. తప్పకుండా హిట్‌కొడుతున్నాం. అయితే ఏది ఏరేంజ్‌అనేది ఆడియన్స్ చేతిలో ఉంది. ఇదొక ఎమోషన్‌లో రైడ్.లవ్,ఎమోషన్ ఉంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో ఉంటాయి అన్నారు.



# కామెడీ థ్రిల్లర్ 'జిగేల్' టీజర్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి లాంచ్ చేసిన త్రిగుణ, మేఘా చౌదరి, మల్లి యేలూరి, డా.వై. జగన్ మోహన్, కామెడీ థ్రిల్లర్ జిగేల్ టీజర్. త్రిగుణ, మేఘా చౌదరి లీడ్ రోల్స్‌లో రూపొందుతున్న కామెడీ థ్రిల్లర్ జిగేల్. మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా.వైజగన్ మోహన్, నాగార్జున అల్లం టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ మూవీ ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. త్రిగుణను లాకర్ టెక్నిషియన్‌గా పరిచయం చేస్తూ మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. హీరో క్యారెక్టరైజేషన్ హిలేరియస్ అండ్ ఎంటర్‌టైనింగా ఉంది. త్రిగుణ, మేఘా చౌదరిల లవ్ ట్రాక్ బ్యూటీఫుల్‌గా ఉంది. ఇరవై యేళ్లుగా ఎలా తెరవాలో తెలియని ఓ లాకర్‌ని ప్రజెంట్ చేస్తూ వచ్చిన సీక్వెన్స్ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది. త్రిగుణ చాలా ఎనర్జిటిక్‌గా కనిపించారు. మేఘా చౌదరి తన స్క్రీన్ ప్రజెన్స్‌తో ఆకట్టుకుంది. టీజర్‌లో సాయాజీ షిండే, పోసాని పాత్రలు అలరించాయి. దర్శకుడు కామెడీతో పాటు మంచి థ్రిల్ ఉండే ఎంగేజింగ్ కాన్సెప్ట్‌తో ఈ సినిమాని రూపొందించారని టీజర్‌చూస్తే అర్థమవుతోంది. టీజర్‌లో టెక్నికల్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో ఉన్నాను. మొత్తానికి టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ప్రముఖ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. కోటగిరీ వెంకటేశ్వరరావు ఎడిటర్ కాగా ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డివొపిగా పని చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటీనటులు: త్రిగున్, మేఘచౌదరి, షియజి షిండే, పోసాని కృష్ణమురళి, రఘుబాబు, పృథ్వీ రాజ్, మధు నందన్, ముక్కు అవినాశ్, మేక రామకృష్ణ, నళిని, జయ వాణి, అశోక్, గడ్డం నవీన్, చందన. టెక్నికల్ టీం: ప్రొడ్యూసర్స్: డా.వై.జగన మోహన్, నాగార్జున అల్లం. డైరెక్టర్: మల్లి యేలూరి, స్టోరీ-స్క్రీన్ ప్లే: నాగార్జునఅల్లం. మ్యూజిక్ డైరెక్టర్: ఆనంద్ మంత్ర, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వర రావు, డ్యాన్స్/కొరియోగ్రఫీ: చంద్ర కిరణ్; ఫైట్స్/స్టంట్స్: డ్రాగన్‌ప్రకాష్, మల్లి. చీఫ్ అసోసియేట్ డైరెక్టర్: నెప్పలి మురళీ కృష్ణ. అసోసియేషన్ డైరెక్టర్స్: అదృష్ణ దీపక్, కంచర్ల నవీన్ కుమార్, తేజ శ్రీ దుర్గ సాయి కృష్ణ, ఏలూరి. అసోసియేట్ కెమెరామెన్స్: గుత్తుల వేంకటేశ్వర రావు, కర్ర నాగబాబు. లిరిక్స్: భాస్కర భట్ల, ఆనంద్ మంత్ర. సింగర్స్: యజిన్ నిసార్, హారిక నారాయణ్ సిందూజ శ్రీనివాస్. కాస్ట్యూమ్స్: ఏడుకొండలు. మేకప్: రాఘవ: ప్రొడక్షన్ కంట్రోలర్: బాలాజీ శ్రీను. కారెడ్ల ప్రొడక్షన్ మేనేజర్: కోటేశ్.



# హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు

జెమినీ టీవీ యాంకర్‌గా చేసి, నిన్ను చూస్తూ సినిమాతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హేమలత రెడ్డి నేడు గ్లామన్ ఇండియా 2024 అవార్డు- బెస్ట్ టాలెంట్, బెస్ట్ ఫోటోజెనిక్ ఉప శీర్షికలు మీద అవార్డు అందుకున్నారు. కిరీటం గెలిచిన తర్వాత హేమలత రెడ్డి తన గ్లోరీ కిరీటంతో అంతర్జాతీయ షూట్ చేశారు. గ్లామస్ డైరెక్టర్ మన్ దువా కూడా అక్కడ ఉత్సాహంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. తర్వాత హేమలత రెడ్డి మన్ దువా మేడమ్‌తో కలిసి బటుకేశవరా ఆలయాన్ని సందర్శించారు. ఈ నెల 28న తిరిగి హైదరాబాద్‌కి వస్తున్నారు. హేమలత రెడ్డి మలేషియాలో గ్లామన్ మిసెస్ ఇండియా 2024గా టైటిల్ పొందారు. ఆమె మన దేశానికి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రానికి గర్వపడేలా చేసిందని మేము సంతోషంగా ప్రకటించాము. ఆడియన్స్ ఇచ్చిన తర్వాత ఇది ఒక సంవత్సరం సుదీర్ఘ ప్రయాణం, అందాల పోటీల గ్రామర్‌లు ఉన్నారు. వారు ఆమెకు బాగా శిక్షణ ఇచ్చారు. ఆమె విశ్వాసాన్ని పెంచారు. తెలుగు ఇండస్ట్రీ నటి కావడంతో అన్ని ప్రయత్నాలు, తయారీ తర్వాత ఆమె గ్లామన్ మిసెస్ ఇండియా 2024 టైటిల్ విజేతగా నిలిచింది. అలాగే ఆమెకు 2ఉపశీర్షికలు కూడా లభించాయి. ఆమె గ్లామన్ మిసెస్ ఇండియా 2024 యొక్క ముఖమని మేము ప్రకటించాలనుకుంటున్నాము.






# 'వైభవం' నుంచి ఫస్ట్ సాంగ్

రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై నూతన తారాగణంతో తెరకెక్కుతున్న ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్ 'వైభవం'. యువ ప్రతిభాశాలి సాత్విక్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంలోని పల్లె వీధుల్లోన పాతను విడుదల చేశారు. రుత్విక్-ఇక్రా ఇద్రిసి జంటగా నటిస్తున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. చిన్ననాటి జ్ఞాపకాలను, తల్లిదండ్రుల ప్రేమను, స్వచ్ఛమైన స్నేహాన్ని, పల్లె వైభవాన్ని గుర్తు చేసే ఈ పాటకు దర్శకుడు సాత్విక్ స్వయంగా సాహిత్యాన్ని, బాణీలను సమకూర్చగా, రితేష్ జి రావు ఆలపించారు. త్వరలోనే ఈ చిత్రం ఫస్ట్ కాపీ సిద్ధమవుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని దర్శక నిర్మాతలు తెలిపారు.



# 'తల్లి మనసు' షూటింగ్ పూర్తి

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'తల్లి మనసు'. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ దీని ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, సన్నివేశాలకు అనుగుణంగా హైదరాబాద్‌లోని వివిధ లొకేషన్స్‌లో టాకీ, క్లైమాక్స్, పాటలతో సహా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తి చేశాం. సినిమా ప్రారంభోత్సవం రోజున ఏదైతే సింగిల్ షెడ్యూల్‌లో ఈ చిత్రం చిత్రీకరణను పూర్తి చేస్తామని చెప్పామో, అందుకు తగ్గట్టు సింగిల్ షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేశాం. మంచి కథ, కథనాలు ఈ చిత్రానికి ప్రధాన బలమైతే, అందుకు సరిపోయే ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు మరో బలం. మనసును కట్టిపడేసే అద్భుత చిత్రంగా దీనికి మలిచాం. మా నాన్న పర్యవేక్షణలో దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారు. మేము అనుకున్నట్టే చాలా బాగా వచ్చింది. తొలి ప్రయత్నంలోనే ఒక మంచి సినిమా తీసినందుకు ఆనందంగా ఉంది. షూటింగ్ సకాలంలో పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి అని చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, ఓ మంచి చిత్రాన్ని ప్రేక్షకులకు అందించాలన్న తపనతో మాఅబ్బాయి నిర్మాతగా చేస్తున్నచిత్రమిది. వాస్తవిక జీవితానికి అద్దంపట్టేవిధంగా ఉంటుంది. అందుకే నా వైపు నుంచి మా అబ్బాయి నిర్మాతగా తీసేందుకు ప్రోత్సహించాను అనిఅన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓమధ్య తరగతి తల్లిచుట్టూ తిరిగే కుటుంబకథతో, పలురకాల భావోద్వేగాలు, ఆ తల్లి సంఘర్షణల నేపథ్యంలో ఈ చిత్రాన్ని మలిచాం అని చెప్పారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో, రఘు బాబు, శుభలేక సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంతకుమార్, గౌతం రాజు, దేవిశ్రీ, జబర్దస్త్ ఫణి తదితరులు తారాగణం.



# సంప్రదాయ రుచులు అందించాలనీ..

**అమ్మ చేతివంట రుచి మరెక్కడా దొరకదు. కేరళకు చెందిన రేష్మా సురేష్‌కూ ఇదే అనుభవమైంది. తనలాగే సొంతూరి సంప్రదాయ రుచులను వెతికేవారు ఉంటారు కదా అనుకునేదీమె.** అటువంటివారి కోసం అమ్మలాంటి వాళ్లందరినీ ఒక వేదికపై తీసుకురావాలనుకుందీమె. అలానాటి వంటలను అందరికీ అందించడానికి ఓ వేదికను ప్రారంభించింది. అయిదు పదులు నిండిన గృహిణులు, ఇల్లు, పిల్లలు బాధ్యతలు తీరిన మహిళలకు ఇందులో అవకాశాలిచ్చి ఆర్థికస్వావలంబన పొందేలా చేస్తోంది.




అమ్మ వంటకాల రుచినీ దగ్గర చేస్తోంది. ఇంజినీరింగ్ చేసిన రేష్మా ఉద్యోగరీత్యా ముంబయి కెళ్లింది. పదేళ్లకుపైగా హెల్త్‌కేర్, హెల్త్‌టెక్ స్టార్టప్స్‌లో అనుభవాన్ని సంపాదించుకుంది. అక్కడ ఉన్నప్పుడు తల్లి చేసే వంటకాల రుచుల కోసం వెతికేది. అలా ముంబయిలో తనకిష్టమైన అమ్మ వంటలను మిస్ అయ్యేదీమె. దాంతో రెస్టరంట్స్‌లో కేరళ స్టైల్ వంటలను వెతుక్కొని మరీ తినేది. ఈ ప్రభావం క్రమేపీ ఆమె ఆరోగ్యంపై పడింది. ఆ అనుభవం ఆమెకు ఓ ఆలోచననిచ్చింది.

వేదికగా.. వంటలో అనుభవం, నైపుణ్యాలున్న అమ్మలాంటివారినందరినీ ఒకచోట చేర్చితే ఎలా ఉంటుందనిపించింది. రూ.5వేల పెట్టుబడితో 'టోక్కో' స్టార్టప్ ప్రారంభించా. కుటుంబ బాధ్యతలు తీరిన సీనియర్ మహిళలకు ఈ వేదికపై అవకాశమివ్వాలనేది నా ఆశయం. అలా కేరళ, బెంగళూరు, తమినాడుకు చెందిన వారు తొలుత 16 మంది తమకున్న వంట నైపుణ్యాలను ఈ వేదిక ద్వారా అందించడం ప్రారంభించారు. అరటిపండ్ల చిప్స్, కేకులు, బండ, పచ్చళ్లు, ఊరగాయలు, చాట్‌మసాలా, రసం, సాంబారు పొడులు సహా ఆయాప్రాంతాలకు చెందిన తదితర సంప్రదాయ వంటకాలనినన్నంటినీ 'టోక్కో' ద్వారా ఆర్డరిచ్చి పొందొచ్చు. అలాగే ఈస్టార్టప్‌లో చేరాలనే ఆసక్తి ఉన్నవారు దీనికి అప్లై చేస్తే, ముందుగా వారి వంటకాలను మా సభ్యులు పరిశీలిస్తారు. రుచితోపాటు పరిశుభ్రతకూ పెద్దపీట వేసి ఎంపిక చేస్తారు. తయారీతోపాటు ప్యాకింగ్‌లో శిక్షణనిస్తారు. ఏ ఉత్పత్తి అయినా మూడునెలలపాటు షెల్ఫ్‌టైం ఉండేలా జాగ్రత్తపడుతున్నాం. అలా ఇందులో స్థానాన్ని దర్కించుకున్నవారంతా నెలకు రూ.20-30వేలు ఆదాయంతోపాటు తమ నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్నీ పొందుతున్నారు. త్వరలో దేశవ్యాప్తంగానూ ఈ సేవలు అందిస్తామంటున్న రేష్మా నిర్వహిస్తున్న 'టోక్కో'కు నెలకు వెయ్యికిపైగా ఆర్డర్లు వస్తుండగా, గతేడాది ఈ స్టార్టప్ టర్నోవరు కోటి రూపాయలు. ఆలోచన భలేగుంది కదూ.. □

# శోకం వదిలి దేశ సేవలో ..

**భర్తను పోగొట్టుకున్న ఏ మహిళ అయినా ఏం చేస్తుంది? పిల్లల యోగక్షేమాలే పరమావధి అనుకుంటుంది. అంతకుమించి ఆలోచించారు వీరనారి ఉషారాణి. కాబట్టే దేశం కోసం ఆర్మీలోకి అడుగు పెట్టారు. అలాంటి శోకాన్నే దిగమింగుకుని.. 'నేను సైతం' అంటూ ఆర్మీలో చేరారు మరో వీరుడి భార్య యశ్వినీ ధాకా.**




**ఒళ్లో బిడ్డల్ని పెట్టుకుని...** ఉషారాణి భర్త కెప్టెన్ జగ్గార్‌సింగ్. 2020లో జరిగిన రైలు ప్రమాదంలో మరణించారు. అప్పటికి పెళ్లయి కేవలం మూడేళ్లే. కవల పిల్లలు ఇంకా ఒళ్లోనే ఉన్నారు. ఈ ఘటన నుంచి కోలుకోవడానికి చాలా సమయమే పట్టింది. ఉషారాణికి. భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉండేది. వాస్తవ పరిస్థితుల్లోకి వచ్చాక తన భర్త ఆకాంక్షల్ని నెరవేర్చాలను కున్నారు. మావారి ఆశయాలే నా ఆశయాలనుకున్నా. పిల్లల్ని చూసుకుంటూనే బిఇడి చేశాను. చదువుతూనే ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో పిల్లలకు మెంటార్‌గా చేరాను. నా లక్ష్యం మాత్రం సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బి)కి ఎంపికవడం. దాని కోసం కష్టపడి చదివాను. శ్రమ వృథా కాలేదు. ఎస్ఎస్‌బిలో ఉత్తీర్ణత సాధించి చెన్నైలోని ఆఫీసర్స్ ట్రెనింగ్ అకాడమీ(ఒటిఎ)లో శిక్షణకు వచ్చాను. నా పెళ్లిరోజే అకాడమీలో అడుగుపెట్టా. విధి సైతం నా లక్ష్యాన్ని నిర్ణయించిందనుకున్నా అంటారామె గద్గద స్వరంతో శిక్షణ సమయంలో ఈమె తల్లి పిల్లలకు ఏలోటూ లేకుండా చేసుకుంది.న ఒటిఎ శిక్షణ కఠినమైనందంటారు. లక్ష్యం బలంగా ఉండటంతో ఈ శిక్షణలోని కష్టాలు పెద్దగా పట్టించుకోలేదు అని చెబుతారు 12 నెలల శిక్షణ పూర్తిచేసుకున్న ఉషారాణి. భర్త త్యాగాన్ని కొనసాగించాలని..




జైపుర్‌లో ఎంటెక్ చేసిన యశ్విని.. మేరఠ్‌లో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్‌గా చేసేవారు. తండ్రి నాయిబ్ సుబేదార్‌గా 26 ఏళ్లు ఆర్మీలో సేవలందించారు. యశ్వినికి 2017లో ఆర్మీ పైలట్ కుల్‌దీప్‌సింగ్‌తో వివాహమైంది. 2021 డిసెంబర్‌లో త్రివిధ దళాధిపతి బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ తమిళనాడులో కూలిపోయింది. అందులోనే కుల్‌దీప్ కూడా మృతిచెందారు. ఈ ఘటనతో యశ్విని కలలన్నీ కూలినట్లయింది. ఈ సమయంలో ఆమెకు కుటుంబీకులు అండగా నిలిచారు. భర్త లేరనే దుఖంలో ఎన్నాళ్లు అని ఆలోచించి.. ఆయన ఆశయాల కోసం పనిచేయాలనుకుని.. చెన్నై ఒటిఎలో షార్ట్ సర్వీస్ కమిషన్ కోర్సులో చేరారు. అక్కడ మహిళల్లో ఈమే పెద్ద వయస్కురాలు. తోటి మహిళలతో శారీరకంగా, మానసికంగా ధీటుగా ఉండేందుకు ఎక్కువ గంటలు శ్రమించారు. కఠోర శిక్షణ అనంతరం లెఫ్టినెంట్ హోదాలో ఆర్మీలోకి వెళ్తున్నారు. మహిళల జీవితాలకు ఇలాంటి సంఘటన ముగింపు కానేకాదు. కుటుంబం శిక్షణలో సన్నిహితులు, ఆర్మీ అధికారులు. ఇలా అందరి సహకారంతో దీన్ని సాధజంచగలిగాను. మీరూ ఇలాంటి పెద్ద లక్ష్యాల్ని పెట్టుకోండి అంటారు యశ్విని. □

# పచ్చని కాంతలమవుదాం !





వరుస వర్షాలతో మేనికి కాస్త హాయిగా తోస్తోంది. ఎటు చూసినా పచ్చదనం. చల్లగాలికి అలా అలా ఊగుతూ మొక్కలు, చెట్లు నవ్వుతూ పలకరిస్తున్నట్లే అనిపిస్తోంది కదూ. వాటిని చూసి మన మనసుకీ తెలియని హాయి. లోలోపలి నుంచి భావుకత తన్నుకొస్తోందే అనిపించిన.. సైకాలజీపరంగా చూస్తే ఆ ముందురు ఆకుపచ్చరంగు చేసే మాయే ఇదంతా. ఇది మనసుపై సానుకూల ప్రభావం చూపుతుంది. ఒత్తిడిని దూరం చేసి, మనసుకి ఆనందాన్ని కలిగిస్తుంది. అంతేనా.. కొత్త ఆలోచనలు కలగడానికి, ఆత్మవిశ్వాసం పెరగడనాకి కూడా సాయపడుతుంది. సంప్రదాయపరంగా చూసినా దీనికి ప్రాధాన్యం ఎక్కువే. ఈ రంగును మనం శుభసూచికంగా భావిస్తాం. అందుకే వేడుకల్లో దీనిది ప్రత్యేకస్థానం. ఇంతట ప్రాధాన్యమున్న వర్ణాన్ని డిజైనర్లు మాత్రం పక్కన పెడతారా ఏంటి? సంప్రదాయ, ఆధునిక వస్త్రాల్లో చోటిచ్చేశారు. పట్టుచీర, పరికిణీ అయినా అద్దుకున్న ఫ్యాన్సీ శారీ అయినా అదే ఆదరణ, ఇక షరారా, లాంగ్‌ఫ్రాక్, లెహెంగాలకైతే కొదవే లేదు. అంటే ఆప్షన్లు బోలెడు. సందర్భం, మనికి నప్పేదేంటి అనేది చూసుకోవడమే మన పని. అమ్మవారికీ నచ్చిన రంగుల్లో ఆకుపచ్చ ఒకటి. కాబట్టి, ప్రకృతితో మమేకమవుతూ మనమూ ఈ వర్ణానికి ఓటేద్దాం, ప్రకృతి కాంతలమవుదాం. అందానికి అందం.. మనసుకీ ఆనందం. మీరేమంటారు మరి? □



# ప్లాస్టిక్ బాటిల్‌కు దూరంగా..

నీళ్లూ, పాలూ, శీతలపానీయాలూ..ఏవైనా సరే ప్లాస్టిక్ బాటిళ్లలోనేవస్తున్నాయి. ఆ బాటిళ్లకి సూర్యరశ్మిలోని అతినీలలోహిత (యూవి) కిరణాలు ఎక్కువగా సోకినప్పుడు వాటిల్లోని 'సూక్ష్మప్లాస్టిక్' కరిగి ఆయా పానీయాల్లో కలిసిపోతోంది. అది తాగినవాళ్ల శరీరంలోకీ వెళుతోంది. ఇదివరకే చేసిన పలు అధ్యయనాల్లో ఈ సూక్ష్మ ప్లాస్టిక్ అవశేషాలు రక్తంలోనూ ఉండటం గమనించారు. అందువల్లే రక్తపోటుకీ సూక్ష్మ ప్లాస్టిక్‌కీ సంబంధం ఉందా? అన్న కోణంలో పరిశోధన చేశారు ఆస్ట్రియాలోని దాన్యూబ్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు. రక్తంలో సూక్ష్మ ప్లాస్టిక్ ఎక్కువగా ఉండి,



రక్తపోటుతోనూ బాధపడుతున్న రోగుల్ని నెలరోజులపాటు ప్లాస్టిక్ బాటిళ్లని ఏ రకంగానూ వాడకుండా ఉండమన్నారట. నీళ్లు తాగడానికి స్టీలూ పేపర్‌లాంటివాటినే ఉపయోగించమన్నారట. నెల తర్వాత వాళ్లందరిలోనూ సూక్ష్మప్లాస్టిక్ అవశేషాల సంఖ్య తగ్గడమే కాదు రక్తపోటు కూడా అదుపులోకి వచ్చిందట. దీన్నిబట్టి సూక్ష్మప్లాస్టిక్‌కీ రక్తపోటుకీ ప్రత్యక్ష సంబంధం ఉందని చెబుతున్నారు. వీలున్నంత వరకూ వాటికి దూరంగా ఉండమని సూచిస్తున్నారు. □

## చెలి చిట్కా

- ఉల్లి పాయలు తరిగేందుకు అరగంట ముందు వాటని పాలథిన్ కవర్లోవేసి ఫ్రిజ్‌లో పెడితే తరిగేటప్పుడు కళ్ళుముండవు.
- .ఎండుకొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి. □

## ఆరోగ్య భాగ్యం

# ట్యూబెర్‌క్యులస్ ఆర్థ్రైటిస్ -2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**రెండవ విధానం :**
**నగ్రాన్యులార్ టైప్ :** ఈ టైప్‌లో బోన్ ఎక్కువగా డామేజ్ కాదు. ఇది పెద్దవారిలో ఎక్కువ. మెల్లగా ఏర్పడుతుంది. ఎక్స్‌డేషన్ (ద్రవం) ఉండదు.క్లాసిక్ సిక్కా భుజంలో ఎక్కువగా కన్పిస్తుంది. కాబట్టి ఇది డ్రై (పొడిగా) ఉంటుంది. ఇవే గాకుండా తుంటి ఎముక ఎఫెక్ట్ అవుతుంది. ఇది 6-15 సంవత్సరాల వారిలో ఎక్కువ. జాయింట్ క్యాప్స్యూల్ దెబ్బతిని బిరుసు ఎక్కి ముడుచుకొనిపోతుంది. కదిలించిన నొప్పి ఉండి అన్ని వైపులా కదలలేరు. తుంటి ఎముక జారినట్లుండి కుంటుతూ నడుస్తారు. ఎక్కువగా కుడివైపునొప్పి సాయంత్రం పూట ఉంటుంది. మోకాలుకు టి.బి. రక్తం ద్వారా వ్యాపిస్తుంది. జాయింట్స్ మధ్య, సైనోవియమ్, ఆర్టిక్యులార్ మార్జిన్స్ దెబ్బ తింటుంది. దీని వల్ల సైనోవియల్ మెంబ్రెన్ ఎర్రగా ఉబ్బి చిన్న చిన్న ట్యూబర్‌క్యులస్‌గా ఉండి ఫైబ్రినస్ ఫ్లెక్స్‌తో ఉంటుంది. ఇది నెలల తరబడి ఉంటుంది. ఆస్టియో ఆర్టిక్యులర్‌గా ఉండి బోన్‌ని తినేస్తుంది. రాను రాను మొత్తం జాయింట్ గ్రాన్యులేషన్ టిస్యూతో నిండి మోకాలు ప్రక్కకు తొలిగినట్లుంటుంది.

**వ్యాధి లక్షణాలు :** వ్యాధి లక్షణాలు నిదానంగా ప్రారంభమవుతాయి. ఒక్కోసారి ఉన్నట్టుండి తీవ్రంగా వస్తుంది. ఇది రోగి వ్యాధినిరోధక శక్తి తక్కువగా వున్నవారిలో ఎక్కువ. ఒక బోన్ లేదా జాయింట్ మాత్రమే ఎఫెక్ట్ అవుతుంది. మధ్యాహ్నం పూట జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రాత్రిళ్ల చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అనేమియా, నిస్సత్తువ, వళ్ళునొప్పులుంటాయి. లోకల్‌గా నొప్పి, వాపు, స్టిఫ్‌నెస్, పట్టేసినట్లుంటుంది. కదిలిన నొప్పి, కండరాల క్షీణత, లింఫ్ గ్రంథుల వాపు ఉంటుంది. ఎముక క్షీణించడం వల్ల మనిషి వంగిపోతాడు. ఛాతీ, మెడ, తొడ భాగంలో ఎక్కువగా కోల్డ్ అబ్సెస్ తయారవుతాయి. ముసలివారిలో బోన్ (ఎముక) చివరి భాగం ఎఫెక్ట్ అవుతుంది. వీపు కండరాల్లో స్పాజమ్ వల్ల రోగి గూని వచ్చినట్లు వంగిపోవడం వుంటుంది. రోగం నయమైపోయినప్పటికి వ్యాధి లక్షణాలన్ని తగ్గిపోయిన కైఫోసిస్ (గూని) మాత్రం అలాగే ఉంటుంది. కాని ఇన్ఫెక్షన్ వుండడం వల్ల ఇఎస్ఆర్ ఎక్కువగా ఉంటుంది.

**నిర్ధారణ పరీక్షలు :** ఎక్స్‌రేలో ఎముక డామేజ్ అయి ఉంటుంది. టిష్యూ వాపు, బోన్‌లో రీ కాల్సిఫికేషన్, ఎముక పై భాగం మందంగా, క్రొత్త ఎముక తయారీ ఉంటుంది. కార్టిలేజినస్ టిష్యూ మాత్రం డామేజ్ కాదు. జాయింట్ స్పెస్ తగ్గుతుంది. మార్జిన్స్ ఇరెగ్యులర్‌గా, హెజీనెస్‌గా ఉంటుంది. పెరి అర్టిక్యులార్ ఆస్టియో ఫోరోసిస్ ఉంటుంది. రక్తం, టిబి, పరీక్ష, కల్చర్, స్కానింగ్ సిటి. ఎంఆర్ఐ, బయాప్సీ, బోన్‌స్కాన్ ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**చికిత్స :** బెడ్ రెస్ట్, మంచి పోషకాహారం, తీసుకోవాలి. ట్రాక్షన్, మొబలైజేషన్, కీమ్‌థెరపీ, టిబి చికిత్స, కాలీపర్స్ క్రచ్చర్స్ సపోర్ట్ కోసం వాడాలి. వైద్యపర్యవేక్షణలో చికిత్స అవసరం.

**కాంప్లికేషన్స్:** ఆస్టియో మయలైటిస్, న్యూరాలాజికల్ ప్రాబ్లమ్స్ పారాప్లీజియా, కండరాలు కృశించిపోవడం, గూని, వెన్నెముక ప్రక్కకు వంగిపోవడం, నడకలో మార్పు, ఎగుడు దిగుడుగా ఎముక నిర్మాణం, నొప్పులు, అవిటి తనం, జాయింట్ స్పెస్ తగ్గడం, ఆస్టియోఫోరోసిస్, ఆసియస్ ఎర్రోజిన్, బోన్ డీజినరేషన్, అట్రోఫీ, డీ మినరలైజేషన్, ఫైబ్రస్ అంకోలోసిస్, ఎముకలు సన్నబడడం, జాయింట్స్ వాపు వంటి కాంప్లికేషన్స్, మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. వ్యాధి నిర్ధారణలో సరైన జాగ్రత్తలు, చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే అంగవైకల్యం ప్రాప్తిస్తుంది. క్షయ వ్యాధి ఎముకలకు సోకకుండా స్కూల్ పిల్లలకి తరచు వైద్య పరీక్షలు చేయడం అన్ని విధాలా మంచిది. మెరుగైన వైద్య వసతులు ఈ సాంక్రమిక వ్యాధికి ఎంతైన అవసరం. □

# మోకాలిచిప్ప సమస్యకు 'జిగురు' !

**మన శరీరంలోని కీళ్లన్నింటిలో ఓ మెత్తటి ఎముక ఉంటుంది.** కీలు దగ్గర కలిసే రెండు ఎముకలు ఒకదానికొకటి తగిలి రాపిడి ఏర్పడకుండా ఇది కాపాడుతుంది. దీన్నే మృదులాస్థి (కార్టిలేజ్) అంటారు. మిగతావాటికన్నా మోకాలి చిప్పదగ్గర ఉన్న ఈ మృదులాస్థి తొందరగా అరిగిపోతుంటుంది. అందువల్లే ఎక్కువమంది మోకీలు సమస్యతో బాధపడుతుంటారు. ఈ మృదులాస్థి శరీరంలోని మిగతా ఎముకల్లా తనని తాను మరమ్మతు చేసుకోలేదు. పునఃసృష్టించుకోలేదు. రక్తం దీనికి నేరుగా అందకపోవడం ఇందులో కారణం. వైద్యులు మెకాలి చిప్ప శస్త్రచికిత్స చేసినప్పుడు అరిగిపోయిన ఆ మృదులాస్థిలోని కొంతభాఘాన్ని తొలగిస్తారు. దానికిందున్న పెద్ద ఎముకకి రంధ్రాలు చేసి.. వాటి నుంచి రక్తం వచ్చేలా చూస్తారు. నేరుగా వచ్చే ఆ రక్తంతో మృదులాస్థి చాలా పెళుసుగా ఉంటుంది. చిన్న శ్రమకే విరిగిపోతుంది. ఈ సమస్య పరిష్కారానికే ఓ



జిగురులాంటి పదార్థాన్ని కనిపెట్టారు అమెరికాలోని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ఆ జిగురుని మెకాలిచిప్పలోకి నేరుగా ఇంజెక్ట్ చేస్తారు. జిగురు లోపలికెళ్లాక అందులోని ప్రొటీన్ ఆ ప్రాంతంలో టిజిఎఫ్ బీ 1 అనే రసాయనాన్ని ప్రేరేపిస్తుంది. ఆ రసాయనం అక్కడిక్కడే మృదులాస్థిని మరమ్మతు చేసి గట్టిగా ఎదిగేలా చేస్తోందట. ఇంకే సర్జరీ దీనికి అక్కర్లేదట. ఈ కొత్త విధానంతో త్వరలోనే క్లినికల్ ట్రయల్స్‌కి వెళ్తామంటున్నారు శాస్త్రవేత్తలు. □

# శ్రీ కృష్ణుడి విజయ 'శంఖం'




దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధ్యేయంగా తన భక్తులని కాపాడే భగవానుడు శ్రీకృష్ణభగవానుడు ఉపయోగించే శంఖం పేరు పాంచజన్యం. మహాభారత యుద్ధంలో ఈ శంఖం పాండువులకు విజయాన్ని తెచ్చి పెట్టంది. కౌరవులకు ఘోర పరాజయం చవి చూసాయి. పాంచజన్యం అనే శంఖం పూరిస్తేచాలు ముల్లోకాలు దద్దరిల్లుతాయి. ఈ పాంచజన్యం శంఖం శ్రీ కృష్ణుడికి ఎలా లభించిందో మనం తెలుసుకుందాం. తమ విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత బలరామకృష్ణులు తమ గురువు శాందీపని మహాముని వద్దకు వెళ్లారు. తమకి విద్యాబోధన గావించిన శాందీపని మునికి గురుదక్షిణ ఇవ్వాలనుకున్నారు. అది గ్రహించిన శాందీపని మునికి శ్రీకృష్ణుడు సాక్షాత్తు దేవ దేవుడు అని కూడా తెలుసు. అందుకే ఈ కోరిక కోరాడు. చాలకాలం క్రితం సముద్రంలో తన పుత్రుడుని తిరిగి తీసుకు రమ్మని కోరాడు గురదక్షిణగా, అప్పుడు శ్రీ కృష్ణ, బలరాములు నేరుగా సముద్రుడి వద్దకు వెళ్లి ఈ విషయం వివరాంచారు.కొంత కాలం క్రితం మా గురుపుత్రుడు ఈ సముద్రంలో పడి మరణించాడు అతన్ని వెంటనే వెనక్కి తీసుకురా! అని అడిగారు. దానికి బదులుగా సముద్రుడు మీ గురుపుత్రున్ని నేను తీసుకుపోలేదు. పంచజునుడు అనే రాక్షసుడు ఆ పిల్లవాడిని పట్టుకెళ్లాడు. వాడు శంఖం రూపంలో సముద్రం నీటి అడుగున ఉండవచ్చును. అని సమాధానం ఇచ్చాడు. శ్రీకృష్ణుడు వెంటనే సముద్రంలోకి వెళ్లి అక్కడ దాగున్న పంచజనుడు అనే రాక్షసున్ని పట్టుకున్నాడు. వాడి కడుపులో గురుపుత్రుడు కనిపించలేదు. అప్పుడు రాక్షసుడి శరీరం నుండి పుట్టిన 'పాంచజన్యం' అనే శంఖాన్ని తీసుకుని యమపురికి చేరుకున్నారు. అక్కడ ఈ శంఖం శ్రీ కృష్ణుడు పూరించగా ఆ శబ్దానికి యమలోకం తలకిందులైంది. అది విని యమధర్మరాజు వెంటనే బయటకు వచ్చి శ్రీ కృష్ణుడికి అభివాదము చేసి, 'స్వామీ ఆజ్ఞాపించండి' అని అడిగాడు. అప్పుడు శ్రీ కృష్ణుడు యువరాజుతో నా గురుపుత్రున్ని వెంటనే తిరిగి ఇచ్చేయమని అడిగాడు వెంటనే ఆ గురుపుత్రున్ని వారికి తిరిగి సజీవునిగా అప్పజెప్పాడు యముడు. ఆ పిల్లవాన్ని సాందీపని మునికి అప్పగించి తన గురుదక్షిణ తీర్చుకున్నారు. బలరామకృష్ణులు. సకల లోక రక్షణ కోసం యుద్ధంలో విజయం కోసం శ్రీకృష్ణ భగవానుడు ఈ పాంచ జన్యం ఉపయోగించేవాడు. □

ఆధ్యాత్మికం

# బీరకాయపొట్టు పొడి

కావాల్సినవి : లేత బీరకాయ పొట్టు- అరకేజీ, వాము-చెంచా, ఎండుమిర్చి-12, మినపప్పు-రెండు చెంచాలు, పసుపు-పావుచెంచా, వెల్లుల్లి రెబ్బలు-ఏడు, చింతపండు-10గ్రా.

**తయారీ :** బీరకాయపొట్టులో చెమ్మలేకుండా చేసుకుని అరచెంచా ఉప్పు వేసి మక్సిలో బరకగా ఆడించుకోవాలి. పొయ్యిమీద పాన్ పెట్టుకుని చెంచా నూనె వేసుకుని ఎండు మిరపకాయల్ని రంగు మారేంతవరకూ వేడి చేసి పక్కనపెట్టేయాలి. ఆ తర్వాత అదేపాన్‌లో మినపప్పుని ఎర్రగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో చెంచా నూనె వేసుకుని వేడెక్కాక బీరకాయ పొట్టుని వేసి పొడిపొడిగా అయ్యేంతవరకూ వేయించుకోవాలి. ఇందులోనే పసుపు,



వాము కూడా వేసుకుని మరికాసేపు వేయించుకోవాలి. మక్సీలో వేయించిన ఎండుమిర్చి, మనిపప్పు, వెల్లుల్లిపాయ రెబ్బలు, చింతపండు వేసి పొడి చేసుకోవాలి. ఆ తర్వాత బీరకాయపొట్టు, ఉప్పు కూడా వేసి పొడి చేసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పొడి.. వాముపల్ల జీర్ణప్రక్రియ సజావుగా సాగేట్టు చేస్తుంది. □

# భారత్, బంగ్లా తొలి రోజు ఆట వర్షార్పణం

**న్యూఢిల్లీ:** వర్షం కారణంగా టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి రోజు క్రికెట్ మ్యాచ్ అర్థంతరంగా ముగిసింది. కాన్పూర్ వేదికగా భారత్, బంగ్లాదేశ్ మధ్య శుక్ర వారం రెండో టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన కొద్ది సేపటికే ఆటకు బ్రేక్ పడింది. తొలిరోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత్ టాస్‌గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. జకీర్ హసన్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔట్ కావడంతో తదుపరి క్రీజులోకి వచ్చిన షద్మాన్ ఇస్లాం 36 బంతుల్లో 24 పరుగులు, 4 ఫోర్లు, నజ్ముల్ హసన్ షాంటో 57 బంతుల్లో 31 పరుగులు, 6 ఫోర్లు చేసే టప్పటికి ఔటయ్యారు, అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన మొమినుల్ హక్ 81 బంతుల్లో 40 పరుగులు, 7 ఫోర్లు, ముష్ఫకర్ రహీం 13 బంతుల్లో 6 పరుగులు, ఒక ఫోర్‌తో క్రీజ్‌లో ఉన్నారు. ఇక భారత్ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 2 వికెట్లు పడగొట్టగా, అశ్విన్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా ఈ రెండోటెస్టు తొలిమ్యాచ్ ప్రారంభం నుండి వెలుతురు లేమి, వర్షంకారణంగా పలుమార్లు అంతరాయాలు కలిగాయి. బ్లంగ్లాదేశ్ బ్యాటింగ్‌లో 35ఓవర్ల తర్వాత మొదలైనవర్షం ఎంతకీ తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేశారు.

# స్టార్ ప్లేయర్లు ఔట్

## • ఐపిఎల్ మెగా వేలంలోకి ఎంట్రీ • వదిలించుకునే ప్లాన్‌లో ఫ్రాంచైజీలు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025కు సంబంధించి నవంబరులో ఆటగాళ్ల మెగా వేలం జరగనుంది. ఈ మెగా వేలానికి ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఫ్రాంచైజీల రిటెన్షన్, ఆటగాళ్ల విడుదల చేయడం వంటి వాటిపై మార్గదర్శకాలను ప్రకటించాల్సి ఉంది. త్వరలో ఈ గైడ్‌లైన్స్‌ను విడుదల చేయనుంది. దీనికి ముందే పలువురు ప్లేయర్లను ఫ్రాంచైజీలు వదులు కోవడానికి సిద్ధపడినట్లు సమాచారం. వీరిలో 5గురు స్టార్ ప్లేయర్లు కూడా ఉండటం ఇప్పుడు చర్చనీయాశమైంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో భాగమయ్యే అవకాశం ఉన్న స్టార్ క్రికెటర్లను గుర్చి తెలుసుకుంటే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వీరిలో ముంబయి ఇండియన్స్‌కు ఐదు ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిళ్లను అందించిన మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను మెగా వేలానికి ముందు ఆ ఫ్రాంచైజీ రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉంది. 2024 ఐపిఎల్‌కు ముందు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మను పక్కనపెట్టి, అతని స్థానంలో హార్ధిక్ పాండ్యాకు ఫ్రాంచైజీ అవకాశం కల్పించింది. ఇప్పుడు కూడా ఐపిఎల్-2025కు పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో రోహిత్ శర్మ మరో ఫ్రాంచైజీ మారవచ్చనే ప్రచారం గట్టిగా జరుగుతోంది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు తరపున ఈ ఏడాది జరిగిన ఐపిఎల్‌లో స్టార్ టీ20 బ్యాటర్ మాక్స్‌వెల్ దారుణంగా విఫలమయ్యాడు. స్థాయికి తగినట్లు పెర్ఫార్మ్ చేయకపోవడంతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాడు. దీంతో మాక్స్‌వెల్‌ను కూడా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ వదలించుకునేందుకు సిద్ధపడింది.

అలాగే వెంకటేశ్ అయ్యర్ గత సీజనులో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అద్భుతంగా ఆడాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో కీలక ప్రదర్శనలు చేశాడు. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపిఎల్ వేలానికి ముందు వెంకటేష్ కన్నా ఇతర ప్లేయర్లను ఉంచుకునేందుకు ప్రాధాన్యతనిస్తోంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో భాగస్వామిగా ఉన్న కేఎల్ రాహుల్ కూడా వచ్చే మెగా వేలంలో పాల్గొంటాడని తెలుస్తోంది. రాహుల్ వచ్చే సీజనులో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో చేరే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అదేవిధంగా ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్ కెప్టెన్‌గా ఉన్న డుప్లెసిస్‌ను వదలుకునేందుకు ఆ ఫ్రాంచైజీ సిద్ధవుతోంది. ఈ నేపథ్యంలోనే కొత్త కెప్టెన్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డుప్లెసిస్ వయస్సు సుమారు 40 ఏళ్లు ఉన్నా కెప్టెన్సీ, బ్యాటింగ్ పరంగా ఎటువంటి సమస్యలూ లేనప్పటికీ రాయల్‌నఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ ఓ యంగ్ కెప్టెన్‌ను నియమించుకునేందుకు ఆలోచన చేస్తోంది.



అర్జున్, హారికలకు బహుమతులు అందజేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్

# చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు

## అర్జున్,హారికలకు చెరొక రూ.25లక్షలు ప్రకటించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు 27:** ఎఫ్ఐడిఇ చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణపతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. భారతదేశం తరపున తొలిసారి స్వర్ణపతకాలను సాధించిన తెలంగాణ క్రీడాకారులు అర్జున్(హన్మకొండ), ద్రోణవల్లి హారిక(ఖమ్మం) జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సిఎం ఇద్దరు క్రీడాకారులకు చెరో రూ.25లక్షల నగదు చొప్పున ప్రోత్సాహకం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు చదరంగ విజేతలను అభినందించారు. హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో ప్రతిష్టాత్మక 45వ ఎఫ్ఐడిఇ చెస్ ఒలింపియాడ్ 2024 సెప్టెంబర్ 10 నుంచి 23 వరకు జరిగింది. టైటిల్ కోసం 190కి పైగా దేశాలు పోటీ బరిలోకి దిగాయి. దేశ విదేశాల తరపున ప్రపంచ ఆగ్రశ్రేణి ప్లేయర్లు తలపడ్డారు. అయితే ఈ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషుల, మహిళల జట్లు తొలిసారి స్వర్ణం నెగ్గి చరిత్ర సృష్టించాయి. భారత్ గతంలో 2014, 2022 రెండు ఎడిషన్ చెస్ ఒలింపియాడ్‌లోనూ కాంస్య నెగ్గింది. కరోనా కారణంగా 2020, 2021లో పోటీలను వర్చువల్‌గా నిర్వహించారు. 2020లో రష్యాతో కలిసి సంయుక్తంగా భారత్ స్వర్ణం గెలెచింది. ఇక 2021 పోటీల్లో భారత్ కాంస్యం సాధించింది. అయితే వర్చువల్‌గా జరిగిన టోర్నీల ఫలితాలను అధికారికంగా రికార్డుల్లో చేర్చలేదు. ఈసారి స్వర్ణం గెలవడం వల్ల భారత్‌కు అధికారికంగా ఇదే తొలి గోల్డ్ అయ్యింది.

# వెస్టిండీస్, శ్రీలంక టి20 సిరీస్ ఖరారు

**న్యూఢిల్లీ:** శ్రీలంకలో వెస్టిండీస్ పర్యటన ఖరారైంది. పరిమితి ఓవర్ల సిరీస్‌ల కోసం వెస్టిండీస్ జట్టు శ్రీలంకలో పర్యటించనుంది. ఈపర్యటనలో తొలుత మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ జరగనుంది. ఈసిరీస్ అక్టోబరు13, 15, 17వ తేదీల్లో డంబుల్లా వేదికగా మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం అక్టోబరు 20వ తేదీనుండి వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ అక్టోబరు 20, 23, 26 తేదీల్లో క్యాండీ వేదికగా జరగనున్నాయి. కాగా ఇటీవల కాలంలో శ్రీలంక ఫార్మాట్లకతీతంగా రాణిస్తోంది. స్వదేశంలో భారత్‌ను వన్డే సిరీస్‌లో 2-0 తేడాతో ఓడించిన శ్రీలంక ఆ తర్వాత ఇంగ్లండ్‌ను వారి సొంత గడ్డపై ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఓడించింది. తాజాగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ శ్రీలంక సత్తా చాటుతోంది. కాగా వెస్టిండీస్ విషయానికి వస్తే ఈ కరీబియన్ జట్టు ఇటీవల దక్షిణాఫ్రికాను మూడుమ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. దానికి ముందుకు జరిగిన రెండు మ్యాచ్‌లటెస్టుసిరీస్‌నువిండీస్ 0-1తేడాతో కోల్పోయింది. అంతకుముందు ఇంగ్లండ్‌తోజరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను కూడా వెస్టిండీస్ 0-3 తేడాతో ఓటమిపాలైంది.

## వరల్డ్ సూపర్ టోర్నీలో.. గాయత్రీ, జాలీ జోడీకి

# క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారు



**న్యూఢిల్లీ:** మకావ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 టోర్నీలో మహిళల డబుల్స్ బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ క్వార్టర్ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మకావ్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గాయత్రి-ట్రెసా ద్వయం 22-20, 21-11తో చైనీస్ తైపీకి చెందిన లిన్ చి చున్-టెంగ్ చున్ సున్ ద్వయంపై విజయం సాధించింది. మరోపక్క భారత్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ ఈ సూపర్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్ ఫైనల్లో ప్రపంచ 38వ ర్యాంకర్ శ్రీకాంత్ 21-13, 21-18తో భారత్‌కే చెందిన ప్రపంచ 57వ ర్యాంకర్ ఆయుష్ శెట్టిపై గెలుపొందాడు. తొలి గేమ్‌లో స్కోరు 12-10 వద్ద శ్రీకాంత్ వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి 16-10తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అదే జోరులో గేమ్‌ను దక్కించుకున్నాడు. రెండో గేమ్‌లో తేరుకున్న ఆయుష్ ఒక దశలో 14-10తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే శ్రీకాంత్ ఒక్కసారిగా విజృంభించి వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి అంతరాన్ని తగ్గించాడు. ఆ తర్వాత ఆయుష్ ఒక పాయింట్ నెగ్గగా, ఆ వెంటనే శ్రీకాంత్ చెలరేగి వరుసగా ఐదు పాయింట్లు సాధించి 19-16తో ఆధిక్యంలోకి వచ్చాడు. ఈ దశలో ఆయుష్ 2 పాయింట్లు సాధించాన మరోవైపు శ్రీకాంత్ 3 పాయింట్లు గెలిచి గేమస్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసకున్నాడు. కాగా మహళల సింగిల్స్ విభాగంలో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన ఏకైక ప్లేయర్ తస్నిమ్ మీర్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిపోయింది. ఇక మిక్స్‌డ్ డబుల్‌స ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన సిక్కిరెడ్డి-సుమీత్‌రెడ్డి జంట మలేషియాకు చెందిన వోంగ్ టియెన్ సి-లిమ్ చియెవ్ సియోన్ జోడీ చేతిలో ఓటమిపాలైంది.

# రెండో రోజు పట్టు బిగించిన శ్రీలంక

## రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్ 602 వద్ద డిక్లేర్

## ఇంకా 580 పరుగులు వెనుకబడిన న్యూజిలాండ్



**న్యూఢిల్లీ:** తొలి టెస్టులో న్యూజిలాండ్‌కు షాకిచ్చిన శ్రీలంక రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను 602-5 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. గాలే స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మొదట దినేశ్ చండీమల్ 116 పరులతో సెంచరీ చేసి కదం తొక్కగా, ఆ తర్వాత కమింద్ మెండిస్ 182 పరుగులతో నాటౌట్‌గాను, కుశాల్ మెండిస్ 106 పరుగులతో నాటౌట్‌గా శతకంతో చెలరేగారు. దాంతో లంక రెండో రోజే పట్టు బిగించింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన న్యూజిలాండ్ ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 22 పరుగులు చేసింది. ఇంకా ఆ జట్టు 580 పరుగులు వెనుకబడే ఉంది. కాగా శ్రీలంక యువ కెరటం కమిందు మెండిస్ రికార్డుల పర్వం కొనసాగిస్తున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు బాదిన తొలి క్రికెటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కిన కమిందు తాజాగా మరో ఫీట్ సాధించాడు. సొంతగడ్డపై గాలే స్టేడియంలో సెంచరీతో చెలరేగి 1,000 పరుగుల మైలు రాయిని అందుకున్నాడు. 1949 తర్వాత తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సొంతం చేసుకున్న క్రికెటర్‌గా కమిందు చరిత్ర సృష్టించాడు. లంకకు టెస్టులో ఆయువుపట్టుగా మారిన మెండిస్ 13 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి క్లబ్‌లో చేరాడు.

# రూ.10 వేల కోట్లతో స్విగ్గీ ఐపిఒ..

**ముంబై, సెప్టెంబరు 27:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తొలి పబ్లిక్ ఆఫర్ సెబి నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో అందరి దృష్టి ఈ ఐపిఒపై పడింది. స్టాక్ మార్కెట్లో ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ ఐపిఒ బాలీవుడ్ ప్రముఖులతో పాటు పలువురు క్రికెటర్లు కూడా పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. స్విగ్గీ ఐపిఒగా లిస్టింగ్ కాకముందే మార్కెట్లో మంచిడిమాండ్ ఏర్పడింది. దీంతో ఇప్పటికే 2,00,000 షేర్లను పలువురు ప్రముఖులు కొనుగోలు చేసినట్లు తెలిసింది. వారిలో భారత్ దిగ్గజ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, జహీర్ ఖాన్, టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, ప్రొడ్యూసర్ కరణ్‌జోహార్, నటుడు ఆశిష్ చౌదరి వీరంతా స్విగ్గీ షేర్లను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో స్విగ్గీ నిర్వహించిన నిధుల సమీకరణలో బాలీవుడ్ లెజెంట్ అమితాబ్ బచ్చన్, మాధురీ దీక్షిత్‌తో పాటు ఇన్నోవ్ 8 వ్యవస్థాపకుడు రితేశ్ మాలిక్ కూడా ఉన్నారు. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లో ఇప్పటికే ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. సాఫ్ట్ బ్యాంకు విజన్ ఫండ్, యాక్సెల్, ప్రోసెస్ వంటి వెంచర్ కేపిటల్ సంస్థలు ఇందులో ఇన్వెస్ట్ చేశాయి. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చైర్మన్ రామ్‌దేవ్ అగర్వాల్ కూడా ఇందులో పెట్టుబడి పెట్టారు. ఇదిలా ఉండగా, బెంగళూరుకు చెందిన ఓ స్టార్టప్‌ను 2014లో స్థాపించారు. ఐపిఒ ద్వారా 15 బిలియన్ డాలర్లు విలువ చేసేకంపెనీగా అవతరించాలని చూస్తోంది. 2022లో చివరిసారిగా నిధులను సమీకరించడంతో కంపెనీ విలువ 10.7 బిలియన్ డాలర్లుగా ఉంది. స్విగ్గీ ఐపిఒ ద్వారా రూ.10,414కోట్లు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోంది. ఇందులో రూ.3.750 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా రూ.6,664 కోట్లు ఆఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ఏప్రిల్ 30న కాన్ఫిడెన్షియల్ మార్గం ద్వారా సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించిన విషయం విదితమే. ఇదే విభాగంలో 2021లో మార్కెట్లో ఎంట్రీ ఇచ్చిన జొమాటో ఐపిఒ ధర కంటే 52శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది.




# వర్క్ ఫ్రమ్ హోమ్ ఆపి ఆఫీసుకు రండి..

**ముంబై, సెప్టెంబరు 27:** వర్క్ ఫ్రమ్‌హోమ్ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని కంపెనీలు స్వస్తి పలుకుతున్నాయి. తాజాగా టెక్ దిగ్గజం డెల్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ సేల్స్ టీమ్ ఉద్యోగులను సెప్టెంబరు 30 నుంచి ఆఫీస్‌లకు వచ్చేయాలని ఆదేశించింది. వారానికి ఐదు రోజులూ ఆఫీస్ నుంచే పనిచేయాలని డెల్ ఉద్యోగులను కోరిందని దీనికి సంబంధించిన మెమోను తాము చూసినట్లు ఒక కథనం పేర్కొంది. ఉద్యోగులకు సహకార వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసమే ఈ మార్పు చేస్తున్నట్లు డెల్ తెలిపింది. ఇందుకోసం టీమ్ ఆఫీస్‌లో ఉండాల్సిన అవసరం ఉందని మెమో పేర్కొంది. రిమోట్‌గా పని చేయడం అన్నది మినహాయింపుగా ఉండాలి. రొటీన్ కాకూడదు అతని జోడించింది. మెమో ప్రకారం సేల్స్ టీమ్‌లోని ఫీల్డ్ ప్రతినిధులు వారానికి ఐదు రోజులు కస్టమర్‌లు, భాగస్వాములతో లేదా కార్యాలయంలో పనిచేయాల్సి ఉంటుంది. గతంలో వీరు వారానికి మూడు రోజులు కార్యాలయం నుంచి పని చేయాల్సి ఉండేది. ఇక ఆఫీస్‌కు వచ్చేందుకు సాధ్యపడని సేల్స్ టీమ్ సభ్యులు రిమోట్‌గానే పనిచేయవచ్చని అని డెల్ వెల్లడించింది. కోవిడ్ మహమ్మారి విజృంభణ సమయం నుంచి చాలా కంపెనీలు ఉద్యోగులను ఇంటి నుంచి పని చేయడానికి అనుమతించాయి. అయితే కొన్ని టెక్ సంస్థలు, ఇప్పుడు ఉద్యోగులతో వారంలో రెండు నుంచి మూడు రోజులు ఆఫీస్‌ల నుంచి పని చేయిస్తున్నాయి. వచ్చే యేడాది నుంచి వారానికి ఐదు రోజులు కంపెనీ కార్యాలయాలలో పని చేయాలని గత వారం ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తమ ఉద్యోగులకు ఆదేశాలను జారీచేసింది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 27:** వరుస లాభాలతో దూసుకెళ్లిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఫెడ్ రేట్ల కోత, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్లు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతుతో ఇటీవల ఆల్‌టైమ్ రికార్డులకు దూసుకెళ్లిన సూచీలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణతో ఈ వారంలో చివరి ట్రేడింగ్ సెషన్‌ను నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ ఉదయం 85,893.84 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 85,978.25 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలకు చేరిన తర్వాత సూచి నష్టాల్లోకి జారుకుంది. చివరికి 264.27 పాయింట్లు నష్టపోయి 85,571.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37.10 పాయింట్ల నష్టంతో 26,178.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.70గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, టైటాన్ కంపెనీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభపడ్డాయి.



# వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లో ఐటి స్టాక్స్ జోరు

**ముంబై, సెప్టెంబర్ 27:** దేశీయ ప్రముఖ టెక్ కంపెనీల షేర్లు శుక్రవారం స్టాక్ మార్కెట్లో అదరగొట్టాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో సహా ప్రముఖ కంపెనీల స్టాక్స్ 4 శాతానికిపైగా పెరిగాయి. అమెరికాకు చెందిన ప్రముఖ ఐటి కంపెనీ అసెంచర్ అంచనాలను మించి నాలుగవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన క్రమంలో దేశీయ ఐటి కంపెనీల స్టాక్స్‌పై సానుకూల ప్రభావం కనిపించింది. ఈ స్టాక్ కొనేందుకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపారు. అసెంచర్ మంచి ఫలితాలు నమోదు చేయడం, 2025 ఆర్థిక యేడాదికి గానూ రెవెన్యూ గైడెన్స్ 3-6 శాతంగా అంచనా వేసింది. భారత ఐటి సెక్టార్ బలమైన రికవరీకి ఇంకొన్ని త్రైమాసికాలు పట్టవచ్చని నోమురా బ్రోకరేజ్ తెలిపింది. లార్జ్ క్యాప్ కంపెనీల రెవెన్యూ వృద్ధి 2026 యేడాదిలో 7.9శాతం పెరగవచ్చని 2025లో అయితే 3.6శాతం ఆదాయ వృద్ధి ఉంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించింది. ఇన్ఫోసిస్ షేరు ధర శుక్రవారం 4శాతం పెరిగి రూ.1.974 స్థాయికి చేరింది. ఎన్ఎస్ఇలో టాప్ గెయినర్స్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. ఇక టిసిఎస్, కోఫోర్జ్, విప్రో, ఎల్టీఐ మైండ్‌ట్రీ, టెక్ మహీంద్రా కంపెనీల స్టాక్స్ కూడా ఇంట్రాడే ట్రేడింగ్‌లో 4శాతం వరకు పెరిగాయి. ఇక విప్రో షేరు రూ.548 వద్ద ప్రారంభమై రూ.558 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 0.18 శాతం లాభంతో రూ.542 వద్ద ముగిసింది. టెక్ మహీంద్రా షేరు ధర రూ.1,625 వద్ద ప్రారంభమై మార్కెట్లు ముగిసేనాటికి 0,0031 శాతం స్వల్ప లాభంతో రూ.1,607 వద్ద ముగిసింది. ఎల్టీఐ మైండ్ ట్రీ షేరురూ.6,220 వద్ద ప్రారంభమై ఒక దశలో రూ.6,359 స్థాయికి చేరింది. ఆ తర్వాత లాభాల స్వీకరణతో నష్టాల్లోకి జారుకుంది. చివరికి 0.24 శాతం నష్టంతో రూ.6,149 వద్ద స్థిరపడింది. టిసిఎస్ షేరు ధర 0.29 శాతం వృద్ధితో రూ.4,305 వద్ద ముగిసింది.




# విమానయాన సంస్థలతో 'మేక్‌మైట్రిప్' భాగస్వామ్యం

**ముంబై, సెప్టెంబరు 27:** ప్రముఖ ఆన్‌లైన్‌ట్రావెల్ ఏజెన్సీ 'మేక్‌మైట్రిప్' విమానయాన బిజినెస్ క్లాస్ ఛార్జీలపై తగ్గింపును అందించడానికి అంతర్జాతీయ విమానయాన సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మలేషియా ఎయిర్ లైన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఒమన్ ఎయిర్, టర్కిష్ ఎయిర్‌లైన్స్, వర్జిన్ అట్లాంటిక్, విస్తారా వంటి 10 అంతర్జాతీయ విమానయాన సంస్థలతో కలిపి బిజినెస్-క్లాస్ ఛార్జీలపై 20శాతం తగ్గింపును అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇంకా ఐసిఐసిఐ బ్యాంకు కార్డు వినియోగదారులు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే బిజినెస్ క్లాస్ ఫెస్ట్‌లో అదనంగా రూ.10వేల తగ్గింపును పొందొచ్చు. ప్రీమియం ప్రయాణ అనుభవాలను మరింత మెరుగుపర్చడమే ఈ ఆఫర్ లక్ష్యమని మేక్‌మైట్రిప్ తెలిపింది. మేక్‌మైట్రిప్ ఇటీవల అంతర్జాతీయ విమానాల కోసం ప్రత్యేకమైన బిజినెస్ క్లాస్ ఫన్నెల్‌ను ప్రారంభించింది.




# రూ.10.50 కోట్ల రోల్స్ రాయిస్ కారు లాంచ్..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ప్రపంచ మార్కెట్లో అత్యంత ఖరీదైన కార్లను లాంచ్ చేసిన వాహన తయారీ సంస్థ రోల్స్ రాయిస్ భారతీయ విఫణిలో కల్లినన్ ఫేస్‌లిఫ్ట్ లాంచ్ చేసింది. ఇది దాని మునుపటి మోడల్స్ కంటే కూడా అప్‌డేట్ డిజైన్, ఫీచర్స్ పొందుతుంది. రోల్స్ రాయిస్ కల్లినన్ ఫేస్‌లిస్ట్ స్టాండర్డ్ వెర్షన్ ధర ఊ.10.50 కోట్లు కాగా, బ్లాక్ బ్యాడ్జ్ ధర రూ.12.25 కోట్లు. కంపెనీ లాంచ్ చేసిన ఈ ఎస్‌యువి డెలివరీలు 2024 డిసెంబర్ నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ కొత్త కారును కల్లినన్ సిరీస్ 2 అని కూడా పిలువవచ్చు. 2024 రోల్స్ రాయిస్ కల్లినన్ ఫేస్‌లిఫ్ట్ కొత్త స్టైలింగ్, రివైజ్డ్ ఇంటీరియర్, అప్‌డేటెడ్ టెక్నాలజీ పొందుతుంది. ఇది ఎల్ షేప్ ఎల్ఇడి డిఆర్ఎల్, వెనుక భాగంలో స్టెయిన్‌లెస్-స్టీల్ స్కిడ్ ప్లేట్ వంటివి ఉన్నాయి. రీడిజైన్ గ్రిల్ ఇక్కడ చూడవచ్చు. ఇంటీరియర్ డిజైన్, ఫీచర్స్ కూడా కొంత అప్‌డేట్ పొందాయి. రోల్స్ రాయిస్ కల్లినన్ ఫేస్‌లిఫ్ట్ 6.75 లీటర్ ట్విన్-టర్బోచార్జ్ వీ12 ఇంజిన్ స్టాండర్డ్ వేరియంట్ 571 హార్స్ పవర్, 850 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. బ్లాక్ బ్యాడ్జ్ వెర్షన్ 600 హార్స్ పవర్, 900 ఎన్ఎమ్ టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 8 స్పీడ్ గేర్‌బాక్స్ ద్వారా నాలుగు చక్రాలకు పవర్ డెలివరీ చేస్తుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.